# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, నవంబరు 18, 2002

11వ శా. స. IX స. వాల్యూం -- VIII సంబరు -- 6

శక సంవత్సరము - 1924, కార్తీకం - 27

**MONDAY, THE 18th NOVEMBER , 2002**

**11 L.A. IX S. VOL-- VIII No. - 6**

27- KARTIK , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( తొమ్మిదవ సమావేశము : ఆరవరోజు )
## సోమవారము, నవంబరు 18, 2002
## సభ ఉ. గం. 8.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. సంతాప ప్రతిపాదనలు

కొంత మంది మాజీ శాసన సభ్యుల మృతి పట్ల

7. ప్రభుత్వ బిల్లు

2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో చిన్న తరహా సాగునీటి చెరువులకు మరమ్మత్తులను గురించి

----------

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నర్శింహయ్య(నక్రెకల్):- అధ్యక్షా, మా పార్టీ ఆఫీసు మీద దాడి చేశారు.

MADAM SPEAKER: I have received two notices of Adjournment Motion.

1. Adjounrment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding undemocratic functioning of Sri Y.C.Simhadri, the Vice Chancellor of Andhra University and indiscriminate lathi charge by police on the students who are on strike for the last eight days; and

2. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding undemocratic functioning of the Vice Chancellor of Andhra University and indiscriminate lathi charge by police on the union leaders and women supporting the students who are on strike have been disallowed.

శ్రీ నోముల నర్శింహయ్య:- దళిత విద్యార్థులు అన్యాయమైపోతున్నారమ్మా.

SRI N.RAGHUVEERA REDDY(Madakasira): Madam Speaker, యూనివర్శిటీ గవర్నమెంట్ ఆధీనంలో వున్నదా, లేక ప్రైవేట్ ప్రాపర్టీనా? యూనివర్శిటీలో 144వ సెక్షన్ విధించడం ఏమిటి? వైస్ ఛాన్సిలర్ విద్యార్థులను ఇన్ హ్యూమన్‌గా ట్రీట్ చేయడం ఏమిటి? యూనివర్శిటీలో ఇలా అయితే ఏలా? You please direct the Minister to give a Statement.

మేడమ్ స్పీకర్:- ఇంకొక ఫారమ్‌లో వస్తే చర్చకు అవకాశం వస్తుంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):- సమయం ఎక్కువ లేదమ్మా. స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ నోముల నర్శింహయ్య:- దాడి జరిగింది. అందులో ఎవరి పాత్ర వున్నదో అడగండి? యూనివర్శిటీలో ఏమి జరుగుతున్నదో చెప్పమనండి. దయచేసి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MADAM SPEAKER: Narasimhaiah Garu, please listen. You have given Adjournment Motion on 14-11-2002. On the very same day, I have told you. If you come in another form, I will allow you. నేను ఇందాకే చెప్పాను. ఏ రోజు 304లు, రూల్ 74లు ముగించుకుంటూ, బిజినెస్ సక్రమంగా చేసుకుంటూ వెడితే తరువాత రోజు ఏ పార్టీలకు అవకాశం రావలయునో ఆ పార్టీలకు తప్పకుండా అవకాశం వస్తుంది. రేపు మీకు ఎలాగు అవకాశం వస్తుంది. మీరు ఇంకో ఫామ్‌లో వస్తే నేను చర్చకు అవకాశం ఇస్తాను.

శ్రీ నోముల నర్శింహయ్య:- తమరు చెప్పేది మేము ఒబే చేస్తున్నామమ్మా.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- స్టేట్‌మెంట్ ఇప్పించండి. వేరే ఫారమ్‌లో రావడానికి సమయం లేదు.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: Please listen. I will allow you to discuss on the Floor of the House. I will give you opportunity to discuss.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- యూనివర్శిటీకి సంబంధించిన సమాచారం మంత్రిగారి దగ్గర ఏమైనా వున్నదేమో చెప్పమనండి.

MADAM SPEAKER: Minister for Legislative Affairs, do you want to say anything.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, సి.పి.ఐ. (ఎం) కోటా రేపు వస్తుందని తమరు ఆల్‌రడీ చెప్పారు. దానిలో పోస్టు చెయ్యండి. మేము ఆన్సర్ చెబుతాము. Technically speaking, once the Adjournment Motion is disallowed, we are not supposed to give any statement.

శ్రీ నోముల నర్శింహయ్య:- ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనేదే మా బాధ. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- దళిత విద్యార్థులు అన్యాయమైపోతున్నారు. స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్:- స్టేట్‌మెంట్ పైన క్లారిఫికేషన్స్ వుండవు. ఇంకొక ఫారమ్‌లో వస్తే చర్చకు అవకాశం దొరుకుతుంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- క్లారిఫికేషన్స్ అడగము అమ్మా. స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ఎంత మంది విద్యార్థులు దెబ్బలు తిన్నారో చెప్పమనండి. 144 సెక్షన ఎందుకు పెట్టారు?

మేడమ్ స్పీకర్:- రేపు నోటీసు ఇవ్వండి. ఈ రోజు 304లు ముగించుకుందాము. ఇప్పటికే 5 నిమిషాల సమయం అయిపోయింది.

శ్రీ డి. నాగేందర్:- అక్కడ యూనివర్శిటీలో ఏమి జరుగుతున్నది ముఖ్యమంత్రిగారికి తెలిసే వుంటుంది.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. క్వశ్చన్ 5688.

## నక్షత్ర పు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఎన్.హెచ్.7ను ఎన్.హెచ్.4తో అనుసంధించుట

ప్రశ్న నెం. **51 (5688)**

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి – గౌరవనియులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పెనుగొండ, మడకసిర, అమరాపురం, కర్నాటకలోని హిరియూర్‌ల మీదుగా ఎన్.హెచ్.-7 నుండి ఎన్.హెచ్-4ను కలిపే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు)**

(అ)(ఆ) మడకసిర, అమరాపురం మీదుగా పెనుగొండ నుండి చెల్లకర వరకు ఎన్.హెచ్-4, ఎన్.హెచ్-7లను కలుపుతున్న రోడ్డును అభివృద్ధి పరచడం కోం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపడం జరిగింది. సవరించిన మార్గదర్శక సూత్రాలననుసరించి, ప్రతిపాదనలను పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వర ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. తదనుసారంగా క్షేత్రి అధికారుల నుండి వివరాలను కోరడమయింది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, ఈ రెండు నేషనల్ హైవేస్‌ను లింక్ చేసే విషయం 12 సంవత్సరాలుగా హైదరాబాద్ నుంచి ఢిల్లీకో, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కో ఫ్లైట్‌లో తిరుగుతున్నది. ఇది చాలా ముఖ్యమైన రోడ్డు. ఈ రోజు ఆంధ్రా నుంచో, కర్నాటక నుంచో , మాంగుళూరు పోర్ట్ నుంచో ఫ్యూయల్ కానీ, గ్యాస్ కానీ ఎక్కువగా వచ్చే అవకాశం వున్నది. అదే విధంగా భద్రావతి స్టీల్ ప్లాంట్ నుంచి కాటన్ మరియు ఉడ్‌లాగ్స్ వస్తాయి. మన దగ్గర నుంచి లారీ చాసీస్ పోవడం కానీ, లేకపోతే గ్రానైట్ ఎక్స్‌పోర్ట్ కావడం కానీ, అదే విధంగా ఎల్. అండ్ టి. రాశీ , టెక్సమో, ప్రియా వంటి సిమెంట్‌తో దాదాపు 500 లారీలు అక్కడకు పోవడం కానీ ఎక్కువగా జరుగుతూ వుంటుంది.

కర్నాటక ప్రాంతం వారు పుణ్య క్షేత్రాలైన పుట్టపర్తి, శ్రీశైలం, కదిరి తిరుగుతూ కాళహస్తి రావాలన్నా టూరిజం స్పాట్ అయిన లేపాక్షి రావాలన్నా, అదే విధంగా ఇక్కడ ఆంధ్రాలో వున్న వాళ్లు కర్నాటకలో వున్న శృంగేరి, ధర్మస్థలి, పొర్నాడు పోవాలన్నా, టూరిజం ప్లేస్ అయిన బేళూరు, హళేబీడు పోవాలన్నా రోడ్లు చాలా ముఖ్యమైనవి.

ఉ.8.40

మంగళూరు నుండి ఇటు ఆంధ్రవైపుకు రావాలంటే బెంగళూరు మీద నుండి రావాలి. దాని వల్ల 200 కి.మీ.లు ఎక్కువుతుంది. అదే విధంగా ఇక్కడ నుండి మంగళూరు వైపు వెళ్లాలన్నా, బెంగళూరు మీదగా 200 కి.మీ ఎక్కువ వెళ్లాలి. ఈ విధంగా ప్రతి రోజు 1000 వెహికల్స్ 200 కి.మీ. చుట్టూ తిరిగి వెళ్లవలసి రావడం వల్ల ఎంతో ఫ్యూయల్ వేస్ట్ అవుతున్నది. కాబట్టి ఈ ఫ్యూయల్‌ను సేవ్ చేయాలన్నా, తద్వారా నేషనల్ ఎకానమిక్ వేస్టేజ్ ఆపుచేయాలన్నా ఈ ఎన్‌హెచ్-4 మరియు ఎన్.హెచ్-7 లింక్ రోడ్డుకు ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పూర్తి చేయవలసి ఉంది. అయితే మంత్రిగారు ఇప్పుడు మాట్లాడుతూ, కేంద్రం నుండి మళ్లీ డిటేల్స్ అడిగారు, వాటిని పంపించడానికి తాము ఫీల్డ్ ఆఫీసర్స్‌ను అడిగాం అని చెప్పడం చాల దురదృష్టకరం . 1990 లోనే నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డిగారు మినిస్టర్‌గా ఉన్నప్పుడు నేను క్వశ్చన్ వేయడం జరిగింది. ఢిల్లీకి ప్రపోజల్స్ పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. అదే విధంగా 1992 లో ప్రిన్సిపల్ సెక్రటరీగా రాజాజీగారు ఉన్నప్పుడు కూడ మేము ప్రపోజల్స్ పంపించామన్నారు. 1999 లో కూడ మళ్లీ ప్రపోజల్స్ పంపించామని ప్రభుత్వం చెప్పింది. 2001లో ముఖ్యమంత్రిగారు కూడ ఉత్తరం వ్రాశారు. నేను కూడ 2002 జనవరిలో సర్ఫేస్ ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ ఖండూతిగారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. నేషనల్ హైవేస్‌ను కలిపే లింకేజ్ రోడ్లకు మేము అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, ఈ రోజున మేము ప్రయార్టీలో తీసుకొంటున్నాం, పదవ పంచవర్ష ప్రణాళికలో ఖచ్చితంగా తీసుకొంటామని చెప్పి ఆయన ముఖ్యమంత్రిగారికి, నాకు కూడ లెటర్స్ వ్రాశారు. పరిస్థితులు ఇలా ఉంటే, మంత్రిగారు ఇంకా డిటేల్స్ తెప్పించుకొంటామని సమాధానం చెప్పడం కరెక్టు కాదు. మీరు ఎప్పటిలోగా డిటేల్స్ తెప్పించుకొంటారు? ఇప్పుడు నేను చెప్పిన ఈ ఎన్.హెచ్ 4 మరియు ఎన్.హెచ్.7 కలిపే లింక్ రోడ్డుకు మీరు ప్రాధాన్యత ఇచ్చి ప్రయార్టీలో పెట్టుకుంటారా? ఎప్పటిలోగా మీరు ఈ రోడ్డును కంప్లీట్ చేస్తారు? గతంలో ఇద్దరు మినిస్టర్స్ కూడ సభలో హామి ఇచ్చారు. విజయరామారావుగారు కూడ హామి ఇచ్చారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పినట్లుగా అధిక ప్రాధాన్యత ఇవ్వబట్టే, 1998-99లో 1752 కి..మీల నేషనల్ హైవేస్‌ను డెవలప్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయార్టీ క్రింద తీసుకున్నది. అదే విధంగా ముఖ్యమంత్రిగారు కూడ వీటికి అధిక ప్రాధాన్యత ఇచ్చి కేంద్ర మంత్రికి లెటర్ వ్రాయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా మన రాష్ట్రంలోని 12 రోడ్లకు సంబంధించి తిరిగి ప్రతిపాదనలు పంపించమని కేంద్రం మనల్ని కోరడం జరిగింది. ఆ విధంగా 12 ప్రపోజల్స్‌ను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తున్నది. అందులో ఇప్పుడు గౌ.సభ్యులు చెప్పిన దాని కూడ చేర్చి, కేంద్రానికి నివేదించడం జరుగుతుంది.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి (బాలకొండ): అధ్యక్షా, National High Way No.7 is one of the busiest HIgh Ways in the State **.** ఇప్పుడు మా గౌ.సభ్యులు చెప్పినట్లుగా ఎన్.హెచ్ 7 మరియు ఎన్.హెచ్. 4 కనెక్టింగ్ రోడ్డు చాల అవసరం ఉంది. అట్లాగే మినిస్టర్‌గారికి కూడ తెలుసు. ఎన్‌హెచ్ 7 మరియు ఎన్.హెచ్. 16 మధ్య కనెక్టింగ్ రోడ్డును డెవలప్ చేయవలసిన అవసరం చాలా ఉంది. ఎన్.హెచ్. 16 ఎక్కువుగా తెలంగాణా ప్రాంతం గుండా పోతుంది. ఈ కనెక్టింగ రోడ్డు మెట్‌పల్లి, ధర్మోరా, వెలగటూరు ప్రాంతాల గుండా పోతుంది. దీనిని కనుక డెవలప్ చేస్తే, నిజమాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల వాసులకు చాల అనుకూలంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ రోడ్డు పరిస్థితి ఎలా ఉందంటే, ఎవరైనా ఆపరేషన్ చేసుకొని, ఆ రోడ్డు మీద ప్రయాణిస్తే, కుట్లు ఊడిపోతున్నాయి. అదే విధంగా ఎవరైనా డెలవరీ కోసం ఈ రోడ్డు మీద ప్రయాణిస్తే, హాస్పిటల్‌కు వెళ్లకముందే డెలివరీ అయిపోతున్నది. కాబట్టి ఎన్.హెచ్.7 మరియు 16 మధ్యలో ఉన్న రహదారిని డెవలప్ చేసే అవకాశాలున్నాయా ?

డా. డి. శివరాం (కందుకూరు): మేడమ్ స్పీకర్, గతంలో ఏనాడు లేని విధంగా ఈనాడు కేంద్రంలోని ఎన్.డి.ఎ. మరియు రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం నేషనల్ హైవేస్‌ను డెవలప్ చేయడానికి చాల శ్రద్ధ తీసుకొని పనిచేస్తున్నాయి. నేషనల్ హైవేస్‌ను అనుసంధానం చేస్తూ రాష్ట్రంలో అనేక స్టేట్ హైవేస్ ఉన్నాయి. వీటి మీద కూడ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి నేషనల్ హైవేస్‌ను డెవలప్ చేయడంతోబాటు, వాటిని కలిపే ఇంటర్ కనెక్టింగ్ రోడ్స్, అట్లాగే స్టేట్ హైవేస్‌ను కూడ డెవలప్ చేసే అవకాశాం ఉందా?

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ స్పీకర్, ఎన్.హెచ్ 4 మరియు 7 కాకుండా, హైదరాబాద్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లేటటువంటి నేషనల్ హైవీస్ ఏవయితే ఉన్నాయో, వాటిని మనం సకాలంలో పూర్తిచేయకపోవడం వల్ల ఈనాడు అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. నిన్ననే మెదక్, అనంతపురం జిల్లాల్లో రెండు యాక్సిడెంట్లు చాల ఘోరంగా జరిగాయి. నేషనల్ హైవేస్‌ను డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం 700 కోట్ల రూ.ల వ్యయంతో ఫోర్ లేన్ రోడ్స్ సిస్టమ్‌ను తీసుకొని వచ్చింది. అయితే ఇతర రాష్ట్రాల్లో చూసినట్లయితే, అక్కడ నేషనల్ హైవేస్ త్వరగా కంప్లీట్ అవుతున్నాయి. కాని మన దగ్గర కావడం లేదు. ఒంగోలు నుండి తమిళనాడు, విజయవాడ నుండి విశాఖపట్టణం వరకు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే చేయగలిగాం . మిగతా రోడ్లను కూడ త్వరగా ఫోర్‌లేన్ రోడ్స్‌గా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏమి చేస్తున్నారు?

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం): ఎన్.హెచ్.214కు సంబంధించి కాకినాడ-పామర్రు వరకు ఉన్న రోడ్డు మీద బాగా శిథిలమైపోయిన కల్వర్టులున్నాయి. వీటికి రిపేర్లు చేయించాలి. అదే విధంగా పాశర్లపూడి-బోడసకుర్రు దగ్గర ఈ ఎన్.హెచ్. 214 మీద ఒక గోదావరి వంతెన నిర్మాణం కూడ చేపట్టవలసి ఉంది. దాని గురించి మంత్రిగారు చర్యలు తీసుకొంటారా?

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి (కళ్యాణదుర్గం): అధ్యక్షా, అనంతపురం నుండి మద్రాస్, ముంబాయి, షోలాపూర్‌లకు పోయేందుకు గాను ఒక లింక్ రోడ్డు ఉంది. అయితే ఈ రోడ్డులో అనంతపురం నుండి కళ్యాణదుర్గం వరకు మాత్రమే డబుల్ రోడ్డు వేశారు. కళ్యాణదుర్గం నుండి వయా రాయదుర్గం, ఎన్.హెచ్.4 కలిపే రోడ్డును డబుల్ రోడ్డుగా చేయలేదు. అక్కడ చాల ట్రాఫిక్ ఉంది. దీనిని డెవలప్ చేస్తే రవాణా సదుపాయం కల్గుతుందని తమరి ద్వారా తెలియచేసుకొంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు స్పెసిఫిక్ రోడ్డు గురించి క్వశ్చన్ వేశారు. అయినాసరే తమరి అనుమతితో గౌ.సభ్యులు సురేష్‌రెడ్డిగారు, శివరాం, నాగేందర్‌లు మిగతా రోడ్ల గురించి కూడ అడిగారు. మీకు తెలుసు, గత ఆరేడు సంవత్సరాలుగా నేషనల్ హైవేస్‌ను ఫోర్ లేన్ రోడ్లుగా మార్చే ప్రక్రియలో కలకత్తా టు మద్రాస్ హైవేను గోల్డెన్ క్వాడ్రీలేటరల్ స్కీమ్ క్రింద తీసుకోవడం జరిగింది. అదే విధంగా రాయలసీమ నుండి విశాఖపట్టణం వరకు 1014 కి.మీ. మేరకు పనులు చురుకుగా జరుగుతున్నాయి. అనుకున్న సమయం కంటె ముందుగానే పూర్తి చేస్తే అవకాశం ఉంది........

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): ముందుగానే కూలిపోతున్న వాటి గురించి కూడ చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : మీరు దాని గురించి అడగండి చెపుతాను. ఏవయితే ఒకటి, రెండు బ్రిడ్జిలు కన్‌స్ట్రక్షన్‌లోనే దెబ్బతిన్నాయో, వాటిని వెంటనే రిపేర్ చేయించి, ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోమని చెప్పాం . అదే విధంగా అధ్యక్షా, నాలుగువేల కి.మీ.కు సంబంధించి 12 రోడ్లను ఐడెంటిఫై చేసి షార్ట్ లిస్ట్ తయారుచేసి, కేంద్ర ప్రభుత్వం యొక్క గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా ప్రపోజల్స్ పంపించమని కేంద్రం అడిగింది. అందులో ఇప్పుడు సురేష్‌రెడ్డిగారు చెప్పిన దానిని కాని,

వేణుగోపాల్‌రెడ్డిగారు చెప్పిన దానిని కాని, శివరాంగారు చెప్పిన దానిని గాని చేర్చడానికి ప్రయత్నం జరుగుతుంది. తప్పకుండా శ్రద్ధ తీసుకొంటామని తెలియచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబరు 5271, మినిస్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం ......

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : మేడమ్ క్వశ్చన్ వేసింది నేను. నేను అడిగిన ప్రధాన ప్రశ్నలకు అసలు సమాధానం రాలేదు. క్వశ్చన్ డైల్యూట్ అయింది. ప్లీజ్ one specific clarification is there. ప్రభుత్వం మళ్లీ ఏదో ఛేంజ్ చేస్తున్నట్లుగా ఉంది. కాబట్టి నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి.....

( పురపాక శాఖా మంత్రిగారు తమ సమాధానాన్ని ఇంకా చదువుతునే ఉన్నారు)

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఒక నిమిషం రఘువీరారెడ్డిగారు అడగండి .
ఉ.8.50

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారిని స్పెసిఫిక్‌గా రెండు క్లారిఫికేషన్సు అడిగేను. ఈ చిల్లకిరి నుంచి పెనుగొండ 130 కిలోమీటర్లు. ఈ ప్రపోజల్ పంపిస్తున్నారా లేక మళ్లీ మారుస్తున్నారా? కర్ణాటకలో ఉన్న చిల్లకిరి NH 4 కిందకు రాదు. ఒక విషయం మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. NH 4 లో చిత్రదుర్గ్ ఉంది. అక్కడ నుంచి తీసుకోవాలి. మరి మీరు పంపించే ప్రపోజల్ అక్కడ నుంచి పెనుగొండకు పంపించాలి.

అలాగే రెండవ క్లారిఫికేషను, దీనిని ఎప్పుడు పంపిస్తారు? ప్రయారిటీలో నెంబర్ వన్‌గా పంపించాలి. ఇది 2000 సం.లో అయిపోవలసివుంది. కాని NH 7 నుంచి 205 కుప్పం నుంచి కృష్ణగిరి చేసుకున్నారు. చేసుకోండి మాకు ఇబ్బంది లేదు. దీనిని లాగేసి దాన్ని చేశారు. ఇది ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. గైడ్‌లైన్సు ప్రకారం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఈ 12 రోడ్ల గురించి పంపిస్తుంది. దీనిలో పెనుగొండ నుంచి చిల్లకిరి ఇప్పటి వరకూ ఉంది. తుమ్కూరు నుంచి తీసి చిల్లకిరికి పెడితే స్ట్రెయిట్‌గా ఉంటుందనే ఉద్దేశంతో కదిరి నుంచి ఎక్స్‌టెండ్ చేసి, వయా హిందుపూర్, మడకసిరి మీదుగా చిల్లకిరికి కొత్త ప్రపోజల్ పంపించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.

## భవన నిర్మాణాలకై అనుమతుల నిచ్చుటకు కమిటీల ఏర్పాటు

ప్రశ్న నెం. 52(5271)

శ్రీ సి. కృష్ణయాదవ్(హిమాయత్‌నగర్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. బిల్డింగ్ ప్లానును ఆమోదించడం కోసం హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఏదైనా కాల వ్యవధిని నిర్ణయించిందా? బహుళ అంతస్తుల భవనాల విషయంలో జాయింటు కలెక్టర్ల నుండి అభ్యంతరం లేదనే ధృవపత్రాన్ని కోరడం ఏదైనా ఉపయోగకరంగా ఉంటుందా?

ఆ. ప్రస్తుత వ్యవస్థలో మితిమీరిన జాప్యం మూలంగా బిల్డర్లకు, భూమి యజమానులకు నష్టం వాటిల్లకుండా ఉండేందుకు గాను ఏదైనా కార్య విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

ఇ. భవనాల నిర్మాణం కోసం మంజూరు ఇచ్చేందుకు హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను ఏవైనా కమిటీలను ఏర్పాటు చేసిందా? అయితే, వాటి వివరాలేమిటి?

**మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బి.వి. మోహనరెడ్డి) :-**

అ. అవునండీ.

భవన నిర్మాణ దరఖాస్తులను పరిష్కరించడం కోసం ప్రభుత్వం 31-7-1998 తేదీ గల మునిసిపల్ పరిపాలన శాఖ ఎంఎస్ నెం.423 జీఓలో వ్యక్తిగత నైవాసిక భవనాలకు 15 రోజులు గాను, ఇతర భవనాలకు 30 రోజులు గాను కాల పరిమితిని నిర్ణయించింది. కలెక్టరు ఇచ్చే ఎన్.ఓ.సి.ల వలన ప్రభుత్వ భూమి లేదా ప్రభుత్వ భూమి కాదు అనే విషయం రూఢి పరచుకోడానికి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు వీలు కలుగుతుంది.

ఆ. భవన నిర్మాణ దరఖాస్తులను పరిష్కరించడం కోసం ప్రభుత్వం 31-7-1998 తేదీ గల మునిసిపలు పరిపాలన శాఖ ఎంఎస్ నెం.423 జీఓ లో కాల పరిమితిని నిర్ణయించింది.

ప్రస్తుత విధానం వలన భవన నిర్మాణపు అనుమతిని జారీ చేయడంలో మితిమీరిన జాప్యం ఏదీ జరగడం లేదు.

ఇ. అవునండీ.

గ్రూపు హౌజింగ్, కమర్షియల్ కాంప్లెక్సుల ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఆ కమిటీ చేసే సిఫారసులను హైదరాబాదు మునిసిపలు కమిషనరు సమక్షంలో ఉంచడానికి వీలుగా ప్రభుత్వం 21-5-1993 తేదీ గల మునిసిపలు పరిపాలన శాఖ ఎంఎస్ నెం. 592 జీఓ లోను, 9-3-1998 తేదీ గల మునిసిపలు పరిపాలన శాఖ ఎంఎస్ నెం.69 జీఓ లోను ఈ క్రింది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

1. హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్ అదనపు కమిషనరు (జనరలు) .. సభ్యుడు.
2. హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్ నామినీ .. సభ్యుడు
3. హైదరాబాదు మెట్రో వాటర్ సప్లయి సివరేజి బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ నామినీ ..సభ్యుడు
4. హైదరాబాదు మునిసిపలు కార్పోరేషను సిటీ చీఫ్ ప్లానర్ .. కన్వీనరు
5. హైదరాబాదు పోలీసు డెప్యూటీ కమిషనరు (ట్రాఫిక్) .. సభ్యుడు.

శ్రీ సి. కృష్ణయాదవ్ :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు 423 జీఓ ప్రకారం అప్లికేషను ఇచ్చిన వారికి 30 రోజులలో పరిశీలించి అనుమతి నిస్తున్నామన్నారు, చాలా సంతోషం. అధ్యక్షా, ఈ 423 జీఓలో పొందుపరచిన అంశాలలో ఇండివిడ్యువల్ హౌసింగ్ కు సంబంధించి 100 చ.గ.లలో ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అందులో కూడా పర్మిషను కావాలని ఇన్‌సిస్ట్ చేస్తున్న పరిస్థితి ఉందని తమ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా గత సంవత్సరం బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు హైదరాబాదులో ఒక సెమినార్ కండక్ట్ చేశారు. అలాగే ఆల్ ఇండియా టౌన్ ప్లానర్స్ కూడా ఒక సెమినార్

నిర్వహించడం జరిగింది. పట్టణాలలో భవన నిర్మాణాల గురించి వీరు ప్రభుత్వానికి రిపోర్టు ఏదైనా ఇచ్చారా? మంత్రి గారు చెప్పాలి.

అదే విధంగా జీఓ 333 ప్రభుత్వం ఇష్యూ చేశాక ఒకవ్యక్తి కోర్టుకు పోవడం వల్ల హైకోర్టు కేసు కొట్టివేయడం జరిగింది. రోడ్డు వైడెనింగ్ కొరకు కొన్ని ప్రదేశాలలో అక్కడి యజమానుల నుంచి అనుమతి తీసుకోవలసిన అవసరం ఉన్నప్పటికీ వైడెనింగ్ చేసిన తర్వాత ఎఫ్.ఎస్.ఐ. ఎక్కువ ఇవ్వాలని నిబంధనలున్నాయి. అయితే ఈ ఇబ్బందుల విషయంలో రోడ్లు వైడెనింగు చేశాక అధికారుల వద్దకు, కమిటీకి ఈ దరఖాస్తులు పోవాలి. మరి కమిషనరుకు అధికారాలున్నాయని ప్రభుత్వ దృష్టిలో ఉందా? మంత్రి గారు చెప్పాలి.

ఈ మధ్య హుడా 14 రోడ్సు రెసిడెన్షియల్‌వి కమర్షియల్ చేశారన్నది వాస్తవమా? జీఓ 333 జాప్యం కావడం వల్ల ఈ రోడ్సు వైడెనింగ్ విషయంలో జాప్యం జరుగుతున్న విషయం ప్రభుత్వానికి వచ్చిందా? ఈ 2 రిపోర్టులకు సంబంధించి 423 నెం జీఓ ప్రకారం ఖచ్చితంగా ఇండివిడ్యువల్ దరఖాస్తులకు 30 రోజులలో పర్మిషను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. ముఖ్యమంత్రి గారున్నారు. హైదరాబాదు లో ఉండే ప్లాన్సు అప్లయి చేసుకున్నాక డిలే చేయడంతో చాలా కరప్షను జరుగుతోంది. అది గవర్నమెంటు ల్యాండు అవునో కాదో అనడానికి రెవెన్యూ డిపార్టుమెంటు ఎంత డబ్బు వసూలు చేయాలో అంతా వసూలు చేస్తోంది. చేశాక ఫలానా సరే నెంబరు అని, ఎక్కడిదో గవర్నమెంటు సర్వే నెంబరు తెచ్చి, దానికి సంబంధించింది అని, డిస్‌ప్యూట్ ఉందని డబ్బు వసూలు చేస్తున్నారు. దీనికి సింగిల్ విండో సిస్టంలో సెంట్రల్ గవర్నమెంటు 4 డిపార్టుమెంట్సు 8 సెట్స్ అప్లికేషన్సును ఒకచోటే పెడతారు. తర్వాత వారు వాటిని డిపార్టుమెంట్సుకు పంపించి, ప్రతి 15 రోజులకు ఒకసారి కూర్చుని, డిపార్టుమెంటు నుంచి నెగిటివ్‌గా రాకపోతే deemed to have been satisfied అని ఇచ్చే పద్ధతి ఉంది. తర్వాత నెల రోజులలో yes or no చెప్పేస్తారు. ఆ విధంగా ఫిక్స్‌డ్ సిస్టం పెడితే రెవెన్యూ డిపార్టుమెంటుకు మునిసిపల్ కార్పొరేషను వాళ్లే పంపించాలి. హుడా వాళ్లకు కూడా వాళ్లే పంపించాలి. 15 రోజులలో రిప్లయి రాకపోతే ఆటోమేటిక్‌గా పర్మిషను ఇచ్చే పద్ధతి ఇంట్రడ్యూస్ చేస్తారా? దాని వల్ల కరప్షను తగ్గుతుంది. మిగతా డిపార్టుమెంట్సుకి సంబంధించింది ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారు సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ బి.వి. మోహనరెడ్డి :- అధ్యక్షా, ప్రధానంగా తెలుసుకోవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. జంట నగరాలలో భూములు ప్రభుత్వ భూములా, దేవాలయ భూములా, వక్ఫ్ భూములా అని ముందు తెలుసుకోవాలి. చాలా మంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకుని, రెసిడెన్షియల్ బిల్డింగ్సు కడుతున్నారు. కమర్షియల్ కాంప్లెక్సులు కడుతున్నారు. అందువల్ల ముందుగా అది ఎవరి భూమి, స్వంతదారుదేనా అని తెలుసుకోవడం కోసం ఎన్‌ఓసి పెట్టడం జరిగింది. ఎన్‌ఓసీ లేకపోతే ఇష్టం వచ్చినట్లు ఇస్తే ఇబ్బందులు వస్తాయి. అక్కడ కలెక్టరు, రెవెన్యూ అధికారులు ఈ ఎన్‌ఓసి విషయంలో స్ట్రిక్టుగా ఫాలో అవుతున్నారు. గౌరవ సభ్యులు కృష్ణయాదవ్‌గారు ఆలస్యం అవుతోందని చెబుతున్నారు. ఈ ఆలస్యానికి కారణాలు కనుక్కుని తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము.

ఉ. 9.00

దానితో బాటు స్క్రుటినీ కమిటీ వేశాము. డిలే అవుతోందని ఈ కమిటీని వేశాము. ఈ స్క్రుటినీ కమిటీ ప్రధానంగా బహుళ అంతస్తుల భవనాల గురించి చూస్తుంది. ఈ కమిటీ ప్రధానంగా అధికారులు తప్పకుండా సరిగ్గా ఆలస్యం లేకుండా పంపుతున్నారా లేదా అని చూస్తుంది. దీనితో జీఓ ఎంఎస్ 592, తేదీ 21-5-1993 ప్రకారం నలుగురు సభ్యులను వేశాము.

ఇందులో హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్ అదనపు కమిషనరు (జనరలు) ఒక సభ్యుడు. హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్ నామినీ ఒక సభ్యుడు. హైదరాబాదు మెట్రో వాటర్ సప్లయి సివరేజి బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ నామినీ ఒక సభ్యుడు. హైదరాబాదు మునిసిపలు కార్పోరేషను సిటీ చీఫ్ ప్లానర్ మరో సభ్యుడు. ట్రాఫిక్‌కి అడ్డంగా ఇళ్లు కడుతున్నారనే ఉద్దేశంతో హైదరాబాదు పోలీసు డెప్యూటీ కమిషనరు (ట్రాఫిక్) ని ఒక సభ్యుడుగా పెట్టడం జరిగింది. ఈ టెక్నికల్ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి, సక్రమంగా జరిగేలా చూస్తుంది. కృష్ణయాదవ్ గారడిగింది, కలెక్టరు ఆఫీసులో చాలా ఆలస్యం అవుతోందని. ఇంద్రసేనారెడ్డి గారు అడిగేరు. మేము త్వరలో ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవెన్యూ మరియు కలెక్టరులతో మీటింగు పెడుతున్నాం. వారు చెప్పినట్లు సింగిల్ విండో మంచి సిస్టం. దాని కోసం త్వరలో మీటింగు పెట్టి ముఖ్యమంత్రి గారితో చర్చిస్తాము. తగిన నిర్ణయం తీసుకోడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- మేడమ్ స్పీకర్, దీనికి సంబంధించి ఒక కమిటీ ఉన్నదని మంత్రి గారు చెబుతున్నారు. ఇదే సభలో ముఖ్యమంత్రి గారు చెప్పారు ఇంతకు ముందు. 200 మీటర్సు స్థలంలో ఆథరైజ్డ్ ఆర్కిటెక్ట్ ద్వారా సర్టిఫై చేస్తే, మునిసిపల్ కార్పొరేషను పర్మిషను అవసరం లేదని అన్నారు. ముఖ్యమంత్రి గారు గతంలో ఇదే హౌసులో చెప్పారు. దీనికి సంబంధించి ఒక జీఓ కూడా ఇష్యూ చేశారు. మాకు తెలిసినంత వరకూ అటువంటి వారిని ఇప్పటికీ హెరాస్ చేస్తున్నారు. 200 మీటర్సు లోపల కట్టుకునే వారిని వేధిస్తున్నారు. అటువంటి పేద ప్రజలు వేదనకు గురి కాకుండా ఆర్కిటెక్టుతో సర్టిఫై చేయిస్తే ఇల్లు కట్టుకునే అవకాశం ఉంది. లేదా ఆ జీఓ నైనా కేన్సిల్ చేయండి. అటువంటి వారికి పర్మిషను ఇప్పించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్):- మేడమ్ స్పీకర్. 423 జీఓ ప్రకారం మంత్రి గారు చెప్పారు. 15 రోజులలో హౌస్ పర్మిషను రావడం కల్ల. ఏదో ఒక కారణంతో రిప్లయి మాత్రం పంపుతున్నారు. 15 రోజులలో పర్మిషను రావడం చాలా తక్కువ. రెండవది, మిత్రులు చెప్పారు, 200 మీటర్సు లోపల , ఆర్కిటెక్టు సజెస్టు చేస్తే పర్మిషను అవసరం లేదని అన్నారు. కాని ఈ రోజు కూడా కార్పొరేషనులో ఇన్‌సిస్ట్ చేస్తున్నారు. మల్టీ స్టోరీడ్ కాంప్లెక్సులకు ఎన్‌ఓసి అడుగుతున్నారు. అడిగితే బాగానే ఉంది గానీ 200 మీటర్సు లోపున్న వారికి ఎన్‌ఓసి అడగటం వల్ల, ఈరోజు రెవెన్యూలో రికార్డ్సు సరిగ్గా లేకపోవడం వల్ల గ్యాప్ ఏరియాగా 'జి' అని ప్రతి దానికీ చూపిస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పిదాలు జరగడం వల్ల ప్రతిదానికి 'జి' అనే కాలం పెట్టడం వల్ల కొందరు కోర్టు ద్వారా అనుమతి పొందుతున్నారు. కోర్టుకు వెళ్లి అనుమతి తీసుకోవడం కంటే 1000 గజాల పైన ఉన్న వారికి ఎన్‌ఓసి అడగండి. అంతకన్న తక్కువ ఉన్న వారికి అడగకుండా పర్మిషను ఇస్తే బాగుంటుంది.

రెండవది, మీరు కమిటీ 1998లో కానిస్టిట్యూట్ చేశారు. అంతకు పూర్వం నుంచీ ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్సు ఉన్నారు. వారి ప్రస్తావన దానిలో లేదు. 1999లో మునిసిపల్ ఎలక్షన్సు జరిగాయి, జనరల్ బాడీ జరిగింది. కార్పొరేషనులో ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్సు ఉన్నారు. కాబట్టి కమిటీలో ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్సును ఇన్‌వాల్వు చేస్తే ట్రాన్స్‌పరెన్సీ ఉంటుంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు సవరణ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారు, మరి కొందరు చెప్పారు. సింగిల్ విండో పెట్టి అవసరమైతే మునిసిపల్ కార్పొరేషనే మిగిలిన డిపార్టుమెంట్సుని ఎక్స్‌ప్లనేషను అడిగి డీటెయిల్సు తీసుకుని, ఒక టైంబౌండ్ ప్రోగ్రాంగా చేస్తే బాగుంటుందన్నారు. ఒక విధంగా అన్ని డిపార్టుమెంట్సుకూ పోయే పని లేకుండా మునిసిపల్ కార్పొరేషనే క్లియర్ చేసే అవకాశం ఉంటుంది. ఎగ్జామిన్ కాదు, డెసిషన్ తీసుకుంటాం. ఏ విధంగా వర్క్ చేయాలి? ప్రతి డిపార్టుమెంటుకి ఎంత టైమివ్వాలి? అవన్నీ చూస్తే రెవెన్యూ వద్ద డిలే అవుతోందని చెప్పారు. మనం టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని అప్లికేషను మునిసిపల్

కార్పొరేషనుకు పెడితే, వాళ్లు ఎమ్మార్వో వద్ద నుంచి మిగిలిన వాళ్ల నుంచి ఇన్‌ఫర్మేషను తెప్పించుకుని చేస్తారు. టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని we will do it.

అదే విధంగా 200 గజాల గురించి గతంలో డెసిషన్ తీసుకున్నాం. మరి ఎందుకు ఇంకా ఇన్‌సిస్ట్ చేస్తున్నారో తెలియదు. దానిని రెవ్యూ చేయిస్తాను. 200 ఉంటే ఆ విధంగా చేయడం కరెక్టు కాదు. హెరాస్‌మెంటు పోవాలనే ఉద్దేశంతోనే ఆరోజు ఆ విధంగా చేశాము. ఇంకా చేస్తున్నారంటే something is wrong. దానిని రెవ్యూ చేసి డెసిషన్ తీసుకుంటాము. అప్పుడు ఎన్‌ఓసి ప్రశ్నే రాదు. ఆ డిపార్టుమెంటే మొత్తం తెప్పించుకుని, వాళ్లే క్లియర్ చేస్తారు. డీమ్డ్ క్లాజ్ పెడదాము. ఎవరైతే సకాలంలో చేయరో వారి పైన యాక్షను తీసుకుంటాం.

సరిగ్గా పని చేయడం కోసమే కమిటీ, దానిలో సభ్యులు లేకపోవడమే మంచిది. లేకపోతే మీకు చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంటుంది.

## ఆయుర్వేద, హోమియోపతి డిస్పెన్సరీలకు నిధుల పెంపుదల

ప్రశ్న నెం.53(5262)

శ్రీ నోముల నరసింహయ్య, శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) – గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. రాష్ట్రంలోని ఆయుర్వేదం, హోమియోపతి డిస్పెన్సరీలకు సంవత్సరానికి రూ.10,000 లను మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. ఆ డిస్పెన్సరీలలో రోజూ కనీసం 50 మంది బయటి రోగులను పరీక్షిస్తున్న విషయం వాస్తవమేనా? అయితే పైన మంజూరు చేసిన మొత్తం నుండి రోగులకు మందులను సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ. ఆ డిస్పెన్సరీలకు మంజూరు చేస్తున్న మొత్తాన్ని పెంచేందుకు ఏవేని ప్రతిపాదన ఉన్నదా?

**ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు ) ః-**

అ. అవునండీ.
ఆ. అవునండీ.
ఇ. అవునండీ.

శ్రీ నోముల నరసింహయ్య ః– అధ్యక్షా, మంత్రి గారు డాక్టరు వృత్తి నుంచి వచ్చారు. లీగల్ ప్రొఫెషన్ నుంచి వచ్చి వుంటే అన్నింటికీ ఎస్ అనేవారు కారేమో. నేను స్పెసిఫిక్‌గా అడిగేను. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి డిస్పెన్సరీస్‌కి మందుల నిమిత్తం ఇచ్చే రూ.3 వేలని పాపం, రామారావు గారు ప్రజల కోసం రూ.10 వేలు చేశారు. కాని ఇప్పుడు డిస్పెన్సరీలలో ఆ రూ.10 వేలకే రూ.3 వేల మందులు వస్తున్నాయి. రోజూ 50 మందికి తక్కువ కాకుండా రోగులు డిస్పెన్సరీలకు వస్తున్నారు. సంవత్సరానికి 16 వేల మందిని చూస్తున్నారు. మీరిచ్చే రూ.3 వేలు ఇప్పటి లెక్క రూ.10 వేలు చూస్తే మనిషికి 75 నయాపైసలు ఖర్చవుతోంది. ఒకవైపు పురాతన వైద్యం గొప్పదని అంటున్నాం.

అలాగే హాస్పిటల్సులో రోగికి రూ.10 మాత్రమే ఇస్తున్నారు. దానిలోనే పాలూ, బ్రెడ్, భోజనం అన్నీను. ఇప్పుడు ఆసుపత్రులలో ఈ పరిస్థితి ఉంటే, వీటికి సంబంధించి స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. దీనిని ఏ రకంగా సరి చేస్తారు?

మూడవది, మీరు కాంట్రాక్టు డాక్టర్లను పెడుతున్నారు. వారికి 8 నెలలుగా జీతాలు లేవు. పోయిన నెల ఇచ్చినట్టుంది. యునాని ఆసుపత్రులలో రూల్ ఆఫ్ రిజర్వేషనును అమలు చేయడం లేదు. దానిలో చదివే కోర్సులలో క్రింది వర్గాల వారు దొరకడం లేదు. మరి రిలాక్సేషను ఇస్తారా?

మరొక విషయం. 1953లో తయారైంది ఆయుర్వేద ఫార్మసీ. మొత్తం 554 వైద్యశాలలకు సంబంధించి, ఇది ఒక్కటే మందులు సప్లయి చేస్తోంది. మరీ దురదృష్టం ఏమిటంటే, ఈ ఫార్మసీలో నీళ్లుండవు. సిరప్పులు తయారు చేయడం క్లోజ్ చేశారు. ముఖ్యమంత్రి గారికి చాలా కాలం క్రితం ఒక రిప్రజెంటేషను ఇవ్వడం జరిగింది. 2001లో తేదీ11-4-2001 న రాసి ఇవ్వడం జరిగింది. కనీసం దానికి సమాధానం లేదు.

విచారకరమైన విషయమేమంటే, నేచురోపతీ పరిస్థితి. యోగ, ప్రాణాయామం అని ముఖ్యమంత్రి గారు చెబుతూ వుంటారు. నేనడుగుతున్నాను, వేమన పేరుతో యోగా సంస్థ, నేచురోపతి ఆసుపత్రులలో కనీస వసతులు లేవు. ఇద్దరు మెంబర్సుంటారు. మరీ దయనీయమైన పరిస్థితి ఉంది. మంత్రులు, ఎమ్మెల్యేలు మెడిటేషనుకు వెళ్లమని మీరు చెబుతున్నారు .
ఉ 9 . 10

దీనికి కనీస వసతులు ఏర్పాటుచేయించితే ఉపయోగం జరుగుతుంది . దీనికోసం ఏమన్నా ప్రయత్నం చేస్తారా ? నేను అడిగేది ఒక్కరికి 75 పైసలతో వైద్యం చేయించి స్వర్ణాంధ్ర చేస్తామంటే కాదు . మరణాంధ్ర అవుతుంది . దయచేసి సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీమతి ఎన్ రాజ్యలక్ష్మి (వెంకటగిరి): మేడమ్, మంత్రిగారు సమాధానం ఇస్తూ డిస్పెన్సరీలు మంజూరు చేసిన మొత్తం పెంచడానికి ఏదయినా ప్రతిపాద న ఉందా అంటే అవును అని సమాధానం చెప్పారు అంటే పెంచుతున్నారు అనే అర్థం కదా ? ఇప్పటివరకు ప్రతి డిస్పెన్సరీకి రు 10 వేల లోపు మందులు ఇస్తున్నామని అంటున్నారు . రోజూ వచ్చే పేషెంట్స్‌కు ఈ మందులు ఏ మాత్రము చాలడంలేదు . దీనికితోడు ఇప్పుడు ప్రతినెల మినిమం రెండు క్యాంపులు గ్రామాలలో నిర్వహించాలని ఆర్డరు ఉంది . నా నియోజకవర్గంలోని కురుగొండల, వోజిని మండలం లో ఇటువంటి ఆదేశాలు రావడం జరిగింది . ప్రస్తుతం హాస్పిటల్స్‌కు వచ్చే రోగులకు మందులు చాలకుంటే అదే మందులతో క్యాంపులు నిర్వహి ంచాలని అంటున్నారు . దీనిపై ఎటువంటి చర్యలు చేపట్టాలని అనుకుంటున్నారు ? మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను . నర్సింహయ్యగారు చెప్పినట్లు ఆయుర్వేదిక్, హోమియో, నేచురోపతి డిస్పెన్సరీలు ప్రాముఖ్యత పొందుతున్నాయనే విషయం అందరికీ తెలిసిందే . ఈ మూడు విభాగాలు ఐ ఎం సి కంట్రోల్ కింద ఉందని అంటున్నారు . నేచురోపతి క్రింద పనిచేసే సిబ్బందిని , డాక్టర్లను కొంతకాలం క్రితం యోగి వేమన అధ్యయన పరిషత్ క్రిందకు తెచ్చిన మాట వాస్తవమా ? దీనిపై జరిగిన అనర్థాలకు గతంలో పేరుగాంచిన హైదరాబాదు నేచురోపతి హాస్పిటల్ ఇబ్బందికి గురి అయిందనే విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ? ప్రభుత్వం అవుట్ పేషెంట్స్ విభాగం మూసివేయడం , డాక్టర్లు నివసించే వసతి లేకపోవడం వలన మధ్యాహ్నం 12 గంటల తరువాత వైద్యం లేకపోవడంతో, దూరప్రాంతాల నుండి వచ్చే రోగులు వైద్య సదుపాయం అందక చాలా ఇబ్బంది పొలవుతున్న మాట యథార్థం కాదా ? ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చి ఉంటే ఈ నేచురోపతి హాస్పిటల్‌ను పునరుద్ధరించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? మంత్రిగారు సమాధానం చెప్పాలి .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : చాలా తక్కువధరతో మందులు ఇచ్చేది ఇండియన్ మెడిసిన్ . దీనిని జాగ్రత్తగా కాపాడుకోకుంటే సైన్స్ చనిపోయే ప్రమాదం ఉంది . నేను రెండు ప్రశ్నలు అడుగుతున్నాను . దీనికి సంబంధించి మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఉంది . దానికి నీటివసతి లేక చాలా ఇబ్బంది ఉంది . దానిని ప్రొటెక్ట్ చేస్తారా ? ప్రభుత్వం ప్రైవేటు కంపెనీల నుండి మందులు కొనుగోలు చేయడానికి టెండర్స్ ఇస్తున్నారా ? అదేవిధంగా సెంట్రల్ గవర్నమెంట్ డిస్పెన్సరీస్, పబ్లిక్ హెల్త్ సెంటర్లు, పిహెచ్‌సిలు, వీటిలో అల్లోపతి డాక్టర్లు లేని చోట్ల ఆయుర్వేదిక్ డాక్టర్లను, ఇండియన్ మెడిసిన్, ఆయుర్వేదిక్, యునాని, హోమియో డాక్టర్లను అపాయింట్ చేసుకోవాలని డెసిషన్ తీసుకున్నారు . దీనికి సెంట్రల్ గవర్నమెంట్ అంగీకరించింది . పార్లమెంటులో రిప్లయి ఇచ్చారు . దీనిని మిగతా రాష్ట్రాలలో అమలుచేస్తున్నారు . ఇక్కడ కూడా అమలుచేస్తారా ? ఆయుర్వేదిక్, హోమియో డాక్టర్లు అల్లోపతి అవసరం అయినప్పుడు వాడిన పరిస్థితిలో వారిపై కేసులు పెడుతున్నారు . గత సమావేశాలలో బడ్జెట్ పాస్ చేసినపుడు ఎక్కడా హె రాస్‌మెంట్ చేయమని మంత్రి జనార్థన రెడ్డిగారు చెబుతున్నారు . వారిపై పోలీసు కేసులు బుక్ చేస్తున్నారు . వీటికి ఒకటే కారణం కనిపిస్తున్నది . ఇక్కడ వున్న మంత్రివర్యులు అల్లోపతికి సంబంధించిన డాక్టరు అయి ఉండడం వలన పక్షపాత ధోరణి కనిపిస్తుంది . కాబట్టి ముఖ్యమంత్రిగారు ఇండియన్ మెడిసిన్ సెపరేట్ చేసి వేరే వారికి ఇస్తే న్యాయం జరుగుతుంది . ఆ రకంగా ఆలోచన చేస్తారా చెప్పండి . పక్షపాత ధోరణి పనికిరాదు . మంత్రిగారు స్పెసిఫిక్‌గా వీళ్లపై కేసులు లేకుండా – గత సమావేశాలలో బిల్ తెచ్చినప్పుడు ఆ విషయం స్పష్టంగా చెప్పారు . దానిని అమలుచేయాలని కోరుతున్నాను .

శ్రీ జి బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలోను, దేశంలోను ఆయుర్వేద, హోమియోపతికి చాలా ప్రాచుర్యం ఉంది . చాలామంది జనం సంప్రదాయ యుతంగా మందులు వాడడానికి ముందుకు వస్తున్నారు . మన రాష్ట్రంలో హోమియోపతి డాక్టర్ల సీట్లకు కూడా డిమాండు పెరిగింది . హోమియోపతి డాక్టర్లు రావడం కోసం , ప్రజల యొక్క ఆశయాలకు అనుగుణంగా సీట్లు పెంచే ఆలోచన ఉందా ? రెండవది మా దగ్గర వున్న ప్రభుత్వం ఆయుర్వేద వైద్యశాలకు రోజుకు 150 మంది పేషెంట్లు వస్తుంటారు . మేము రెగ్యులర్‌గా మానీటర్ చేశాము . అక్కడ డిస్పెన్సరికి కనీసం ఒక రూము కూడా లేదు . వారంతా చెట్లక్రింద ఉంది . దానికి కనీసం ఒక సింగిల్‌రూం కన్‌స్ట్రక్ట్ చేసి ప్రభుత్వ డిస్పెన్సరీకి సరైన వైద్యసౌకర్యం కలిగిస్తారా ? మీరు ఇచ్చే బడ్జెట్ రు 10 వేలలో 50 వేల మందికి సంవత్సరమంతా మందులు ఏ విధంగా ఇవ్వగలుగుతారు అనేది ఆలోచన చేసి దీనికి బడ్జెట్ పెంచి ప్రజలకు మరింత సౌకర్యవంతం చేస్తారా ?

శ్రీ పి లక్ష్మయ్య (జనగాము): మేడమ్ స్పీకర్, గ్రామీణ ప్రాంతాల నుండి హాస్పిటల్స్‌ను మండల కేంద్రానికి, పట్టణప్రాంతాలలోని ఏరియా హాస్పిటల్స్‌ను , ప్రభుత్వ హాస్పిటల్స్‌ను తరలించడానికి ప్రభుత్వ ం ఉత్తర్వులు ఇచ్చిన మాట వాస్తవమా ? ఇది ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను . When the world is going to herbal, our Minister is going to urban and semi urban. This is not good. అందుకే ఈ ఉత్తర్వులు విరమించుకోవాలనీ, గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేదరోగులను ఆదుకోడానికి ప్రభుత్వం ముందుకు రావాలి . అసంపూర్తిగా వున్న ప్రభుత్వ హాస్పిటల్ భవనాలను పూర్తిచేయడానికి ఏ మేరకు ఏ సమయంలో పూర్తిచేస్తారో చెప్పాలని కోరుతున్నాను .

డా కోడెల శివప్రసాద రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు ఆయుర్వేదం పైన, యునాని, హోమియోపతి పైన చాలా శ్రద్ధ చూపించారు . చాలా సంతోషంగా ఉంది . ఎందుకంటే ట్రేడిషనల్‌గా అల్లోపతి వైద్యం ఎంతగా ఉపయోగించుకుంటున్నా, ఇండియన్ మెడిసిన్‌లో వున్న మందులు చాలా మంచి ఉపయోగం గానీ, నమ్మకంగా గానీ ఎక్కువమంది పేషెంట్లను ఎట్రాక్ట్ చేస్తున్నాయి అనే మాట వాస్తవం . నర్సింహయ్య గారిని అప్రిషియేట్ చేస్తున్నాను . వారు చాలా అధ్యయనం చేశారు . వారికి రెండు విషయాలు చెప్పాలి . యూనాని హాస్పిటల్స్ లోగానీ , ఇతర హాస్పిటల్స్‌లో గానీ అక్కడ ఉండే పేషెంట్లకు అక్కడి ఫుడ్

స్టాండర్డ్స్ ప్రకారం ఇస్తారు . పేషెంట్లు సంతృప్తిగానే ఉన్నారు . మందుల తయారీకి ప్రభుత్వరంగ పార్మసీల ద్వారా ఒక ఆయుర్వేద, రెండు యునాని ఫార్మసీల కోసం మూలికావనాలు ఉన్నాయి . వీటి ద్వారా తయారుచేసే మందులు చాలకపోతే టెండరు విధానాల ద్వారా ఆయుర్వేద కంపెనీల నుండి మందులు కొనుగోలు చేసి గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు యిస్తున్నాము. ఆయుర్వేదం, యునాని మందులు కొనుక్కోమని అంటున్నారని చెబుతున్నారు . అలా కాకుండా 68 రకాలు ఆయుర్వేదంలోనూ, 60 రకాలు యునాని లోనూ ఇస్తున్నాము . చాలకపోతే రు 10 వేలు యావరేజ్ పర్ డిస్పెన్సరీ . ఎక్కడయినా తక్కువయితే, ఉపయోగం లేని చోట నుండి డైవర్ట్ చేసి అవసరం అయిన చోటకు పంపడం జరుగుతుంది . మందులకు సంబంధించి రోగులకు ఇబ్బంది లేకుండా చేస్తాము . డాక్టర్స్ వేకెన్సీలకు సంబంధించి కంట్రాక్టు బేసిస్ మీద తీసుకున్నాము . పర్మినెంట్‌గా తీసుకోవలసి ఉంది . ఇందుకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను . వివిధ శాఖలలో రిక్రూట్‌మెంట్ బ్యాన్ ఉన్నప్పటికీ మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో డాక్టర్లు, సాంకేతిక నిపుణులు, నర్సులను బ్యాన్ లేకుండా ఎంత కావాలో అంత తీసుకోవచ్చనే ఆర్డర్లు ఉన్నాయి . కాబట్టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ కంట్రాక్టు బేసిస్ మీద కాకుండా రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌లోనే అమలుచేస్తున్నాము . నేచురోపతి గురించి చెప్పారు . వేమన యోగాధ్యయన పరిషత్ గురించి నేచురోపతి హాస్పిటల్ త్వరలో సమీక్ష చేసి ఇంప్రూవ్ చేస్తామని తెలియజేస్తున్నాను . సోదరి రాజ్యలక్ష్మిగారు క్యాంపుల నిర్వహణ గురించి చెప్పారు . మెడికల్ బడ్జెట్‌లో గానీ, ఎన్‌జివోల ద్వారా గానీ జన్మభూమిలో మందులకు కొరత లేకుండా బడ్జెట్ ఇచ్చి క్యాంపులు కండక్ట్ చేస్తున్నాము . నేచర్‌క్యూర్ హాస్పిటల్లో చిన్న చిన్న లోపాలున్న మాట నిజమే . విషయం నాదృష్టికి వచ్చింది . దీనిపై రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు . దీనిపై త్వరలో ఒక సమావేశం ఏర్పాటుచేసి దానిని సరిచేస్తాము . ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు మందులు కొనుగోలుకు సంబంధించి టెండరు సిస్టం అమలుచేస్తున్నాము . వాటర్ స్కేర్సిటీ అనేది చెప్పారు . అది చాలా చిన్న సమస్య కాబట్టి వెంటనే ఆ ఇబ్బంది లేకుండా చేసి, మందుల తయారీలో మంచి విధానం అనుసరించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

ఉ.9.20

అదే విధంగా ప్రాక్టీసింగ్ డాక్టర్స్ గురించి చెప్పారు. దీనికి సంబంధించి కొన్ని స్పష్టమైన విధానాలు ప్రభుత్వానికి వున్నాయి. ఒక ఫీల్డ్‌లో స్పెషలిస్ట్‌లుగా వున్న డాక్టర్లను మరొక సిస్టమ్‌లో ఎడాప్ట్ చేసుకోవడానికి వీలు లేదు. అలోపతీ కాని, యునానీ కాని, ఆయుర్వేదిక్ కాని, ఎక్కడైనా హెడ్‌క్వార్టర్స్‌లో కాని, పట్టణాలలో కాని, గ్రామాలలో కాని, వేరువేరుగా వుంటే ఒకే చోట, ఒకే రూఫ్ క్రిందకు వీలైనంత వరకూ తీసుకునివచ్చి కాంప్రహెన్సివ్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ యొక్క లాభాలను పొందే విధంగా చర్యలు చేపట్టమని అడుగుతున్నారు. ఎక్కడైతే అలోపతీలో ఖాళీలు వున్నాయో అక్కడ యునానీ కాని, ఆయుర్వేదిక్ కాని, ఉపయోగించడం కరెక్ట్ కాదు. దానికి ప్రభుత్వం ఎగైనెస్ట్ కూడానని నేను చెబుతున్నాను.

అలాగే ఒక డాక్టర్, మెడిసిన్‌లోని రెండు సిస్టమ్స్‌ను ప్రాక్టీస్ చేయడం కూడా మంచి పద్ధతి కాదు. రోగులకు దీనిని మిస్‌యూజ్ చేసే అవకాశం వుంది. రోగులకు ఒక వైద్యం మీద వుండే విశ్వాసం పోతుంది కూడా కాబట్టి ఒక డాక్టర్ ఒక పద్ధతిలో మాత్రమే ప్రాక్టీస్ చేయాలి. అదే విధంగా పొన్నాల లక్ష్మయ్య గారు చెప్పారు, గ్రామాలలో కొన్ని చోట్ల వుండే క్లినిక్స్‌ను, డిస్పెన్సరీలను షిఫ్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎక్కడైతే డిస్పెన్సరీలు, క్లినిక్స్‌ను ప్రజలు ఉపయోగించుకోవడం లేదో ఎక్కడైతే డిస్పెన్సరీలు, క్లినిక్స్ ఉపయోగం లేకుండా వున్నాయో, వాటిని షిఫ్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము.

కాని, ఎక్కడైతే ప్రజలు మాకు అవసరం వుందని భావించి అక్కడ వైద్యం చేయించుకోడానికి ముందుకు వస్తున్నారో, అక్కడ అటువంటి ఆర్డర్స్‌ను క్యాన్సిల్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజీలు కాని, హోమియోపతిక్ మెడికల్ కాలేజీలు కాని పెంచే ప్రతిపాదన వుందా అని అడిగారు, ప్రైవేటు రంగంలో ఒక ఆయుర్‌వేదిక్ మెడికల్ కాలేజ్‌ను, ఒక హోమియో మెడికల్ కాలేజ్‌ను మంజూరు చేయడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారిని నేను ఒక విషయం సూటిగా చెప్పాలని కోరుతున్నాను. ప్రశ్న (సి) కి ఇచ్చిన జవాబులో 'అవునండీ' అన్నారు. రు.10,000 సరిపోవడం లేదు, దానిని కనీసం రు.25,000 లకు పెంచడానికి సిద్ధపడుతున్నారా లేదా ? గండిపేట హెర్బల్ గార్డెన్స్ వున్నాయి. అక్కడకు ఫార్మసీని మార్చడానికి సిద్ధంగా వున్నారా ? మీరు రు.10,000 లతో సంతృప్తి చెందండి అంటే, తుమ్మాకు విస్తరి వేసి పంచభక్ష్య పరమాన్నాలు పంచినట్లుగా వుంది.

శ్రీ ఎం.ధర్మారావు (హన్మకొండ): మంత్రిగారు సమాధానమిస్తూ రాష్ట్రంలో వున్న 554 డిస్పెన్సరీలలో రు.10,000 ఇస్తున్న మాట వాస్తవమా అంటే, వాస్తవమేనని అంగీకరిస్తూ, ఎక్కడెక్కడ అయితే దానిని వాడుకోలేదో, ఆ అమౌంట్‌ను డైవర్ట్ చేస్తామని అన్నారు కాని, ఆ మొత్తం సరిపోనట్లయితే, దానిని పెంచుతామని చెప్పలేదు. రు.10,000 లను ఎన్‌హాన్స్ చేయడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు ? కేంద్ర ప్రభుత్వం 2001-02 సంవత్సరంలో ఫార్మసీ ఇంప్రూవ్‌మెంట్ కోసమని శాంక్షన్ చేస్తే దానిని మీరు ఎంతవరకూ యుటిలైజ్ చేసుకున్నారు. రు.50 లక్షలు శాంక్షన్ చేసినట్లుగా చూపిస్తున్నారు తప్ప, దానిని మీరు వినియోగంలోకి తీసుకొచ్చారా అని అడుగుతున్నాను.

డా. పి.శంకర రావు (షాద్‌నగర్): మంత్రి డా. శివప్రసాదరావు గారు ప్రాక్టీస్ చేసిన డాక్టరు, నేను కూడా ప్రాక్టీస్ చేసిన డాక్టర్‌నే. ఆర్థ్రైటిస్, జాండీస్, ఆస్మా వంటి అనేక క్రానిక్ ఎలర్జిక్ డిసీజెస్‌లో 'రెసిస్టెన్స్' అనే పదము మెడికల్ ప్రాక్టీస్‌లో చాలా కామన్. దీని విషయంలో అలోపతీలో ట్రీట్‌మెంట్ ప్రాపర్‌గా లేదు, స్పెసిఫిక్ ట్రీట్‌మెంట్ లేదని మంత్రిగారి దృష్టికి నేను ప్రత్యేకంగా తీసుకువస్తున్నాను. అటువంటి వాటికి అలోపతి కంటే ఇండియన్ మెడిసిన్ చాలా స క్సెస్‌ఫుల్‌గా వుంటుంది, మేము ప్రాక్టీస్ చేసినపుడు కూడా చూసాము. అది వారికి కూడా తెలుసు. అందుకని, ఇండియన్ మెడిసిన్‌కు సంబంధించిన డిస్పెన్సరీలను పెంచడానికి, నిధులను పెంచడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా అని అడుగుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు : డాక్టర్ శంకరరావు గారు చెప్పినట్లుగా ఆల్టర్‌నేటివ్ మెడిసిన్స్ ఏవైతే వున్నాయో యునానీ కాని, ఆయుర్వేదిక్ కాని, మిగతా సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్స్ దీర్ఘ వ్యాధులకు కాని, కీళ్ల వ్యాధులకు కాని, చర్మ వ్యాధులకు కాని, ఎలర్జీకి కాని చాలా ఉపయోగం, అవి మంచి ఫలితాలను ఇస్తున్న మాట వాస్తవం. ప్రజలయొక్క నమ్మకాన్ని కాని, వస్తున్న సత్‌ఫలితాలను కాని దృష్టిలో పెట్టుకుని, వాటిని పెంచడానికి ప్రయత్నిస్తున్నాము. ఇటీవల కేంద్ర ప్రభుత్వ సెక్రటరీగారిని కలిసాను, వారు చెప్పారు. మూలిక వనాలు పెంచుకోడానికి కాని, ఫార్మసీని ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి కాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెంచుకోడానికి కాని, డబ్బులు ఇస్తామని చెప్పారు, వాటికి తప్పకుండా ప్రతిపాదన పంపిస్తాము.

అదే విధంగా ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రతి ఒక్క మండలంలో, ఏదో ఒక రూపంలో అలోపతీ కాని, యునానీ కాని, ఆయుర్వేదిక్ కాని, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్ ఫెసిలిటీస్‌ను పెంచాలని నిర్ణయం తీసుకున్నాము, అన్ని మండలాలలో ఏదో ఒక సిస్టమ్‌లో వైద్యం లభిస్తుందని మనవి చేస్తూ, రెంటెడ్ బిల్డింగ్స్‌లో వున్న వాటికన్నిటికీ సొంత భవనాలు కట్టడానికి ప్రయత్నాలు చేస్తాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ వారు స్పష్టంగా డిసైడ్ చేసారు. సిక్స్త్ కాన్‌ఫరెన్స్ ఆఫ్ సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లో ఎక్కడైతే వేకెన్సీలు వున్నాయో, అక్కడ ఇండియన్ మెడిసిన్‌కు సంబంధించిన వారిని ఫిలప్ చేయమని నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమా కాదా ? అందులో మీరు పార్టీయా కాదా ? ఆ రకంగా కొన్ని స్టేట్స్ ఫిలప్ చేసిన విషయం వాస్తవమా కాదా ? ఇక్కడ ఎం.బి.బి.ఎస్. డాక్టర్స్ లేనపుడు, దొరకనపుడు, కనీసం వీరితోనైనా ఫిలప్ చేయండి. దానికి ఇబ్బంది ఏముంది ?

శ్రీ నోముల నర్సింహయ్య : నేను డాక్టర్ గారిని సవినయంగా కోరుతున్నాను. రు.25,000 ఇప్పిస్తే, మీకు పోయేది ఏమీ లేదు. మనకు ఎంతో వేస్టేజ్ అవుతోంది. మీరు ఇస్తారా లేదా ?

డా. కోడెల శివప్రసాదరావు : నేను గౌరవ సభ్యులకు ముందరే చెప్పాను. నిధులను రు.10,000 నుంచి రు.15,000 వరకూ పెంచే ప్రతిపాదన వుంది, తప్పకుండా చేస్తాము. ఎక్కడైతే డిమాండ్, వర్క్ ఎక్కువ వుందో, ఎక్కడైతే మందులు ఎక్కువ అవసరం అవుతాయో, రీ-అప్రాప్రియేట్ చేసి డబ్బులు అక్కడకు పంపించడానికి ప్రయత్నం చేస్తాము. నిజంగా అక్కడ ప్రజలకు అవసరం వుండి, వైద్యం మీద మోజు వుంటే, దీని మీద నమ్మకం వుండి ఎక్కువ మంది వస్తూంటే, ప్రభుత్వం తప్పకుండా వారి అవసరాలను తీరుస్తుంది.

ఇంద్రసేనా రెడ్డిగారు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను గురించి చెప్పారు. నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఎక్కడైతే అలోపతీ డాక్టర్ వేకెన్సీలు వున్నాయో, వాటిలో ఇండియన్ మెడిసిన్ డాక్టర్స్‌ను అపాయింట్ చేసే ప్రసక్తే లేదు. This is the policy of our State Government.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి : రాజమండ్రి హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో 25 సీట్లు వున్నాయి. అక్కడ ఆ కోర్స్‌కు డిమాండ్ ఎక్కువగా వుంది. అక్కడ 50 సీట్లకు పెంచమని ఎప్పటినుంచో అడుగుతున్నా వాటిని పెండింగ్‌లో పెడుతున్నారు. అటువంటి డిమాండ్ వున్న చోట్ల, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వున్న చోట్ల సీట్లను పెంచడానికి చర్యలు తీసుకుంటారా ?

డా. కోడెల శివప్రసాదరావు : ఇప్పటికే వున్న కాలేజీలలో డిమాండ్ ఎక్కువగా వుంటే, for the enhancement of seats, we will try. There is no problem.

## గంగవరం, పలమనేరు మండలాలలో త్రాగునీటి సమస్య

ప్రశ్న నెం. 54(5208 యు)

డా. ఎం.తిప్పేస్వామి (పలమనేరు)- గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటిశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) కౌండిన్య నది నుండి చిత్తూరుకు నీటిని మళ్లించడం కోసం పుంగనూరు నియోజక వర్గంలోని కోగిలేరు వద్ద ఒక డ్యామ్ ను నిర్మించినందువలన పలమనేరు నియోజక వర్గంలోని గం గవరం, పలమనేరు మండలాలు త్రాగునీటి సమస్య, సాగునీరు కోసం నీటి కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) భవిష్యత్తులో సదరు మండలాలు ఎడారి ప్రాంతాలుగా మారుతాయన్న మాట కూడా వాస్తవమేనా ?

(ఇ) అయితే ఆ విషయంపై తీసుకున్న చర్య ఏమిటి ?

**చిన్న తరహా సాగునీరు, భూగర్భ జలాల శాఖ మంత్రి (శ్రీ కె.ఇ.ప్రభాకర్)**

(అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. ఎం.తిప్పేస్వామి : మేడమ్ స్పీకర్, మంత్రిగారిని ముఖ్యంగా 3 ప్రశ్నలు వేస్తే, ఆ మూడింటికీ 'లేద'ని సమాధానమిచ్చారు. మొదటి ప్రశ్న, గంగవరం, పలమనేరు మండలాలలో, కౌండిన్య నది మీద డ్యామ్ కట్టడం వల్ల తీవ్రమైన సాగునీటి సమస్య, త్రాగునీటి సమస్య వచ్చిందా అంటే మంత్రిగారు 'కాద'ని సమాధానం చెప్పారు. పలమనేరు మండలంలో 357 డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్, గంగవరం మండలంలో 319 డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్, మొత్తం 676 స్కీమ్స్ వున్నాయి. సగానికి సగం పైన బోర్లలో నీరు రావడం తగ్గిపోయింది. ఇప్పటికే పలమనేరు టౌన్‌లో వారానికి ఒకసారి నీరు సరఫరా చేయడం జరుగుతోంది. 10 టాంకర్స్‌ను పెట్టి నీటి సరఫరా చేస్తున్నారు. దయచేసి మంత్రిగారిని దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టమని కోరుతున్నాను.
ఉ.9.30

రెండవది, కౌండిన్యా నది కర్నాటక రాష్ట్రంలో పుట్టి పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాలో ప్రవహించి, తమ్మోర వరకు పోతుంది. పుంగనూరు నియోజకవర్గంలో 25 కి.మీ. ప్రవహిస్తుంది. కోగిలేరు వద్ద మీరు డ్యామ్‌ని నిర్మించి చిత్తూరు జిల్లాకి త్రాగు నీరు ఇవ్వాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాకి త్రాగునీటిని అందిస్తే మాకు అభ్యంతరం లేదు. కానీ, ఈ డ్యామ్ వల్ల క్రింది ప్రాంతాలైన పలమనేరు, గం గవరం మండలాలు ఎడారిగా మారే ప్రమాదం ఉంది. ఈ నదిని ఆధారంగా చేసుకొని పలమనేరు, గంగవరంలో 9338వ్యవసాయ బోర్లు ఉన్నాయి. ఈ బోర్లు ఎండిపోయే ప్రమాదం వుంది. ఈ నది క్రింద 12 చెక్ డ్యామ్స్ కడుతున్నారు. అవి కాకుండా నదిపై ఇంకా 20 చెక్‌డ్యామ్స్ కట్టి మండలాలను కాపాడాలని కోరుతున్నాను.

హంద్రి, నీవ ఎన్.హెచ్.ఎస్. వారు సర్వే చేశారు. కోగిలేరు వద్ద కాకుండా ముసిలి మడుగు వద్ద కడితే చిత్తూరుకి వాటర్ వెళుతుంది. దీని వల్ల పలమనేరు, గంగవరం కూడా సేవు అవుతాయని రిపోర్టు ఇచ్చారు. అలాగే ముసలిమడగు వద్ద చెక్‌డ్యామ్స్ కట్టి పలమనేరుని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, గత సంవత్సరం చిత్తూరు పట్టణ ంలో త్రాగునీటి ఎద్దడి ఎక్కువగా ఏర్పడినందున, వారి దాహార్తిని తీర్చడానికి, కోగిలేరు వద్ద ఒక డ్యామ్ కట్టేలని ప్రభుత్వం నిర్ణయించింది. కౌండిన్య నదిపై ఆనకట్ట కాట్టల్సిన అవసరం ఏర్పడింది. కౌండిన్యా నది 12,13,14,18 సబ్ బేసిన్‌లోకి వస్తుంది. ఇక్కడ 70 శాతం నీరు పరిగణలోకి తీసుకొంటే, 315 మిలియన్ ల ఘనపుటడుగుల నీరు అక్కడ లభ్యం అవుతుందని తేలింది. మొత్తం నీటిలో 30శాతం, అంటే 94.64 మిలియన్‌ల ఘనపుటడుగులని కొయ్యేవంక వాగులోకి మళ్లించి, అక్కడ నుండి గొడ్డు వంకలో కలిపి కాల్వకుంట బ్యారేజీలోకి మార్చి, అక్కడ నుండి చిత్తూరు పట్టణానికి లిఫ్ట్ ద్వారా నీరివ్వాలన్న ఆలోచన చేస్తున్నాము. కేవలం 30శాతం నీటిని మాత్రమే వినియోగించుకొంటున్నాము. అయితే, దిగువ ప్రాంతాలను కూడా లెఖ్ఖలోకి తీసుకోవడం జరుగుతోంది. ఆ దిగువ ప్రాంతములో 220 ఘనపుటడుగులు వస్తుంది. మొత్తం కలిపి అక్కడ లభ్యమయ్యే నీరు 622 ఘనపుటడుగులు ప్రవహించడానికి అవకాశం ఉంది. ఈ సంవత్సరం డ్రై స్పెల్ ఉండడం వల్ల అనుకొన్న విధంగా నీరు నదుల్లోకి రాకపోవడం వల్ల ఈ భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండేందుకు మూడు చెక్ డ్యామ్స్‌ని నిర్మించడం జరిగింది. మరో 12 చెక్ డ్యామ్స్ నిర్మించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా అని సభ్యులు అడిగారు. అన్ని చర్యలు తీసుకొంటాము. వీలైనన్ని చెక్ డ్యామ్స్‌ని ఆ గంగవరం క్యాటగిరి 2 క్రింద వస్తుంది, కాబట్టి అక్కడ భూ గర్భ జలాలు పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

## పాఠశాలలలో పీరియడ్లను ఏడు నుండి ఎనిమిదికి పెంచుట

ప్రశ్న నెం.55(5308)

సర్వ శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), గద్దె బాబూరావు(చీపురుపల్లి), రమేష్ రాథోడ్(ఖనాపూర్) – గౌరవనయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రిది సమాచారం తెలియజేస్తారా ః

(అ) ఈ విద్యా సంవత్సరం 2002–03 నుండి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రస్తుతమున్న ఏడు పిరియడ్లకు అదనంగా ఎనిమిదవ పిరియడును ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమేనా?

(ఆ) ఉన్నత పాఠశాలలో ప్రతి నిత్యం 5 గంటల 30నిమిషాల మొత్తం కాలాన్ని ఖచ్చితంగా అమలు పరచాలని ప్రభుత్వం ఉద్ధేశిస్తున్న మాట కూడా వాస్తవమేనా ?

(ఇ) అయితే, గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలలో కూడా ఈ పద్ధతిని ప్రవేశ పెడతారా?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు )**

(అ) అవునండి.

(ఆ ) అవునండి.

(ఇ ) రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, ఏ యాజమాన్యం క్రింద వున్నప్పటికి స్కూలు షెడ్యూలు, టైమ్ టేబుల్ ఒకే మాదిరిగా వున్నాయి.

శ్రీ గద్దె బాబూరావు :– అధ్యక్షా, ఈ విద్యా సంవత్సరం నుండి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రస్తుతమున్న ఏడు పిరియడ్లకు అదనంగా ఎనిమిదవ పిరియడును ప్రవేశ పెట్టారు. ప్రవేశపెడితే, ఎందుకు ఇప్పటి వరకు అమలు చేయలేదు. ఈ 8వ పిరియడ్ లో స్పోర్ట్ అండ్ గేమ్స్ పిరియడ్గా అమలు చేసే ఉద్ధేశ్యం ప్రభుత్వానికి ఉందా ? ఈ సిస్టమ్ని ప్రభుత్వ పాఠశాలలతోబాటు ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా అదే సమయం అమలు చేస్తారా?

7 మరియు 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరౌతున్న దృష్ట్యా, వీరికి స్పెషల్ క్లాసెస్ని ఈ 8వ పిరియడ్లో పెట్టే అవకాశం ఉందా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :– అధ్యక్షా, విద్యారంగంలో పాఠ్యాంశాలు, బోదనేతర అంశాలకు సంబంధించి, సమయాన్ని సద్వినియోగం చేసుకొనే విధానం విషయమై సమగ్రంగా పరిశీలించి, సూచనలను చేయడానికి గాను 1978 – 79వ సంవత్సరాల్లో **'ఈశ్వరీ బాయి పటేల్ ' కమీషన్**ని ఏర్పాటు చేయడం జరిగింది. వారు చేసిన సూచనలను ఆధారంగా చేసుకొని మన రాష్ట్రంలో పాఠ్యాంశాలలో మార్పులు చేర్పులు పూర్తి చేసి, నూతన సిలబస్ 1979 –80 నుండి ప్రవేశపెట్టడం జరిగింది. ఈ మార్పు ఒకటవ తరగతి నుండి అమలు చేసి 1984–85 కల్లా పదవ తరగతి స్థాయి వరకు పూర్తి చేయడం జరిగింది.

ఈ విధానం గతంలో ఉన్నప్పటికి, 8 పిరియడ్స్ అన్నీ, యూనిఫామ్గా అన్ని చోట్ల జరగడం లేదు. కాబట్టి ఈ సంవత్సరం నుండి ఖచ్చితంగా అమలు చేయాలని, అలా అమలు చేసే సందర్భంలో గౌరవ సభ్యులు చెప్పినట్లు బోధనాంశాలు, భోధనేతర అంశాలు, లలితకళలు, ఆటలు, వైజ్ఞానికి అంశాలు, పరిశోధనలు, పిల్లల సమగ్రాభివృద్ధికి తోడ్పడే విధంగా వ్యక్తిత్వ వికాశం వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ఎక్కడైనా ఏ విద్యార్థి అయినా, కొన్ని సబ్జెక్టుల్లో వీక్గా ఉంటే, వారికి

అదనముగా ఉన్న క్లాస్‌లు, ఈ గ్యాప్ పిరియడ్‌లో తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఒకే పిరియడ్‌లో వచ్చేట్లు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

## తాండూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయం స్థాయిని పెంచుట

ప్రశ్న నెం. 56( 5206 –ఓ. )

డా.పి. మహేందర్‌రెడ్డి (తాండూరు)– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) తాండూరు పట్టణంలోగల జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని అప్‌గ్రేడ్ చేయడానికి, అట్టి గ్రంథాలయానికి భవన నిర్మాణాన్ని చేపట్టడానికి ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?

(ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది ?

**శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :**

(అ) తాండూరులోని బ్రాంచి గ్రంథాలయం గ్రేడు2 కేటగిరిలో ఉన్న గ్రంథాలయం, తాండూరులోగల బ్రాంచి గ్రంథాలయాన్ని గ్రేడు 2 క్యాటగిరి నుండి గ్రేడు 1 క్యాటగిరికి అప్‌గ్రేడు చేయడానికి ఎట్టి ప్రతిపాదనలు లేవు. బ్రాంచి గ్రంథాలయం 2000 చదరపు అడుగుల కార్పెటు ఏరియాతో స్వంత భవనాన్ని కలిగి వుంది. ఈ గ్రంథాలయం మరమ్మత్తుల కోసం మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది. అవి పూర్తయ్యే దశలో ఉన్నాయి.

(ఆ) మరమ్మత్తు పనులను త్వరలో పూర్తిచేయడమవుతుంది.

డా. పి.మహేందర్‌రెడ్డి :– అధ్యక్షా, తాండూరు టౌన్‌లో గ్రంథాలయం చాలా చిన్నదిగా ఉంది. ఈ భవనాన్ని 1955వ సంవత్సరంలో అప్పటి వి.సి. గారు ప్రారంభించడం జరిగింది. ఇప్పటి వరకు అదే పరిస్థితి ఉంది. భవనంతోబాటు గ్రంథాలయాన్ని గ్రేడ్ 1గా పెంచాలన్సిన అవసరం ఉంది. అక్కడ ఫర్నీచరు లేదు, సిబ్బంది లేరు. బ్యాన్ ఉన్నందున పర్మిషన్ ఇప్పించాలని కోరుతున్నాను.

మండలాల్లో గ్రంథాలయ భవనాన్ని కట్టడం జరుగుతోంది. అక్కడ కూడా సిబ్బంది లేరు. ఫర్నిచరు కొనుగోలు చేయడానికి జిల్లాలో దీనికి సంబంధించిన డబ్బు ఉంది. కాబట్టి పర్మిషన్ ఇప్పించాలని కోరుతున్నాను.
ఉ. 9.40

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు :– అధ్యక్షా, గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ 1 కు మార్చాలన్న ప్రతిపాదన గురించి గౌరవ సభ్యులు అడిగారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ఆ విధంగా గ్రేడ్ మార్పులకు అవకాశం లేదని తెలియజేస్తున్నాను. ఏదిఏమైనప్పటికీ తాండూరులో ఉన్నటువంటి భవనాలును పెంచడానికి, అక్కడ ఫర్నిచరును, స్టాఫ్‌ను పెంచవలసిందిగా వారు కోరారు. అలాగే ప్రతిపాదనలు వస్తే, వాటిని సాధ్యమైనంతవరకు పరిశీలించడం జరుగుతుందని , మండలాలలో ఉన్నటువంటి వాటికి సంబంధించి ప్రతిపాదనలు వస్తే తప్పకుండా పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో అక్రమ కల్లు అమ్మకాలు

ప్రశ్న నెం . 57 (5477)

సర్వశ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు),ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఎస్.ఉదయభాను(జగ్గయ్యపేట), కె.వెంకటరెడ్డి(నల్గొండ), జి.చిన్నారెడ్డి(వనపర్తి), కె.ప్రభాకర్ రెడ్డి (తంబళ్లపల్లి), కె.లక్ష్మణ్ – గౌరవనీయులైన మద్య నిషేధ, అబ్కారీ శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో పెద్ద ఎత్తున అక్రమ కల్లు వ్యాపారం జరుగుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?
ఆ) అయితే, అక్రమ కల్లు వ్యాపారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**మద్య నిషేధ, అబ్కారీ శాఖా మంత్రి ( శ్రీ .టి. సీతారాం ) :-**

అ) అవునండీ.
ఆ)కల్తీ కల్లు సమస్యను అరికట్టడానికి క్రమం తప్పకుండా దాడులను నిర్వహించడం జరుగుతున్నది. ప్రజా అవగాహన ప్రచారాన్ని కూడా చేపట్టడమైంది.

కల్తీ కల్లు అమ్మకంలో ప్రమేయమున్న కల్లు సహకార సంఘాల సభ్యులను తొలగించడం జరుగుతున్నది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :- అమ్మా నమస్కారం . అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. త్రాగడం అన్నది ఒక పెద్ద రాక్షసి. దీనికి మూడు పిల్లకాయలున్నాయి. అవి కల్లు, సారా, బ్రాందీ. ఇవన్నీ కూడా అబ్కారీ క్రింద జరుగుతున్నాయి. ఐతే మొత్తానికి మంత్రి గారిని అభినందించక తప్పదు. ఎందుకంటే ఆయన ఇక్కడ కల్తీ జరుగుతోందని ఒప్పుకున్నారు. ఒక లారీ కల్లును వారు కల్తీ చేయడం ద్వారా మూడు లారీల కల్లుగా తయారు చేస్తున్నారు. దీనిని క్లోరైల్హైడ్రైట్ మిథైల్తో కల్తీ చేయడం జరుగుతోంది. ఈ కల్తీ కల్లును త్రాగడం ద్వారా కళ్లు దెబ్బతినడం వంటి జబ్బులు వస్తున్నాయి. ముఖ్యంగా మెదక్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలు ఉన్నాయి. దీనిలో మహబూబ్నగర్ జిల్లా అతి పెద్దది. అక్కడ యథేచ్ఛగా కల్తీలు జరుగుతున్నాయి. ఒక లీట రు కల్లు తయారు చేయడానికి రూ. 1.50 అవుతుంది. దానిని రూ. 30 కి అమ్ముతున్నారు. రోజుకు 10 వేల లీటర్స్ తయారు చేస్తున్నారు. ఎంతమంది, ఎన్ని లక్షల లీటర్స్ తయారు చేస్తున్నారో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను. ఇలాంటి వారు రాష్ట్ర వ్యాప్తంగా వున్నారు. ఎంతమంది ఉన్నారు? ముఖ్యంగా మహబూబ్నగర్ జిల్లాలో ఖిలా ఘనపూర్లో , అది సభ్యులు జి. చిన్నారెడ్డి గారి నియోజక వర్గంలో, కల్తీకల్లు త్రాగి 6 గురు చనిపోవడం 50 మంది హాస్పటలైజ్ కావడం జరిగింది. దీనికి బాధ్యులు ఎవరు? అదే విధంగా రాష్ట్రంలో ఈ విధంగా ఎంతమంది చనిపోయారు? ప్రభుత్వం వీరికి నష్టపరిహారం ఇచ్చిందా? ఎంత మందికి ఇవ్వడం జరిగింది? అదే విధంగా నిజామాబాద్, రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో ఈ క్లోరైల్ హైడ్రైట్, డైజీపామ్ ఒకటి ఈ మాండ్రిన్ మాత్రలు దిగుమతి చేసుకుంటోంది. ఇవి ఎక్కడి నుంచి దిగుమతి అవుతున్నాయో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

రాష్ట్రంలో మొత్తం తాటి చెట్ల సంఖ్య ఎంత ? ఇప్పటి దాకా కల్లు దిగుమతి చేసే చెట్ల సంఖ్య ఎంత? వీటిని పెంచుకునే అవసరం ఉంటే, ఆ కార్యక్రమాన్ని ఏమైనా చేపడుతున్నారా? లిక్కర్ గురించి ఆలోచించినట్లైతే కర్ణాటక నుంచి ఎక్సైజ్ డ్యూ టీ అన్నది లేకుండా లారీల కొలది లిక్కర్ 24 గంటలలో ఇక్కడికి తెచ్చుకోవడం జరుగుతోంది. కావాలంటే మనం చూసినట్లైతే కడప చిత్తూరు, నెల్లూరు ప్రాంతాలలో ఈ విధంగా లిక్కర్ లారీల కొలది దిగుమతి అవుతున్నట్లు గమనించవచ్చు.

లిక్కర్, విస్కీ, బ్రాందీలు వస్తున్నాయి. రెక్టిఫైడ్ స్పిరిట్స్ ఒరిస్సా నుంచి దిగుమతి అవుతున్నది. దానిలో ఫ్లేవర్స్ కలిపి రకరకాల బ్రాండ్స్‌ను అమ్ముతున్నారు. అంతేగాకుండా నాటుసారాను చీప్ లిక్కర్‌గా మార్చి కూడా అమ్ముతున్నారు.

మా నెల్లూరు జిల్లా వెలుగొండ అడవలలో నాటుసారా దాదాపు ఒక్కొక్కరు 1000 లీటర్స్‌ను తయారు చేస్తున్నారు. మామూలుగా సైదాపురం, బాలయ్యపల్లిలో నూ, ఆ చుట్టు ప్రక్కల రెండు మండలాలలో దీనిని అమ్ముతున్నారు. బెల్లం , తుమ్మ చెక్కలతో మాత్రమే దీనిని తయారు చేస్తున్నారు. దీనిని తయారు చేయడానికి వారం రోజులు పడుతుంది . తక్కువ సమయంలో అంటే రెండు రోజులు మూడు రోజులలో తయారు చేయడం కూడా చేస్తున్నారు. అందుకోసం ఎండ్రిన్‌ను కలుపుతున్నారు. ఇలాంటి చోట్ల ఎక్సైజ్ శాఖ వారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

తర్వాత కొత్తగా ఒక సర్క్యులర్ వచ్చింది. ఎక్సైజ్ కమిషనర్ వద్ద నుంచి మొత్తం అన్ని స్టేషన్స్‌కు ఆ సర్క్యులర్ వచ్చింది. అందుల మా వాళ్లకు లంచాలు ఇవ్వవద్దు అని ఉంది. అన్ని బ్రాందీ, విస్కీ షాపులకూ సర్క్యులర్‌ను పంపిస్తున్నారు. మాకు మీరు లంచం ఇవ్వవద్దని ఎవరండీ అనేది? బ్రతిమాలుకుని లంచాలు ఇచ్చేది ఎవరండీ? ఇది ఎక్కడైనా ఉందా? ఎవరి బరువు ఎంత అన్నది మీకు, మాకు , జనం అందరికీ తెలుసు. అదే విధంగా లైసెన్స్ రెన్యూవల్స్ సీజ్ చేసుకొనడం సంగతి మనకు తెలుసు.

శ్రీ టి. సీతారాం :- ప్రశ్నా పత్రం పంపించినట్లైతే నేను వారికి జవాబు రాసి పంపిస్తాను. వారు చెప్పేది హనుమంతుని తోకంత ప్రశ్నగా ఉంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :- లైసెన్స్ చెక్‌లో ఎంతమంది పేర్లు ఉన్నాయి. కమీషనర్‌గారు ఇచ్చిన సర్క్యులర్‌లో మా వాళ్లకు లంచాలు ఇవ్వవద్దని ఉంది. ఎక్కడైనా ఆఫీసర్లు రాస్తే అది ఎంత బాగుంటుంది? అందువల్ల నేను చెబుతున్నాను. ఈ లైసెన్సుల చెక్ మామూలు. జిల్లా స్క్వాడ్‌కు ఎన్ఫోర్స్‌మెంట్ ఎవరెవరికి ఎంత అన్నది చెప్పండి అదే విధంగా ఎస్.జి.ఓ ఆఫీసరు చేసిన ఇన్స్‌పెక్షన్ ఎంత? ఇవన్నీ తీసుకోకుండా వెళ్లి చూస్తే మొత్తం ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌ను ఒకసారి విదిలిస్తే మన రాష్ట్ర బడ్జెటే కాదు మొత్తం ప్రపంచ బ్యాంకు అప్పులన్నీ తీరిపోతాయి. అందువలన మంత్రి గారిని అంతో ఇంతో విదిలించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నను.

శ్రీ టి.సీతారాం :- అధ్యక్షా, ఈ కల్తీ కల్లు తయారుచేయడం జరుగుతోందన్నది వాస్తవం . ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఐతే ఈ విషయంలో ఒక క్రమ పద్ధతిలో రైడింగ్స్‌ను తీవ్రతరం చేశాము. ప్రభుత్వం కఠిన వైఖరితో వ్యవహరిస్తున్నది. మేము ఈ కేసులు అన్నవి చాలా పెద్ద సంఖ్యలో పెట్టడం జరిగింది. 1999 సంవత్సరంలో రైడ్ చేసి 42 కేసులు బుక్ చేశాము. 2000-01 సంవత్సరంలో 447 కేసులు, 2001-02 సంవత్సరంలో 1,275 కేసులు, 2002-03 సంవత్సరంలో ఈ రోజు వరకు 1,078 కేసులు బుక్ చేయడం జరిగింది. అలాగే అరెస్టు కాబడిన వారు 2000-01 సంవత్సరంలో 348, 2001-02 సంవత్సరంలో 461 కేసులు, 2002-03 సంవత్సరంలో 588 కేసులు ఇందులో లైసెన్స్‌లు కూడా రద్దు చేశాము. 1999 వ సంవత్సరంలో 48 లైసెన్సులు రద్దు చేశాము. 2001-02 సంవత్సరంలో 717 లైసెన్సులు, 2002-03 సంవత్సరంలో 371 లైసెన్సులు రద్దు చేశాము. ఇవి సస్పెండ్ అయిన లైసెన్సులు. మొత్తం మీద సస్పెండు అయినవి . రద్దు అయినవి 1999 సంవత్సరంలో 6, 2000-01 సంవత్సరంలో 418, 2001-02 సంవత్సరంలో 133. ఈ విధంగా మళ్లీ వీటిపై సమగ్ర విచారణ చేసిన తర్వాత వాస్తవాలను తెలుసుకుని పూర్తిగా రద్దు చేశాము. రాష్ట్రంలో పి.డి.చట్ట కింద మొట్టమొదటి సారిగా 11 మంది మీద కేసులు పెట్టి అరెస్టు చేశాము. కల్తీకల్లు విక్రయం జరుగుతున్న ప్రాంతాలకు సంబంధించి స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ మీద , అందుకు సంబంధించిన అధికారుల మీద మేము చర్య తీసుకుంటున్నాము.

ఉ.9.50

దానికి సంబంధించి అసిస్టెంటు ఎక్సైజ్ సూపరింటెండెంటు, ఎక్సైజ్ ఇనస్పెక్టర్ మీద చర్యలు తీసుకున్నాము. ఎక్సైజ్ సబ్ ఇనస్పెక్టర్‌ను సెస్పెండు చేయడం జరిగింది. ఈ కల్తీ కల్లు నిరోధానికి నాటికలు ప్రదర్శించడం, పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ ఇవి అన్ని కూడా ఐ అండ్ పిఆర్ డిపార్టుమెంటు, ఎక్సైజ్ డిపార్టుమెంటును కోఆర్డినేటు చేసుకొని ఈ కార్యక్రమాన్ని పీపుల్ ఎవేర్‌నెస్ క్యాంప్సు కూడా మేము కండక్టు చేస్తున్నాము. గడిచినటువంటి సంవత్సరంలో కన్‌విక్షన్ అయిన కేసులు మీద మా లీగల్ ఆఫీసర్సు ఎప్పటికప్పుడు ఇంట్రాక్టు అవడం జరగుతోంది. ఇంతవరకు మెదక్ జిల్లాలో 7గురు ముద్దాయిలకు ఒక సంవత్సరం జైలు శిక్ష, 10 వేల రూపాయలు జరిమానా విధించారు. మహాబూబ్‌నగర్ జిల్లాలో 6గురు ముద్దాయిలకు ఒక సంవత్సరం జైలు శిక్ష, 10 వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ రాష్ట్రంలో 66 లక్షల టాడీ ట్రీస్ ఉన్నాయి. ఈ నాడు 1.5 లక్షల యావరేజి ప్రొడక్షన్ జరుగుతోంది. నియర్లీ కోటీ లీటర్సు ఆఫ్ టాడీ ప్రొడ్యూస్ ఒవర్ ఆల్ చేస్తున్నాము. ఖిలాఘణపూర్‌లో కల్తీ కల్లు త్రాగి 6 గురు చనిపోయారు. ప్రభుత్వం తక్షణమే ఇంటర్‌వీన్ అయి చర్యలు తీసుకోవడంవల్ల ఆగిపోయింది. ఒక సామాజిక దురాచారంగా వుంది. నేను కూడా అక్కడకు వెళ్లడం జరిగింది. కమీషనర్‌గారు, జిల్లా మంత్రివర్యులు మా ప్రజా ప్రతినిధులు, అన్నీ పార్టీలకు సంబంధించిన వాళ్లు వెళ్లారు. అక్కడ చూస్తే చాలా దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి. మహిళల లైఫ్ స్పాన్ బిలో పావర్టీ లైన్ ఉన్నటువంటి వాళ్లను సర్వే జరిపిస్తే మా సమాచారం చాలా అలార్మింగ్‌గా 35 నుంచి 45 సంవత్సరాలు ఉన్నది. మహిళలు ఈ కల్తీ కల్లు త్రాగి చని పోతున్నారు. దానిని కూడా సమగ్రమైన సర్వే జరిపించి రాబోయే సెషన్‌లో కాని దానికి ముందు కాని సభకు సమర్పించడం జరుగుతుంది. ఇది చాలా సీరియస్ ఇష్యూ, ఎదో ఆషామాషిగా తీసుకోవలసిన సమస్య కాదు. కల్తీకల్లులో కొంతమంది మాఫియోస్, లేక కాంట్రాక్టర్లు కాకుండా ప్రజల ధన, మాన, ప్రాణాలు పరిరక్షించవలసిన బాధ్యత ప్రాధమిక కర్తవ్యంగా ఏ ప్రభుత్వానికైన ఉంటుంది. పేద వాళ్లు ఈకల్తీ కల్లు త్రాగి చనిపోతున్నారు. వాళ్ల ప్రాణాలు రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. వాస్తవంగా కఠినమైన చర్యలు తీసుకుంటాము. మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా కొన్ని వృత్తులు వాళ్ల కులాలే. వాళ్ల వృత్తినే దెబ్బ తీసున్నామన్నటువంటిది ఒక యాంగల్ వచ్చింది. వాళ్లతో చర్చించడం జరిగింది, వాళ్ల వాదనలు విన్నాము. విన్న తరువాత కొంతవరకు పూర్తిగా లైసెన్సు రద్దు చేసి దానికి ఎక్కడో ఒక దగ్గర మాకు ఒక అవకాశం ఇవ్వకపోతే మాత్రం వృత్తి దెబ్బ తింటుంది. చెట్టు ఎక్కి కల్లు గీసుకొనేటటువంటి స్వచ్ఛమైన కల్లు అమ్ముకొని గీత కార్మికుల వినతి పత్రం పరిశీలించిన తరువాత చెట్టు ఎక్కి కల్లు గీసిన వాళ్లనే ఐడింటిఫై చేశాము. రద్దు చేయబడిన సంఘం స్థానంలో మళ్లీ కొత్త సంఘాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు అన్ని తీసుకుంటూన్నాము. ఖిలాఘణాపూర్ అధికారుల మీద చర్య తీసుకోవడం జరిగింది. అక్కడ వాళ్లు ఔట్‌పోస్టు కావాలన్నారు, ఔట్‌పోస్టు శాంక్షన్ చేయడం జరిగింది. మెడికల్ క్యాంపు కంటిన్యూస్‌గా కావాలని అన్నారు. మెడికల్ క్యాంప్సు కూడా కాలవసినటువంటి అరేంజిమెంట్సు కూడా చేశాము. ఈ విషయంలో సభ్యుల ఆందోళనతో ప్రభుత్వ కూడా ఏకీభవిస్తుంది. ఐ.డి. విషయం వాళ్లు ప్రస్తావించడం జరిగింది. నాటుసారాకు కాలవసినటువంటి మూలాలను డిఫరెంటు యాంగిల్సులో దానిని డీల్ చేసి క్రైమ్ కంట్రోల్ చేద్దామని కాస్త కఠినంగా వ్యవహరించే పాటికి ఫార్మర్సు యాంగిల్ ఒకటి రావడం జరిగింది. మేము ఇవాళ ఫార్మర్స్ దగ్గర నుంచి మార్కెటింగ్ దగ్గర కాని లేదా మార్కెట్‌లో ఆపు చేసి ఉత్పత్తి జరిగేటటువంటి ఐ.డి. సెంటర్సులో రెయిడ్సు పెంచాలని, అలాగే సేల్సు లెట్‌జాట్‌రెట్స్ మీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఒక వ్యూహంతో వెళుతుంది. దీంట్లో ఎలాంటి సెంకడ్ థాట్ ప్రభుత్వానికి లేదు. మేము కఠినంగా ఉన్నాము. ఈ సభలో ఉన్నటువంటి రాజకీయ, పార్టీల ప్రతినిధులు అందరు కూడా ప్రభుత్వానికి సహకరించండి. వాస్తవంగా దీనిని మనందరం అరికట్టాలని అనుకొంటే పెద్ద సమస్య కాదు. దీనిని ఒక మంచి ట్రెండ్‌తో కమిట్‌మెంటుతో మీరు అందరు ముందుకు వస్తే కల్తీ కల్లుఅరికట్టడంలో ఏమి సమస్య కాదు. దీనికి అందరు సహకరించాలి. శాసన సభలో ఒక స్టాండ్ తరువాత బయట ఇంకొక స్టాండ్ అయితే ప్రభుత్వానికి ఇబ్బందికరమైన సమస్యలు ఉన్నాయి. The Government is having stringent attitude. We are not going back to curb down the illicit liquor in the State. అందరు కలసి రావాలనిచెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, 6 కోట్ల ప్రజల ఆరోగ్య సమస్య. దీని మీద మంత్రిగారు అందరు కలసి వస్తే ఇది పెద్ద సమస్య కాదు అన్నారు. దీంట్లో ముఖ్యంగా కాంగ్రేస్ పార్టీ ముందు ఉంటుంది. సారాయిని బ్యాన్ చేసింది కూడా కాంగ్రేస్ పార్టీయేను. ఖిలాఘన్‌పూర్‌లో జరిగిన సంఘటన మీద 9 మందిని అరెస్టు చేస్తే ఒక అతన్ని పి.డి. యాక్టు క్రింద నుంచి తొలగించారు. ఎందుకు తొలగించారు? శ్రీ దేవందర్‌గౌడ్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఆ దుర్మార్గులను, ఆ రాక్షసులను అరెస్టు చేయించారు. ఒక్కరిని మాత్రమే మీరు వదిలి వేశారు. ఆ పెద్దాయన పేరు మీకు తెలియదా? ఆయన పేరు బాలరాజుగౌడ్‌గారు, మహానుభావుడు అండీ, వారికి పెద్ద పెద్ద నాయకులతో సంబంధం వుంది, మంత్రులతో సంబందంవుంది. ఆయనను వదిలివేశారు.

శ్రీ టి.సీతారామ్:అధ్యక్షా, ఇప్పుడు వారి చెప్పినటువంటి దానిని నేను వెళ్లిన వెంటనే పరిశీలిస్తాను, చర్య తీసుకుంటాను. వెలుగొండ ఫారెస్టులో ఇలిసిట్ డిస్టిలేషన్ జరుగుతుందని అన్నారు.

(అంతరాయం)

మీరు చెప్పారు, దాని మీద తప్పనిసరిగా విచారణ జరిపిస్తాను. దాని మీద చర్య తీసుకుంటాను. సొసైటీస్‌కి జిల్లా కలెక్టరు ద్వారా సైట్సు కూడా యాలకేట్ చేయిస్తాను. హైబ్రీడ్ సీడ్సు కూడా తెప్పించి ఇస్తున్నాము. వాళ్లకు అన్ని విధాల వెల్ఫేర్ యాక్టివిటిస్ కూడా చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పినటువంటి దాని మీద చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## గుంటూరు జిల్లాలో కాంట్రాక్టు వ్యవసాయాన్ని ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం .58(5644)

సర్వశ్రీ గద్దె బాబురావు, దేవినేని ఉమామహేశ్వరరావు, రమేష్ రాథోడ్ – గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా గుంటూరు జిల్లాలో కాంట్రాక్టు సేద్యాన్ని ప్రవేశ పెట్టనున్న విషయం వాస్తవమేనా?
ఆ) ప్రస్తుత సంవత్సరం నుండే ప్రత్తి రైతుల కోసం సదరు వ్యవస్థను ప్రవేశ పెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, రాష్ట్రంలో ఇతర జిల్లాలో కూడా కాంట్రాక్టు సేద్యాన్ని ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

**వ్యవసాయశాఖ మంత్రి ( శ్రీ వడ్డే శోభనాదీశ్వరరావు)**

అ) లేదండీ.
ఆ) భారత ప్రత్తి సంస్థ 2002-03 సంవత్సరంలో ఆదిలాబాదు జిల్లాలోని జామిడి,తరోడ గ్రామాలలో కాంట్రాక్టు సేద్యాన్ని ప్రవేశపెట్టింది.
ఇ) ప్రభుత్వం ప్రత్తి సాగయ్యే ఇతర జిల్లాలలో కూడా ఇట్టి కాంట్రాక్టు సేద్యాన్ని ప్రవేశ పెట్టవలసిందిగా భారత ప్రత్తి సంస్థను కోరుతుంది.

ఉ.10.00

శ్రీ గద్దె బాబురావు: అధ్యక్షా, మొదట లేదండీ అన్నారు. భారత ప్రత్తి సంస్థ 2002-03 సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లాలో జామిడి, డరోడ గ్రామాల్లో కాంట్రాక్ట్ సేద్యాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఎన్ని ఎకరాల్లో ఈ కాంట్రాక్ట్ సేద్యాన్ని ప్రవేశపెట్టారు? ఈ కాంట్రాక్ట్ వ్యవసాయ పద్ధతివల్ల ఎగుమతులకు అనువైన నాణ్యమైన ప్రత్తిని పండించే అవకాశం ఉన్నదా? భారతప్రత్తిసంస్థ కాంట్రాక్ట్ వ్యవసాయ పద్ధతిలో రైతులకు ఏయే సౌకర్యాలను సమకూరుస్తుంది? ఇందులో భాగంగా రైతు క్లబ్బులను ఏమైనా ఏర్పాటుచేశారా? ఆ క్లబ్బులను ఆ ప్రాంతంలోని స్పిన్నింగ్ మిల్స్‌కు అనుసంధానం చేస్తున్నారా? స్పిన్నింగ్ మిల్లు యజమానులకు, రైతు క్లబ్బులకు బ్యాంక్‌నుండి గ్యారంటీ ఇచ్చి ఎగుమతులకు పనికివచ్చే నాణ్యమైన ప్రత్తిని పండించే అవకాశం ఉన్నదా? అన్ని జిల్లాల్లో ఇటువంటి కాంట్రాక్ట్ సేద్యాన్ని ఏర్పాటుచేయమని భారతప్రతిసంస్థను కోరతామని అన్నారు. ఎప్పటిలోగా కోరతారు?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, మన భారతదేశంలో ప్రత్తి పంటను ఎక్కువగా పండిస్తున్నప్పటికీ మన చిన్న, సన్నకారు రైతులు ప్రత్తిని పండించటంలో, మార్కెటింగ్ చేయటంలో సరైన మెళకువలను పాటించకపోవటంవల్ల దేశీయంగా, అంతర్జాతీయంగా ప్రత్తికి సరైన ధర రాబట్టలేకపోతున్నాము. ప్రత్తి పంటలో నాణ్యత పెంచాలని, కంటామినేషన్ లేకుండా, దుమ్ము ఇతర ఆకులు లేకుండా, స్టేపిల్ లెంగ్థ్ మరియు యూనిఫామిటి ఉండే ప్రత్తి పెంచేవిధంగా రైతుల్లో అవగాహన పెంపొందించి, సరైన అవగాహనతో ప్రత్తిని పండించి కొనుగోలులో వారికి ఇబ్బందిలేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కాంట్రాక్ట్ ఫామింగ్ పద్ధతిని ప్రవేశపెట్టటం జరిగింది. ఒక గ్రామంలో ఉన్న రైతులందరూ అంగీకరించి వారు ప్రత్తి పండించటానికి ముందుకు వచ్చినట్లయితే వారు కోరుకున్న వెరైటీని, అనగా హైబ్రీడ్ కాటన్‌నుగాని వెరైటీ కాటన్‌నుగాని ఇవ్వటం జరుగుతోంది. హైబ్రీడ్ కాటన్‌కు అయితే విత్తనాలు 25% సబ్సిడీకి, వెరైటీ కాటన్ అయితే సగానికి సగం ధరకే విత్తనాలు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అందచేసింది. ఆ గ్రామంలో సమగ్ర సస్యరక్షణ చర్యలకు సంబంధించిన technical knowhow, supervision మొదలగు వాటికి సంబంధించిన ఖర్చు అంతా కాటన్ కార్పొరేషనే భరాయిస్తుంది. సమగ్ర సస్యరక్షణలో బయో పెస్టిసైడ్స్‌కు సంబంధించి 50% సబ్సిడీ ఇవ్వటం జరుగుతోంది. క్వాలిటి పెరామీటర్స్ పాటించి రైతు తగిన జాగ్రత్తలు తీసుకుని పండించిన ప్రత్తి పంటను మార్కెటింగ్ యార్డ్‌కు పంపిస్తే ఆనాడు మార్కెట్‌లో ఉన్న ధరకన్నా రూ.25 ఎక్కువ చెల్లించటానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అంగీకరించింది. అదే గ్రామంలోనే అమ్మటం జరిగితే రవాణా ఖర్చు మాత్రమే సి.సి.ఐ. భరాయిస్తుంది. ప్రారంభంలో ఈ సంవత్సరం రెండు గ్రామాల్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రయోగాత్మకంగా కొద్ది ఏరియాలో మాత్రమే పెట్టటం జరిగింది. ఆ రెండు గ్రామాల్లోని రైతులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ తీసుకోవటం జరిగింది. రైతు క్లబ్బుల ప్రెసిడెంట్‌లతో తీసుకున్నారు. ఇతర జిల్లాల్లో కూడా ఈ విధమైన సేద్యాన్ని టేకప్ చేయాలని ప్రభుత్వంయొక్క ఆలోచన. దీంట్లో భాగంగా మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ఆయా గ్రామాల్లోని రైతు క్లబ్బుల ప్రెసిడెంట్‌లతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకోవటం జరుగుతుంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు స్పిన్నింగ్ మిల్స్ వారికి కాంట్రాక్ట్ అగ్రిమెంట్ కుదరాలి. అక్కడ వారి అజమాయిషీ ఉంటుంది. డైరెక్ట్‌గా స్పిన్నింగ్ మిల్స్‌వద్దకు రైతు పట్టుకుపోయినట్లయితే రైతుకు ఇంకా బెటర్ ప్రైస్ రావటానికి అవకాశం ఉంటుంది. ఆవిధంగా ఎంకరేజ్ చేద్దామనే కార్యక్రమం తీసుకున్నాము. ఇతర జిల్లాల్లో కూడా ఈవిధంగా కాంట్రాక్ట్ ఫామింగ్‌ను ప్రోత్సహించి, క్వాలిటి పెరామీటర్స్ ఇచ్చి రైతు పండించిన ప్రత్తికి మంచి ధర ఇచ్చి అంతర్జాతీయ మార్కెట్‌లోకి ఎక్కువ ప్రత్తిని ఎగుమతిచేయటానికి తగుచర్యలు తీసుకుంటాము. మొదటిదశలో ఆ రెండు గ్రామాల్లో 500 హెక్టార్‌లలో ప్రత్తి సాగుచేస్తున్నారు. This is for the information of the Hon'ble member.

## హైదరాబాదు నగర పురపాలక సంస్థ పారిశుధ్య పనులలో అవినీతి

ప్రశ్న సంఖ్య.59(5240)

డా. కె. లక్ష్మణ్ – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలనాశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) హైదరాబాదు మునిసిపల్‌కార్పొరేషన్‌లో పారిశుధ్యానికి సంబంధించిన పనులలో అవినీతి ఎక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) కాంట్రాక్టర్లు కార్మికుల వేతనాలలో కోత విధిస్తున్న విషయం హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ దృష్టికి వచ్చిందా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**శ్రీ బి.వి. మోహనరెడ్డి:**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. కె. లక్ష్మణ్: చాలా అన్యాయం. మంత్రిగారు ప్రశ్నలన్నింటికీ లేదండీ, లేదండీ అని సమాధానమిచ్చి తప్పించుకునే ప్రయత్నంచేశారు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఏవిధంగా అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయో రోజూ పతాక శీర్షికలతో వార్తలు వస్తున్నాయి. శానిటేషన్ విషయంలో అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై స్కాండల్స్ కొనసాగిస్తున్నట్లు అనేక పర్యాయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం జరిగింది. హైదరాబాద్ సిటీకి నాలుగుసార్లు క్లీన్ అండ్ గ్రీన్ అవార్డ్ వచ్చింది, that credit goes to the workers. మహిళా వర్కర్లు పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో 7 సర్కిల్స్, 55 వార్డ్‌లు ఉన్నాయి. ప్రతి వార్డ్‌లో 20 నుండి 30 టీమ్స్ పనిచేస్తున్నాయి. As far as my knowledge goes, ఈ టీమ్స్ దాదాపు 50% పైగా ప్రైవేటుపరం చేశారు. ఒక టీమ్‌లో 18 మంది పనిచేసే స్వీపర్స్ , సూపర్‌వైజర్స్ ఉంటే వారికి నెలకు రూ.40,000 ఇస్తున్నారు. యూనిట్ రేటు రూ.1950. అయితే యూనిట్ రేటు కాంట్రాక్టర్ రూ.500 తక్కువ చేసి పే చేస్తున్నారు. కాంట్రాక్టర్లతో మెడికల్ ఆఫీసర్స్ కుమ్మక్కైపోతున్నారు. నెలవారీగా మామూళ్లు తీసుకుంటున్నారు. యూనిట్‌కు 18 మందిని ఫిక్స్‌చేయగా 18 మందిని పూర్తిగా పనుల్లోకి తీసుకోవటంలేదు. 10, 12 మందితో పనులు చేయించి వారికి కూడా రూ.500 ఒక్కొక్కరికీ తక్కువగా చెల్లించి లక్షలు ఆర్జిస్తున్నారు. వారిపై అదుపులేదు, అజమాయిషీ లేదు. ప్రభుత్వానికి స్పష్టంగా అన్ని ప్రూఫ్‌లతో నేను నివేదించగలను. ఒక ఉన్నతస్థాయి అధికారితో దీని విషయమై దర్యాప్తు చేయించండి. 55 వార్డ్‌లలో ఎంతమంది పనిచేస్తున్నారో విచారించమనండి. డ్వాక్రా మహిళలకు ఇవ్వటం జరిగింది. ఏ ప్రాతిపదికపై దీనిని ప్రైవేటువారికి ఇస్తున్నారు? గతంలో మునిసిపాలిటీలో పనిచేసినవారు ఇప్పుడు పనిలేకుండా ఉన్నారు. ప్రైవేటుపరం చేయటంవల్ల ఈవిధమైన దుర్వినియోగం జరుగుతోంది. చెత్త ఎత్తే లారీ లోడ్ల కాంట్రాక్ట్ విషయంలో కూడా పెద్దయెత్తున దుర్వినియోగం జరుగుతోంది. ప్రధాన రోడ్లపై చెత్త ఎత్తే పనిని ప్రైవేటువారికి ఇచ్చారు. 1200 కిలోమీటర్లు పైగా ప్రైవేటుపరం చేశారు. ఇందులో ఒక ట్రిప్ తక్కువచేస్తే వేల రూపాయలు మిగులుతాయి. శానిటేషన్ కొరకు రూ.20 కోట్లు మునిసిపల్ కార్పొరేషన్ ఖర్చుచేస్తోంది. అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్స్ అయిదు సంవత్సరాలు దాటినప్పటికీ అదే సర్కిల్‌లో పనిచేస్తున్నారు, ట్రాన్స్‌ఫర్ చేయటంలేదు. ముఖ్యమంత్రిగారు నాయొక్క కాన్‌స్టిట్యుయెన్సీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించినప్పుడు ఎ.ఎమ్.ఓ.ను సస్పెండ్ చేశారు. ఈవిధమైన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. వర్కర్స్‌కు కనీస వేతనాలు కూడా చెల్లించటంలేదు. ఉన్నతస్థాయి అధికారితో దర్యాప్తు చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ బి.వి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, నగరంలో ఇంతవరకు దాదాపు 2200 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించి 45 లక్షల మంది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడింది ఎమ్ సీ హెచ్. దాదాపు ఆరు వేల మంది ప్రయివేట్ వర్కర్స్ ఈ కార్యక్రమంలో పని చేస్తున్నారు అదేవిధంగా 3000 మంది రెగ్యులర్ ఎమ్‌సి హెచ్ వారు కూడా పని చేస్తున్నారు. ఈ ఆరు వేలలో కూడా 25 శాతం మంది రెగ్యులర్ వాళ్లు కూడా పని చేస్తున్నారు. దాదాపు 190 ఏజెన్సీలు పని చేస్తుంటే అందులో పగటి పూట 163 రాత్రి పూట 27 పని చేయడం జరుగున్నది. ప్రయివేటైజేషన్ చేసినన తరువాతనే మన నగరానికి నాలుగు సార్లు జాతీయ స్థాయిలో బెస్ట్ క్లీన్ సిటీ అవార్డ్‌కూడా రావడం జరిగింది. ప్రయివేట్ కాంట్రాక్టర్లు తమ లేబర్లకు సరియైన వేతనాలు చెల్లించకుండా సతాయిస్తున్నట్లు గౌ.సభ్యులు అభియోగం మోపడం జరిగింది. అయితే మా దగ్గరున్న ఇన్ఫర్మేషన్ ప్రకారం వారికి మినిమమ్ వేజెస్ చెల్లిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆ మేరకు ప్రతి నెలా వాళ్ల సర్టిఫికెట్లు కూడా ప్రొడ్యూస్ చేయడం జరుగుతున్నది. అయితే ఈ మధ్య కాలంలో చెత్తను సక్రమంగా తొలగించడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను లేదని దాదాపు 100 మంది కాంట్రాక్టర్స్ నుండి రు. 30 లక్షల పెనాల్టీ వేయడం జరిగింది. అందులో ఎనిమిది మంది కాంట్రాక్టర్లను మేము బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగింది. గౌ.సభ్యులు తమ అభియోగాలను నాకు వివరంగా రాసి పంపిస్తే వాటన్నిటిపై ఒక సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయించి తగుచ ర్య తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

డా. కెలక్ష్మణ్ః మేడమ్ స్పీకర్, మంత్రి గారి సమాధానం సెల్ఫ్ కాంట్రడిక్టరీగా వుంది. ఒకవైపు తమ సమాధానంలో అవినీతి జరగలేదంటూనే మరో వైపు వందమంది కాంట్రాక్టర్ల నుండి 30లక్షలు పెనాల్టీ వసూలు చేశామని మరో 8మందిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టామని చెప్పడం జరిగింది. ఇప్పటికైనా పారిశుధ్యం పనులకు సంబంధించి జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ చేయించవలసిన అవసరముందని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ కాంట్రాక్టర్లు కనీస వేతనాలు చెల్లించకుండా వారిని దోపిడీ చేస్తున్నారు. కనీసం 18 టీములలో కనీస వేతనాలు చెల్లించడం లేదు.అలాంటి విషయాలన్నిటిపై విచారణ జరిపించినట్లయితే మేము వాటిని ప్రూవ్ చేస్తాము.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, గౌ.సభ్యులుపారిశుధ్య కారక్రమాలకు సంబంధించి విధి నిర్వహణలో జరిగిన అవినీతి గురించి ప్రశ్నించినప్పుడు లేదని చెప్పడం జరిగింది. విధి నిర్వహణలో అలక్ష్యం చేసినందుకు వారిపై పెనాల్టీ విధించడం జరిగిందని చెప్పాను. అదేవిధంగా మినిమమ్ వేజెస్ చెల్లింపులపై మాకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదన్న వుద్దేశంతో ఆవిధంగా చెప్పడం జరిగింది. గౌ.సభ్యులు తమ అభియోగాలను వివరంగా నాకు రాసి పంపించినట్లయితే వాటన్నిటపై సీనియర్ అధికారితో ఎంక్వయిరీ చేయిస్తానని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఆబ్కారీ శాఖలో మహిళా గార్డుల నియామకం

ప్రశ్న నెం.60 (5850)

సర్వశ్రీ జి.అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం), కే.రేవతీపతి (టెక్కలి)– గౌరవనీయులైన మధ్య నిషేధం, ఆబ్కారి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. అక్రమ సారా బట్టీలను, గుడుంబాను తయారు చేయడాన్ని అరికట్టేందుకు పెద్దయెత్తున మహిళా గార్డులను నియమించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. మహిళా నేరస్తులతో వ్యవహరించడంలో ఆబ్కారి శాఖ సిబ్బంది కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తమేనా?

**శ్రీ తమ్మినేని సీతారామ్:**

అ. లేదండీ.

ఆ. కొన్ని వాస్తవ సమస్యలను ఎదుర్కోడానికి, అవసరమయిన సందర్భాలలో మహిళా హోంగార్డులను తమ వెంట తీసుకువెళ్లడానికి శాఖను అనుమతించడమయినది.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ: అధ్యక్షా, మంత్రి గారు ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటులో మహిళా గార్డ్స్ నియామకం చేస్తున్నారా అని అడిగితే లేదన్నారు. కాని ఆ డిపార్ట్‌మెంటులో మహిళా గార్డులు లేకపోవడం వల్ల ప్రాక్టికల్‌గా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది. ముఖ్యంగా ఈ గుడుంబా తయారీలో గాని, ఇల్లిసిట్ అరాక్ తయారీలో కాని నిరక్షరాస్యులైన పేద మహిళలను చాలా చోట్ల ఉపయోగించుకుంటున్నారు. అటువంటి సందర్భాలలో డిపార్టుమెంటు వారికి అలాంటి మహిళలతో వ్యవహరించడానికి ప్రస్తుతమున్న ఎక్సయిజ్ గార్డ్స్‌కు మోడెస్టీ అడ్డు వచ్చే అవకాశముంది. కాబట్టి ఇలాంటి సందర్భాలలో మహిళా నేరస్తులతో డీల్ చేయడానికిగాను ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటులో మహిళా గార్డ్స్‌ను ఎందుకు నియమించడం లేదు? ఈ నాడు అన్నిరంగాలలోనూ అన్ని డిపార్టుమెంటులలోనూ మహిళలు కూడా సమర్థవంతంగా పని చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నారు. అదేవిధంగా ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటులో కూడా మహిళా నేరస్తులతో డీల్ చేయడానికి అనువుగా మహిళా గార్డ్స్‌ను నియమించడానికి వున్న ప్రతిబంధకమేమిటని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ టి. సీతారామ్: మేడమ్ స్పీకర్, ఇటీవలి కాలంలో ఏ రిక్రూట్‌మెంట్ జరిపినప్పటికీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్‌ను అన్ని కేటగిరీలలోనూ పాటిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. గౌ.సభ్యులు చెప్పినట్లు ఈ అక్రమ సారా తయారీలోను, గుడుంబా తయారీలోను కొంతమంది నిరక్షరాస్యులైన నిరుపేద మహిళలను వినియోగించుకుంటున్న విషయం వాస్తవమే. అయితే ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటు వారు అలాంటి అక్రమ సారా, గుడుంబా తదితర వాటికి సంబంధించిన దాడులను నిర్వహించడానికి సంబంధిత పోలీసు స్టేషన్లకు సంబంధించిన మహిళా కానిస్టేబుల్స్‌ను, హోమ్ గార్డులను సంబందిత సేవలకు వినియోగించుకోవడం జరుగుతున్నది. ప్రస్తుతము ఎక్సయిజ్ శాఖలో కానిస్టేబుల్స్ 4800 మంది పని చేస్తుండగా ఇంకా దాదాపు వెయ్యి పోస్టులు ఖాళీగా వున్నాయి.త్వరలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా ఎక్సయిజ్ శాఖలో

ప్రభుత్వం తప్పనిసరిగా ఈ మహిళా కానిస్టేబుల్స్‌ను, మహిళా గార్డ్స్‌ను రిక్రూట్‌మెంట్ చేయడంకోసం పరిశీలించడం జరుగుతుందని గౌ.సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

## ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలో ఖాళీగా వున్న పోస్టు గ్రాడ్యుయేట్ సీట్ల భర్తీ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.60-ఎ(5905-ఎఫ్)

సర్వశ్రీ దాడి వీరభద్ర రావు(అనకాపల్లి), సిహెచ్.వెంకట రావు(పాయకరావుపేట) – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారుదయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ఒకేసారి కౌన్సిలింగ్ చేయడం మూలంగాను, ఎస్ సి/ఎస్ టి ఖాళీ సీట్లను ఒపెన్ కేటగిరీలోకి మార్పు చేయకపోవడం మూలంగాను ఆంధ్రా విశ్వవిద్యాలయం ప్రాంతంలోని కళాశాలలలోని పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులలోదాదాపు 2000 సీట్లను భర్తీ చేయని విషయం వాస్తవమేనా?

ఆ. అయితే రాష్ట్రానికి చెందిన ఇతర విశ్వవిద్యాలయాలలో అనుసరిస్తున్న కార్య విధానం ఏమిటి?

ఇ. ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు తీసుకున్న చర్య ఏమిటి?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి(శ్రీ ఎస్.మహమ్మద్ ఫరూక్):**

అ. అవునండీ. ఈ కోర్సులలో చేరేవారు లేకపోవడం మూలంగా ఓపెన్ కేటగిరీకి చెందిన అనేక సీట్లు కూడా ఖాళీగా వున్నాయి.

ఆ. ఆంధ్ర విశ్వవిద్యాలయం రెండవ సారి కౌన్సిలింగ్/స్లయిడింగ్ చేయడం కానీ లేదా భర్తీ చేయని రిజర్వ్‌డ్ కేటగిరీల సీట్లను జనరల్ కేటగిరీలోకి మార్చడం కాని చేయలేదు. అయితే కొన్ని విశ్వవిద్యాలయాలు రెండవసారి కౌన్సిలింగ్/స్లయిడింగ్‌ను నిర్వహి స్తున్నాయి. అంతేకాక విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషన్ మార్గదర్శక సూత్రాలలోని 5 సి(1) పాయింట్ క్రింద భర్తీ చేయని రిజర్వ్‌డ్ కేటగిరీల సీట్లను జనరల్ కేటగిరీలోకి మార్పు చేస్తున్నాయి.

ఇ. ప్రవేశాలకు చివరి తేదీని నిర్ణయించినందున, తరగతులు ప్రారంభమయినందున చర్య తీసుకోడానికి వీలు పడలేదు.

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, ఇది విస్తృతంగా చర్చించవలసిన అంశం. భారత దేశంలోని అత్యున్నతమైన విశ్వ విద్యాలయాల్లో ఒకటిగా పేరు పొందిన ఈ ఆంధ్ర విశ్వ విద్యాలయం లో ఈ రోజున జరుగుతున్న విషయాల వల్లఅక్కడ లా అండ్ ఆర్డర్ తలెత్తే పరిస్థితి కూడా ఏర్పడింది. ఈ ప్రశ్నకు సంబంధించి మేమడిగినవిధంగా ఆరు వేల పీజీ సీట్లలో రెండు వేల సీట్లు ఫిలప్ కాకుండా వుండడం వల్ల గ్రాంటిన్ ఎయిడ్ వస్తున్న సెక్షన్ల ను మూసివేసే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు కాని, రాష్ట్రంలోని ఏ యూనివర్సిటీ నిబంధనలను కాని ఆఖరికి యు.జి.సి. నిబంధనలను కూడా పాటించడం లేదు. మంత్రి గారు మేమడిగిన ఎ. ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ కోర్సులలో చేరే విద్యార్థులు లేకపోవడం మూలంగా అనేక సీట్లు ఖాళీగా వున్నాయని చెప్పడం సరియైన సమాధానం కాదు.

ఉ 10.20

విద్యార్థులు వున్నప్పటికీ కూడా వారికి అడ్మిషన్స్ ఇవ్వడం జరగలేదు. కౌన్సిలింగ్ గతంలో అయిదారు సార్లు జరిగేది. అన్ని యూనివర్శిటీలలో ఆవిధంగా జరుగుతోంది. కాని ఆంధ్ర యూనివర్శిటీలో మాత్రం ఒకేసారి కౌన్సిలింగ్ చేసి ఆల్ ఆఫ్ ఎ సడెన్ గా కౌన్సిలింగ్ పూర్తి అయింది, అడ్మిషన్స్ క్లోజ్ చేయడం జరిగిందని ప్రకటించారు. అధ్యక్షా, నిజానికి విద్యార్థులకు

ప్రయారిటీస్ వుంటాయి. ఎంసిఏ చేయాలనకున్న వాడు ఎంఎస్సి చేయడు. ఎంసిఏ కోసం వెయిట్ చేస్తాడు. మంచి కోర్సు కోసం సెకండు టైము కౌన్సిలింగ్‌కు అటెండ్ కావాలనుకునే వారు చాలా మంది వున్నారు. అటువంటి వాళ్లకు అవకాశం ఇవ్వకుండా, నోటిఫికేషన్‌లో వివరాలు చెప్పకుండా, ఒకేసారి కౌన్సిలింగు వుంటుందని తెలియజేయకుండా ఆల్ ఆఫ్ ఎ సడెన్‌గా అడ్మిషన్స్ క్లోజ్ చేయడం జరిగింది. దాని వల్ల చాలా మంది విద్యార్థులున్నప్పటికీ వారు రాలేకపోయారు. సుమారు 75 పిజి కళాశాలల్లో రెండు వేల సీట్లు ఖాళీగా వున్నాయి.

అధ్యక్షా, 'బి' ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెబుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేని నిబంధనలు ఆంధ్ర యూనివర్శిటీలో వున్నాయని మంత్రిగారు, ప్రభుత్వమే అంగీకరించడం జరిగింది. ఎందుకంటే ఏదైనా కేటగిరీకి సంబంధించి ఖాళీ వుంటే దాన్ని ఎ నుంచి బి కు, బి నుంచి సి కు, సి నుంచి డి కు ఈవిధంగా కన్వర్ట్ చేయాలి, కాని ఇక్కడ ఆవిధంగా జరగలేదు. ఎస్.సి, ఎస్.టి . సీట్లన్నీ ఖాళీ గా వుంటున్నాయి. వాళ్లు సెకండ్ పిజి. కోర్సు చదువుకోవడానికి వీలు లేని విధంగా, రాష్ట్రంలో ఏ యూనివర్శిటీలో లేని విధంగా నిబంధనలు ఈ ఆంధ్ర యూనివర్శిటీలో విధించడం జరిగింది. ఎస్సి, ఎస్టి విద్యార్థులలో చాలామంది అర్హులైన వారున్నారు. అర్థరహితమైన ఈ నిబంధన వల్ల వాళ్లకు సెకండ్ పిజి కోర్సు చదువుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. ఎస్సి, ఎస్టి లకు రావలసిన విద్యావకాశాలు రాకుండా చేశారు వి.సి. గారు. వి.సి. గారైతే తాను సుమారుగా మూడు పి.జి.లు సంపాదించుకున్నారు. ఆయన గారు సంపాదించుకున్న తర్వాత ఏ ఎస్సి, ఎస్టి కూడా ఆవిధంగా సంపాదించుకోవడానికి వీలు లేదని నిబంధన పెట్టడం చాలా దురదృష్టకరమైన విషయం . సెకండ్ పిజి కోర్సును ఎలా చేస్తూ కౌన్సిలింగును నిర్వహించాలని ఆరు నెలల క్రితం హైకోర్టు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దాని సంగతి ఏమైందో తెలియడం లేదు. కావలసిన కోర్సులు చదువుకోవడానికి స్లైడింగ్ సిస్టం అన్ని యూనివర్శిటీలలో వుంటే దాన్ని ఆంధ్ర యూనివర్శిటీలో తీసేశారు. కాబట్టి ప్రభుత్వ నిబంధనలు అక్కడ అమలు అయ్యేలా చూడాలని కోరుతున్నాను. బి.ఇడి .కోర్సు చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులకు టి. సి. లు ఇవ్వాలని చెప్పడం జరిగింది. టి.సి. లైతే ఇస్తున్నారు గాని ఒక నింబంధన పెట్టి ఇస్తున్నారు, మళ్లీ ఎప్పుడు కూడా ఆంధ్రా యూనివర్శిటీలో పిజి కోర్సు చదువుకోవడానికి వీలు లేదు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో కూడా మీరు చదువుకోవడానికి వీలు లేదని విద్యార్థుల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని పంపించే పరిస్థితులున్నాయి. ఇంత ఆటోక్రాటిక్‌గా, నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న వి.సి. గారి విషయాన్ని ఈసందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. సకాలంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. ప్రవేశాలకు తుది తేదీ నిర్ణయించడం జరిగిందని, తరగతులు ప్రారంభమైన తర్వాత చర్యలు తీసుకోవడానికి వీలు లేదని మంత్రిగారు తెలియపరిచారు. అధ్యక్షా, ఈ విషయాన్ని నాలుగు మాసాల క్రితమే ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాం . వి. సి. పట్టించుకునే పరిస్థితి కనబడ లేదు, అలాగే ప్రభుత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనబడలేదు. అన్ని యూనివర్శిటీలలో విద్యార్థులకు ఒకవిధమైన న్యాయం జరుగుతుంటే, ఈ యూనివర్శిటీలో మాత్రం మరొక న్యాయం జరుగుతోంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి మొదలైన అయిదు జిల్లాల విద్యార్థులు సఫర్ అయ్యే పరిస్థితి వుంది. సకాలంలో హైకోర్టు ఆర్డర్స్ కూడా వచ్చాయి కాని పట్టించుకోలేదు. కోట్ల రూపాయలు దుర్వినియోగం కాకుండా చూడాలి. ఎస్.సి., ఎస్.టి. లకు మళ్లీ అవకాశం ఇస్తూ కౌన్సిలింగ్‌ను ఏర్పాటు చేయాలి. అకాడమిక్ కేలండర్ ఇయర్ అంటున్నారు, అకాడమిక్ కేలండర్ ఇయర్స్ ఇప్పుడేమీ జరగడం లేదు. వాళ్లు ఏనాడో అడ్మిషన్స్ క్లోజు చేస్తే, ఈరోజు ఇంజినీరింగ్ కాలేజీలలో అడ్మిషన్స్ జరుగుతున్నాయి. అదే విధంగా పి.జి. కాలేజీలలో కూడా అడ్మిషన్స్ జరుగుతున్నాయి. ఎస్.సి, ఎస్.టి. లకు మరొకసారి అవకాశం ఇచ్చి, కౌన్సిలింగును నిర్వహించి సెకండ్ పిజి కోర్సు చేసుకోవడానికి, ఖాళీగా వున్న అన్ని సీట్లను ఓపెన్ కేటగిరీ క్రింద కన్వర్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటారా? ఆవిధమైన కౌన్సిలింగ్‌ను పది, పదిహేను రోజుల్లో నిర్వహించడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

అధ్యక్షా, ఆంధ్రా యూనివర్శిటీలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం కూడా వుంది. నేను దాన్ని ఇప్పుడు ప్రస్తావించకపోతే అన్యాయం చేసిన వాణ్ణి అవుతాను. జాతిపిత మహాత్మాగాంధీగారి ఫోటోను వి.సి. తొలగించారు. ఈ మహాత్మాగాంధీ మనకు

పనికి రానివాడు, ఆయన తాలూకు ఫోటో ఇక్కడెందుకు అని తీసేస్తే దాని మీద కూడా గొడవ జరుగుతోంది. ఇంత నియంతృత్వ పోకడలు, ధోరణలు యూనివర్శిటీలో వున్నాయి. మెన్స్ హాస్టల్స్, వుమెన్ హాస్టల్స్, నాలుగు విశాఖపట్నం జంక్షన్స్‌లలో ఈరోజు 144 సెక్షన్‌ను విధించారు. సెక్షన్ 144 ను తొలగిస్తారా? ఈ 144 సెక్షన్‌ను తొలగించి, అక్కడికి ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పంపి విచారణ చేయించి సమస్యలను పరిష్కారం చేస్తారా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, మీద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమంటే, బి.ఇడి. లో అడ్మిషన్స్ వచ్చిన కొంతమంది దళిత విద్యార్థులు మాకు టి.సి. లు ఇవ్వండని కోరితే, నిరాకరించడమే గాకుండా గంగలో దూకమని చెప్పారు వి.సి. గారు. ఆయన యాటిట్యూడ్ మూలంగా వీరంతా నష్టపోయారు. ఇంకా వీరు చెప్పేదేమంటే అందరికీ మంచి ఆహారం పెడదామని. ఆహారం బాగాలేదని చెప్పినా ఆబ్సెంటే. ఒకపూట పది నిముషాలు లేటు వెళ్లినా ఆరోజు మొత్తం ఆబ్సెంటే. దురదృష్టవశాత్తు జబ్బుపడి విద్యార్థి ఒకటి, రెండు రోజులు వెళ్లలేకపోతే, నాలుగైదు రోజులు ఆబ్సెంటే. ఆంధ్రా యూనివర్శిటీ above the Constitution కాదు. We are within the Constitution. రాజ్యాంగానికి లోబడి వుండాల్సింది పోయి వి.సి. గారు ఆవిధంగా వ్యవహరించడం ఇది ఎక్కడో బయటి దేశంలో చేసినట్లు అనిపిస్తోంది. మంత్రిగారు ప్రాపర్‌గా రియాక్ట్ కామని చెప్పండి. మిత్రులు దాడి వీరభద్రరావుగారు చెప్పినట్లు ఇప్పటికైనా సరే ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పంపించి, ఎంక్వైరీ చేయించండి. వి.సి. ను రీకాల్ చేయమని అంటున్నారు, ఆ రకంగా చేస్తే మంచిదని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఉదయం ఇదే విషయం మీద మేము వాయిదా తీర్మానం ఇచ్చాం . ఆంధ్రా యూనివర్శిటీ వి. సి. he is not answerable to the Government, లేకపోతే ఈప్రభుత్వానికి అతని మీద కంట్రోలు లేదనే భావన ఈరోజు కలుగుతోంది. యూనివర్శిటీలో 144 సెక్షన్ పెట్టడం, అక్కడ వున్నటు వంటి వీకర్ సెక్షన్స్‌కు చెందిన స్టూడెంట్సును ఒక పద్ధతి ప్రకారం వేధించడం, అర్హులైన వారికి సీట్లు ఇవ్వకుండా చేయడం ఈవిధంగా చాలా రకాలుగా అక్కడ జరుగుతున్నాయి. అక్కడ వున్నటువంటి గాంధీ మహాత్ముని ఫోటోను కూడా తీసేయాలనే అతని ఆలోచన ఏమిటో అర్థం కావడం లేదు. ఇంతకంటె దారుణమైన విషయం మరొకటి లేదు. అక్కడ వుండే పరిస్థితులను చక్కదిద్దడానికి మంత్రిగారే స్వయానా యూనివర్శిటీకి వెళ్లి, అక్కడ వున్న విద్యార్థులను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను కలిసి తగు చర్యలు తీసుకుంటారా? లేకపోతే వి.సి. ను తొలగిస్తారా? The Hon'ble Minister should immediately go to the University to solve the problems being faced by the students. ఎందుకంటే అంతకంటె ముఖ్యమైన పని మరొకటి ఇక్కడ లేదు. దయచేసి ఈరోజు ఈవెనింగే అక్కడికి బయలుదేరి సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ః మేడమ్ స్పీకర్, ఈ పరిస్థితి యొక్క తీవ్రతను దృష్టిలో వుంచుకునే మేము ఈరోజు ప్రొద్దున ఒక వాయిదా తీర్మాన ఇవ్వడం జరిగింది. ఈ యూనివర్శిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అధికార పార్టీ సభ్యులు కూడా చెప్పారు. ఆ యూనివర్శిటీలో పెట్టిన 144 సెక్షన్‌ను ఎత్తేయాలని ఈ హౌస్ ద్వారా డైరెక్షన్ ఇస్తారా? విద్యార్థులను వేధిస్తున్న వి.సి. ను రీకాల్ చేస్తారా? లేదా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు దాడి వీరభద్రరావుగారు, నోముల నరసింహయ్యగారు, రఘువీరారెడ్డిగారు, అదే విధంగా నాగేందర్‌గారు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్శిటీ వి.సి. గారి యాటిట్యూడ్ గురించి చెప్పారు. దాడి వీరభద్రరావుగారు స్పెసిఫిక్‌గా అడిగిందేమంటే విశ్వవిద్యాలయంలో రీస్లైడింగ్ చేయిస్తారా? అని అడిగారు. అన్ని విశ్వవిద్యాలయాలలో జరుగుతోంది గాని ఇక్కడ జరగడం లేదన్నారు. కట్ ఆఫ్ డేట్ ఆగస్ట్ 26 పెట్టారు, క్లాసెస్ మొదలై ఇప్పటికీ రెండున్నర నెలలు అవుతోంది కాబట్టి రీస్లైడింగు గురించి అధికార్లతో చర్చించి దానిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అక్కడ వున్న విద్యార్థులను వి.సి. గారు వేధిస్తున్నారని నోముల నరసింహయ్యగారు చెప్పారు. ఇంతకు ముందు

నరసింహయ్యగారు, వారి పార్టీ వారు నాదగ్గరకు వచ్చి ఈ విషయం గురించి చెప్పారు. నేను అక్కడికక్కడే వి.సి. యాటిట్యూడ్ గురించి ఎంక్వైరీ చేసి రిపోర్టు సబ్‌మిట్ చేయమని అధికారులకు చెప్పడం జరిగింది. ఆహారం,భోజన సదుపాయాల గురించి చెబుతూ, ఎలుకలు, బల్లులు, గాజుపెంకులు ఆహారం లో పడ్డాయని చెపి వారు కాంప్లెయింట్ ఇవ్వడం జరిగింది. దానిమీద ఎంక్వైరీ చేయమని చెప్పాను, రిపోర్టు రావాలి. రిపోర్టు వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటాం . వి.సి. పని చేయడం లేదని చెప్పడం లేదు. వి.సి. తన యాటిట్యూడ్ మార్చుకోవలసిన అవసరం వుంది. విశాఖపట్నం వెళ్లి దీనిపై విచారించి ఒక రిపోర్టును సబ్‌మిట్ చేయమని హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఛైర్మన్ సుబ్బారావు గారిని కోరడం జరిగింది. అదే విధంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటాన్ని తీసేశారని చెప్పారు, దాని గురించి కూడా ఎంక్వైరీ చేయించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.30

ఇక రీస్లైడింగ్ చేయమని గౌరవ సభ్యులు అడిగారు, తప్పకుండా చేయించడం జరుగుతుంది. రెండు వేల మంది విద్యార్థులకు అక్కడ సీట్లు లేవని చెప్పారుప. తప్పకుండా వారికి కూడా సీట్లు వచ్చేట్టు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## గుత్తి నుండి తాడిపత్రి వరకు గల రోడ్డుకు మరమ్మతులు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం . 60-బి (5903-ఎన్)

సర్వశ్రీ జె.సి దివాకర్‌రెడ్డి(తాడిపత్రి), ఎం .వి. మైసూరారెడ్డి (కమలాపురం)- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రూ. 35.00 కోట్ల వ్యయంతో ఆస్ట్రేలియన్ టెక్నాలజీ క్రింద గుత్తినుండి తాడిపత్రివరకు రోడ్డు వేసిన మాట నిజమేనా?
(ఆ) అస్ట్రేలియన్ టెక్నాలజీ క్రింద వేసిన సదరు రోడ్డు ఇపడు అధ్వాన్న పరిస్థితిలో వున్న మాట, ప్రస్థుత ట్రాఫిక్‌కు అనువుగా లేదన్నమాట కూడా నిజమేనా?
(ఇ) అయితే, ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :**

(అ) అవునండీ
(ఆ) మరియు (ఇ) : ఇంతవరకు నిర్మించిన 42.4 కిలోమీటర్ల రోడ్డుపై 8.5 కిలోమీటర్ల భాగంలో పరిమితంగా తారు తొలిగిపోయినట్లు గుర్తింపచడమయింది. ఇందుకు సంబంధించిన విషయాన్ని తెలియజేసి, లోపాలను సరిదిద్దవలసిందిగా ఆయనను ఆదేశించడం జరిగింది.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి : అధ్యక్షా, జి హైటెక్ ప్రభుత్వం అని ప్రతిరోజూ ఈ అసెంబీలో వాళ్లు చెపుతూనే ఉన్నారు, మనమంతా వింటున్నాం . ఈ హైటెక్ ఫలితమే ఈరోజు ఈ దుస్థితికి కారణమైందని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం 40 వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది, అందులో రెండు వేల కోట్ల రూపాయలు కేవలం రోడ్ల కోసమే అప్పు తెచ్చి రోడ్లు వేసామంటున్నారు. అయితే తాడిపత్రి-గుత్తి రోడ్డు ఇంకా పూర్తి కానేలేదు, కాని ఆ రోడ్డుపై ప్రతి కిలోమీటరుకు పాచెస్

వున్నాయి. ప్యాచ్ వర్క్ జరుగుతున్నది. ఈరకంగా వుంటే ఇది హైటెక్ ప్రభుత్వమా, ఏం ప్రభుత్వం? ఖర్చు పెట్టిన డబ్బు ఎక్కడ పోతున్నది? ఏం చేస్తున్నారో మాకు అర్థం కావడంలేదు. ఆ రోడ్డు పూర్తి కాలేదు. అయినా చాలా చోట్ల స్మూత్ రైడింగ్ ప్లేస్ లేదు. ప్రతి కిలోమీటరులో పాచ్ వర్క్ వుంది. ఈరకంగా వుంటే ఎట్లా? దీనిని సరిచేయడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? మంత్రిగారు అన్నది ఏమిటంటే కాంట్రాక్టరు పాచెస్ వేస్తున్నారు కదా అన్నారు. నేను మొన్ననే కాంట్రాక్టరును పిలిచి అడిగాను. ఎక్కడా లేని విధంగా ఈరోజు ఈ రకంగా వుందేమిటి అని అడిగితే వారు చెప్పింది ఏమిటంటే మాకు ఇచ్చిన స్పెసిఫికేషన్స్ ప్రకారమే పని చేస్తున్నాం తప్ప ఇది మా తప్పిదం కాదు, ఇది ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం తప్ప మా తప్పు లేదు అన్నారు. ఆకు మందమంత తారు రోడ్డు వేసారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఎక్కడా ఏ రోడ్డు కూడా ఇంత ఘోరమైన పరిస్థితిలో లేదు. ఈరోడ్డు ఇంతకుముందు వున్న దానికంటే కూడా చాలా అధ్వాన్నంగా ఉంది. ఇంతకుముందు వర్షం వస్తే ఏదో రకంగా పోయే అవకాశం ఉండింది . కాని ఈరోజు ప్యాచెస్ వేయడం వల్ల ఎక్కడా స్మూత్ రైడింగ్ అనేది లేదు. దానిని రెక్టిఫై చేయడానికిప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, స్టేట్ హైవే ప్రాజెక్టు క్రింద రూ. 1365 కోట్లతో ఈ కార్యక్రమం తీసుకొన్నాం . దాని క్రింద రోడ్లు వేసారు. అయితే గౌరవ సభ్యులు చెప్పిన రోడ్డు పూర్తి కాలేదు. ఎక్కడైనా టెస్టింగ్‌కు కుదరని రోడ్డు – రైడింగ్‌లోగాని, అదేవిధంగా సర్ఫేస్‌లోగాని, క్వాలిటీలోగాని ఎప్పటికప్పుడు టెస్టింగ్ చేస్తూ ఎక్కడైతే ప్యాచెస్ టెస్టింగ్‌కు అనుగుణంగా లేవో వాటిని అదే కాంట్రాక్టరుతో ఆ క్వాలిటీకి వచ్చేట్టు చేయిస్తున్నాం . ఇంతకు ముందు మూడు సంవత్సరాల క్రితం పూర్తి అయిన రోడ్సు వున్నాయో వాటిలో డిఫెక్ట్స్ వుంటే కూడా సరిచేయించడం జరుగుతోంది. తాడిపత్రి–గుత్తి రోడ్డుగాని , కొన్ని వేరే రోడ్స్‌గాని వాళ్లు పనిచేసే నిర్ణీత కాలం పూర్తి కాలేదు. గవర్నమెంట్ గ్యారెంటీ పీడియడ్ కూడా ఉంది. స్పెసిఫికేషన్స్ ప్రకారంగా లేని రోడ్లను గుర్తించడం జరిగింది. వారు చెప్పిన రోడ్డు 8.5 కిలోమీటర్ల మేరకు సరిగా లేదని గుర్తించడం జరిగింది. ఆ కాంట్రాక్టరును ఆదేశించాము, క్వాలిటీ ప్రకారం లేకుంటే గౌరవ సభ్యులు చెప్పిన కార్యక్రమాన్ని తప్పకుండా చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైడింగ్ క్వాలిటీకి అనుగుణంగా లేని రోడ్లను ప్రభుత్వం టేకప్ చేయదు, హాండోవర్ చేసుకోదని కూడా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి : మంత్రిగారు చెప్పేది ఎట్లా వుందంటే ఒకాయన బజారుకు పోయి ఒక షర్ట్ కొనుక్కొని వచ్చి వేసుకొంటే ఒక్క రోజులోనే చినిగిపోయింది, షర్ట్ అమ్మినాయనను, ఏమయ్యా, షర్ట్ చినిగిపోయింది అని అడిగితే నేను కుట్టిస్తానులే అని చెప్పినట్టుగా వుంది ఆయన సమాధానం . అది లాభం లేదు. అసలు స్పెసిఫికేషన్‌లోనే తప్పు ఉంది. కాంట్రాక్టరు తప్పు వుందో లేదో మాకు తెలియదు కాని స్పెసిఫికేషన్‌లో మాత్రం తప్పు ఉంది. అసలు ఆకు మందంతో ఎక్కడైనా తారు రోడ్డు వేసే పద్ధ తి ఉందా? అలాంటి రోడ్డు నిలుస్తుందా? ఒకమారు చేసిన తప్పును కప్పిపుచ్చడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. కోడెల శివప్రసాద్‌గారు లెంతీ లెటర్ వ్రాసారు. అది మీకు కూడా అనుభవం, మీ రోడ్డు కూడా అట్లాగే ఉంది . కాబట్టి నేను మనవిచేసేది 4, 5 కోట్ల రూపాయలు ఖర్చయినా ఫరవాలేదు, కనీసం 5,6 సంవత్సరాలైనా ఆ రోడ్డు పని చేయాలి, కాబట్టి ఇంకో లేయర్ వేయడానికి ప్రతిపాదన ఉందా? ఆ పని చేయండి తప్ప ప్రతిచోటా ప్యాచెస్ వేస్తామంటే ఎట్లా? అది కొత్త రోడ్డు, ఇంకా మనం హాండోవర్ చేసుకోలేదు. ఒక వైపు రోడ్డు వేస్తున్నారు, మళ్లీ 15 రోజులలో ప్యాచెస్ వేస్తున్నారు. ఇది కాంట్రాక్టరు లోపమో లేక టెక్నాలజీ లోపమో కాని రోడ్డు మరీ ఘోరంగా ఉంది. కాబట్టి దయచేసి ప్రభుత్వం ముందుకు వచ్చి ఇంకో 5, 6 కోట్లు ఖర్చయినా ఫరవాలేదు కాని 3 ఎంఎంమో, 4 ఎంఎంమో , మీ సాంకేతిక నిపుణులు ఏం చెపుతారో , ఎంత మందం వేస్తారో కాని ఇంకో లేయర్‌ను వేస్తారో లేదో చెప్పండి.....

మేడమ్ స్పీకర్ : మైసూరారెడ్డిగారూ.......

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి ః మంత్రిగారిని చెప్పనివ్వండి...

మేడమ్ స్పీకర్ ః ఎవరు మాట్లాడాలో, ఎవరు మాట్లాడవద్దో మీరే చెపితే ఇక నేనెందుకండీ, ఇటీజ్ నాట్ కరెక్ట్, ఇటీజ్ నాట్ ప్రాపర్...

శ్రీ ఎం .వి. మైసూరారెడ్డి ః మేడమ్ స్పీకర్, మంత్రిగారు ప్రశ్నలోని బి మరియు సి భాగాలకు సమాధానం చెపుతూ లిమిటెడ్ అస్పాట్ ఫెయిల్యూర్స్ అన్నారు. కాంట్రాక్టరు స్పెసిఫికేషన్స్‌ను ఫాలో కాలేదా? ఆస్ట్రేలియన్ టెక్నాలజీ ప్రకారం ఇచ్చిన స్పెసిఫికేషన్స్‌ను కాంట్రాక్టరు ఫాలో కాలేదా? లేకుంటే టెక్నాలజీలోనే ఏమైనా ప్రాబ్లం ఉందా? ఈ టెక్నాలజీ ఇతర దేశాలలో బాగుందా? మన దేశంలోనే ఫెయిల్యూర్ అయిందా? ఆస్ట్రేలియా టెక్నాలజీని ఇతర చోట్ల ఉపయోగించారా? ఉపయోగిస్తే అక్కడి పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయి? అక్కడి పరిస్థితులే ఇక్కడ వున్నాయా? లేకుంటే అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఇక్కడ కూడా మార్పులు ఏమైనా చేస్తున్నారా? ఇక్కడ ఏం ప్రాబ్లమ్స్ ఉన్నాయి? ఆ శాసన సభ్యులు చెప్పిన రోడ్డే కాకుండా మా దగ్గర కూడా ఇదే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆరు నెలలు, మూడు నెలలలోనే రోడ్లు పాడైపోతున్నాయి. ఒకవైపునుంచి రోడ్డు వేస్తుంటే ఇంకో వైపు పాడైపోతున్నాయి. కాబట్టి ఇక్కడి పరిస్థితులకు ఆ టెక్నాలజీ సూట్ కాలేదా? టెక్నాలజీకి అనుగుణంగా కాంట్రాక్టర్లు రోడ్డు వేస్తున్నారా లేదా అనేదానిపై విచారణ చేస్తారా? మీరు విచారణ చేయించి డిఫెక్ట్‌ను రెక్టిఫై చేయిస్తారా? మరొక విషయం ఏమిటంటే ఈ టెక్నాలజీని ట్రాన్స్‌ఫర్ చేసిన కన్సల్టెన్సీకి ఎంత పర్సెంటేజ్ ఫీజ్ ఇస్తున్నారు? మన టెక్నాలజీతో మనం వేసుకొంటే ఎంత ఖర్చు అవుతుంది? వీటికి సమాధానం చెప్పమనండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఇప్పటివరకు టెక్నాలజీలో పొరపాటు వుందని గుర్తించలేదు. ఎక్కడైతే కాంట్రాక్టరు స్పెసిఫికేషన్స్ ప్రకారం చేయలేదో, ఎక్కడ పొరపాట్లు జరిగాయో, ఆ పొరపాట్లను గుర్తించి వాటిని రెక్టిఫై చేయిస్తున్నాం . అదేవిధంగా టెక్నాలజీని రెక్టిఫై చేయమని చేయిస్తున్నాం . అదేవిధంగా టెక్నాలజీని మరొకసారి టెస్ట్ చేయించడానికి కూడా ప్రభుత్వం భేషజానికి పోవడంలేదు. ఇ క వారు చెప్పినట్టు ఇంకో లేయర్ వేయవలసి వుంటే రోడ్ ఫేసింగ్, రోడింగ్ క్వాలిటీని మెయింటెయిన్ చేస్తాము తప్ప రోడ్‌ను ఆ రకంగా వదలివేసే ప్రశ్నే ఉత్పన్నం కాదు. రాష్ట్రంలో ఈ టెక్నాలజీతో వేసిన రోడ్లు కొన్ని చోట్ల బాగానే ఉన్నాయి. త్రీ ఇయర్స్‌వరకు కొన్ని చోట్ల డామేజెస్ జరిగితే టెస్ట్ చేయిస్తే క్వాలిటీ ప్రకారం లేదని మాకు తెలిస్తే క్వాలిటీ ప్రకారం చేయమని చెప్పాము. అన్ని టెస్ట్‌లకు సరిపోయిన రోడ్లనే తీసుకొంటాం, లేకుంటే తీసుకోము. దివాకర్‌రెడ్డిగారు చెప్పిన తాడిపత్రి రోడ్డును ఇంకా మందంగా వేయవలసి వుంటే వేయిస్తాం తప్ప ఆరకంగా వదలిపెట్టే ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. ఎం .వి. మైసూరారెడ్డి ః ఈ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌కు కన్సల్టెన్సీకి ఎంత ఫీజు చెల్లిస్తున్నారు? అదే మన టెక్నాలజీతో రోడ్డు వేస్తే ఎంత అవుతుంది? మన టెక్నాలజీతో రోడ్డు వేస్తే కిలోమీటరుకు ఎంత అవుతుంది, ఆ టెక్నాలజీతో వేస్తే కిలోమీటరుకు ఎంత అవుతుంది అని అడిగాను....

ఉ.10.40

శ్రీ జె. సి . దివాకర రెడ్డి – కాంట్రాక్టరు తప్పు అయితే వారితో రిపేర్ చేయిస్తామని చెప్పుతున్నారు . అది కాదు . ప్రతి కిలోమీటరుకు ప్యాచెస్ వున్నాయి . వారు రిపేరు చేస్తారు – ప్యాచెస్ వస్తాయి అనడం భావ్యంగా లేదు . ఆరకంగా వుండడం న్యాయమా? టెక్నాలజి లోపమా లేక కాంట్రాక్టరు లోపమా అనే దాంట్లోకి పోవడం లేదు . మాకు స్మూత్ రైడింగు కావాలి . అందుకు ఇంకో లేయర్ వేస్తే తప్పులేదు . వేస్తారా లేదా దయచేసి చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు – మైసూరారెడ్డిగారు చెప్పారు . ఇది మొత్తం రు . 1365 కోట్లకు సంబంధించింది . రు . 57 కోట్లు కన్సల్టెన్సికి ఇవ్వడం జరిగింది . శ్రీ జె.సి . దివాకర రెడ్డిగారు చెప్పినట్లుగా, చీఫ్ ఇంజనీరుగారిని పంపించి , టెక్నికల్‌గా చూసిన తరువాత ఎంత ఖర్చు అవుతుందో చూసి, అన్ని రోడ్లకు ఇంకో లేయర్ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది .

MADAM SPEAKER: Question Hour is over. Now, Zero Hour.

## జీరో అవర్

శ్రీపి.వేణుగోపాల్ రెడ్డి – నిన్నటి రోజు చాలా దురదృష్టకరమైన రోజు, చాలా బాధాకరమైన సంఘటన జరిగింది . ఇది నా నియోజకవర్గంలో జరిగింది . మామూలుగా పేపర్‌లో చదువుతాము . నా నియోజకవర్గంలో ఈ రకంగా ఊహించనటువంటి సంఘటన జరిగింది . బస్సులో తిరిగి వస్తున్న సందర్భంలో బస్సులో దాదాపు 45 మంది ప్రయాణం చేస్తుండగా ఒకటిన్నర కిలోమీటరు లోపల గేటు లేని లెవెల్ క్రాసింగ్ దగ్గర బస్సు వచ్చేటప్పటికి, ప్యాసెంజరు ట్రయిన్ రావడం ఢీకొనడం జరిగింది . బస్సు దాదాపు మూడు పల్టీలు కొట్టింది . దాదాపు 5 మంది చనిపోయారు . మిగతా వారిని అక్కడ దగ్గరలో వున్న బళ్లారి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు . ఆసుపత్రిలో చేర్చే లోపల మధ్యలో ఇంకొక ఇద్దరు చనిపోయారు . హాస్పిటల్‌లో ఇంకా ముగ్గురు సీరియస్‌గా వున్నారు . 48 గంటల వరకు ఏమి చెప్పలేమని డాక్టర్లు చెప్పుతున్నారు . ఇది రాయదుర్గం సమీపంలోని డి.హిరేహాల్ – హర్దేహాల్ గ్రామాల మధ్య ఆదివారం జరిగింది . ప్రమాదంలో చదం గ్రామానికి చెందిన అంజినప్ప, డి . హిరె హాల్‌కు చెందిన నేసె శంకరమ్మ, జడప్ప, గుమ్మగట మండలం కె.పి . దొడ్డి గ్రామానికి చెందిన బసవరాజు, డి.హిరేహాల మండలం వసగుడ్డం గ్రామానికి చెందిన కురుబ ఎర్రమ్మ అక్కడికక్కడే మృతి చెందారు . ఇటువంటి దారుణమైన సంఘటనలను మనం చూస్తూనే వున్నాము . కాని, రైల్వే డిపార్టుమెంటు వారు ఆర్ అండ్ బి . వారు గాని, స్టేట్ హైవేస్

గాని, ఎక్కడ పడితె అక్కడ రోడ్డు ఉన్నాయి . ఎక్సిడెంట్సు జరుగుతున్న విషయం మనందరికి తెలుసు . కాని, గేటు సమకూర్చలేదు . వాచ్‌మెన్ లేకపోవడం వల్ల ఎక్సిడెంటు జరిగింది . రైల్వే డిపార్టుమెంటు ఎక్సిడెంటు జరుగడానికి బాధ్యత వహించకపోగా జరిగినప్పుడు మాత్రం ఏదో మాటలు చెప్పుతున్నారు . అక్కడ రోడ్డు చాలా హైటులో వుంది అనని వారు చెప్పారు . కాబట్టి, అండర్ గ్రౌండులో తీసుకుపోవచ్చు కదా? కొత్తగా మీటరు గేజ్‌ను, బ్రాడ్ గేజ్‌గా మార్చారు . అండర్ గ్రౌండు ఏర్పాటు చేయడానికి అనుకూలంగా వుంది . అండర్ గ్రౌండు చాలా సులభంగా చేయవచ్చు . అండర్‌గ్రౌండు చేయడం నూటికి నూరు పాలు అవసరం . ఈరోజు అక్కడ వున్న రైల్వే శాఖ మంత్రిగారు శ్రీ బండారు దత్తాత్రేయగారు ఇది ఆర్‌టిసి బస్సు డ్రైవరు తప్పు కాబట్టి, ఏమి చేయలేమని చెప్పారు . ఇది చాలా బాధాకరమైన విషయం . ఆ విధమైన పరిస్థితి లేదు . చనిపోయిన వారు చాలా బీదవారు . కూలి పనులు చేసుకునే వారు . అటువంటి వారు చనిపోయారు .

దయచేసి మన ప్రభుత్వం తరఫున ఒక లక్ష రూపాయలు, సెంట్రల్ గవర్నమెంటు తరఫున ఒక లక్ష రూపాయలు, మొత్తం రెండు లక్షల రూపాయలు చనిపోయిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఎక్సుగ్రేషియా ఇవ్వవలసిన బాధ్యత వుంది . వెంటనే ఇష్యూ చేయాలని కోరుకుంటున్నాను . చనిపోయినవారు బీద వారు, కూలి చేసుకునేవారు, ఎలాంటి ఆధారం లేని వారు వున్నారు . లోకల్ ఎంపిగారు సహాయ కార్యక్రమం చేపట్టారు . వారికి ఏవిధమైన ఆధారాలు లేవు కాబట్టి, గాయపడిన వారికి వెంటనే రు . 20 వేలకు తక్కువ కాకుండా ప్రతి ఒక్కరికి ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . దీనిపై వెంటనే చర్య తీసుకుని, చనిపోయిన వారికి రు . 2 లక్షలు ఎక్సుగ్రేషియా ఇవ్వాలి . అలాగే, గాయపడిని వారికి రు . 20 వేలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎం . దామోదర్ రెడ్డి (కమలాపూర్)– గౌరవసభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను . తప్పకుండా వారు చెప్పిన విషయాల గురించి ప్రభుత్వం పరిశీలిస్తుంది .

(అంతరాయం)

శ్రీ జే .సి . దివాకర రెడ్డి – ఎక్సుగ్రేషియా ఇవ్వాలి ......

శ్రీ డి . నాగేందర్ – ప్రతి దానికి నోటు చేసుకున్నాను అనడం – ఇది రెగ్యులర్ ప్రాక్టీసు అయింది . ప్రాణాలు పోయాయి అని చెప్పుతున్నారు – ఇది చాలా దురదృష్టకరము ఇర్రెస్పాన్సిబుల్ ఆన్సర్ – వాట్ ఈజ్ దిస్ ......

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – అధ్యక్షా, ఎక్సిడెంటులో ప్రైవేటు బస్సు ఇన్‌వాల్వు అయి వుంటె, ప్రైవేటు బస్సుకు ఇన్స్యూరెన్సు వుంటుంది . వారికి ఇన్స్యూరెన్సువారు డబ్బులు ఇస్తారు . కాని ఇది ఆర్‌టిసి బస్సు కాబట్టి, ఖచ్చితంగా స్టాట్యురీ ప్రకారం చేయాలి . ఆర్‌టిసి వారు ఇన్స్యూరెన్సు కట్టరు . ఆర్‌టిసి డెఫినైట్‌గా బాధ్యత వహించాలి . ఆర్‌టిసి మేనేజమెంటు వారు రెస్పాన్సిబుల్ కాబట్టి వారికి ఎక్సుగ్రేషియా చెల్లించాలి . @ Rs. 2.00 lakhs to the deceased family members and @ Rs. 20,000 to the injured persons, the RTC management should definitely pay. It is their minimum responsibility to come to the rescue of the deceased family members. రు . 2 లక్షలు చనిపోయిన వారికి ఇవ్వకపోతే అన్యాయం అవుతుంది . క్షతగాత్రులకు రు . 20 వేలు ఇవ్వాలి . ఈరోజు కాకుంటె, రేపు ఈ హౌసులో దీని గురించి స్టేటుమెంటు ఇవ్వండి? ఇంత మంది చనిపోతే పట్టించుకోకపోతే ఎట్లా? సూమోటొగా గవర్నమెంటు స్టేటుమెంటు ఇవ్వాలి . జీరో అవర్‌లో రేజ్ చేశారు కాబట్టి రేపు అయినా సూమోటొగా స్టేటుమెంటు ఇప్పించండి అధ్యక్షా? .....

శ్రీ ఎం . దామోదర్ రెడ్డి – అధ్యక్షా, చనిపోయిన వారికి రు . 70 వేలు ఎక్సుగ్రేషియా ఇస్తున్నాము.. ఇంకా దాదాపు 37 మంది ప్రయాణీకులకు ఎవరు అయితే ఇన్‌జ్యూరీస్ అయినవారు వున్నారో వారికి మరియు మైనర్ ఇన్‌జ్యూరీస్ అయిన వారికి రు . 5 వేల నుంచి 30 వేల వరకు ఎక్సుగ్రేషియా ఇవ్వబోతున్నాము .

శ్రీ పి . వేణుగోపాలరెడ్డి – కనీసం ఒక లక్షరూపాయలు అయినా ఇవ్వండి? 70 వేలు ఏమిటి?
ఇవాళ కాకుంటె రేపు అయినా ఇవ్వండి.

(ఇంటరప్షన్ )

శ్రీ ఎం . దామోదర్‌రెడ్డి – రేపు స్టేటుమెంటు ఇవ్వమంటున్నారు – మీరు అనుమతి ఇస్తే రేపు ఇస్తాను .

మేడమ్ స్పీకర్ – అలాగే .....

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ (మహారాజ్‌గంజ్ )– అధ్యక్షా, ఇది మున్సిపల్ శాఖ మంత్రిగారికి సంబంధించింది . సబ్ సెక్షన్ 2 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ 1955 ప్రాకారం ప్రాపర్టీ టాక్సు – హౌసు టాక్సు నెలకు రెండు పర్సెంటు, సంవత్సరానికి 24 పర్సెంటు అవుతుంది . లోన్ కావాలంటె, బ్యాంకు వారు 10 పర్సెంటుకు ఇస్తున్నారు . కాని ఇక్కడ ఆలస్యం చేస్తే 2 పర్సెంటు వేస్తున్నారు . ఇది చాలా తప్పు, కాబట్టి, దీనిని ఎగ్జామిన్ చేసి, సరియైన పద్ధతిలో సవరించాలని కోరుతున్నాను .
ఉ. 10.50

ఒక బిల్లు ఉంది. 2002 నాటికి రు. 10,927. 5 నెలల వడ్డీ రు. 2,840. సంవత్సరానికి 9 వేలో, 10 వేలో బిల్లు ఉంటే సుమారు రు. 7 వేలు ఇంట్రస్ట్ అవుతుంది. ఇది ఎంత వరకూ న్యాయం? టెలిఫోన్ వాడుకుంటాము. బిల్లు కట్టకపోతే, రు. 100 పెనాల్టీతో రీకనెక్ట్ చేస్తారు. కరెంటు వాడుకుంటాము. టైంకి కట్టకపోతే రు. 100 పెనాల్టీతో రీకనెక్షన్ వస్తుంది. కానీ హౌస్ ట్యాక్స్ కట్టకపోతే, ఇంత భారీగా పెనాల్టీ వెయడం చాలా అన్యాయం. హౌస్ ట్యాక్స్ విషయంలో మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. చాలా మంది సెల్ఫ్ అసెస్‌మెంట్ క్రింద కట్టాలనుకుంటే, ఈ విధంగా ఇంత భారీగా పెనాల్టీలు వెయ్యడం సమంజసం కాదు. మరొకసారి ఈ విధానాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహన్ రెడ్డిః నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాను.

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker, this issue pertains to the Hon'ble Minister for Minorities Welfare and this will surely show how powerful our Hon'ble Minister is. The Hon'ble Minister had issued Memo No.5463, dt.6-8-2002 appointing Mr.Mohd.Basheeruddin as Assistant Secretary of Haj Committee and relieving Mr.Syed Vilayat Hussain, who was the Assistant Secretary of A.P.Minorities Finance Corporation. The said order was not implemented and Mr. Mohd. Basheeruddin was not given charge. The Hon'ble Minister was kind enough to issue one more memo dated 10-8-2002 appointing Mr.Chandrasekhar, Assistant Secretary of Minorities Welfare Department as Assistant Secretary of Haj Committee. He assumed charge but Mr.Vilayat Hussain did not give him charge. Then the Hon'ble Minister issued one more Memo dated 14-8-2002. But the said order was also not implemented. In the month of August, the Hon'ble Minister issued three memos and they were not implemented. Then the Hon'ble Minister was forced to issue G.O.Ms.No.443 dt.23-8-2002 asking Mr.Syeed Ahmed Khan, ACP of SB to assume charge as Assistant Secretary of Haj Committee. The Commissioner of Police, also being the Secretary of Haj Committee had written a letter stating that they could not spare his services and a full time employee should be appointed. Based on this, the Hon'ble Minister has issued G.O.Ms.No.29 asking for Mr.Sikander Iqbal Razvi to be given charge of Assistant Secretary of Haj Committee. He has given his joining report. The Commissioner of Police had written a letter to the Additional Commissioner asking Mr.Razvi to take charge. That order also has not been implemented.

I would like to know from the Hon'ble Minister as to whether he is going to implement his memos and G.Os. We would also like to know the reasons as to why Mr.Vilayat Hussain who is facing a criminal charge in Pune is not being removed. Why don't they appoint a full time Assistant Secretary for Haj Committee because 'Haj' is going to start in the month of January. All the work is stopped over there and so many controversies are going on. As the Hon'ble Minister is going on a pilgrimage tomorrow, I request the Hon'ble Minister to do this good thing and go.

శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్: గౌరవ సభ్యులు చెప్పింది నా దృష్టికి వచ్చింది. పోలీస్ కమీషనర్‌కు ఆదేశాలు ఇస్తాము. గవర్నమెంట్ ఆదేశాలను ఇంప్లిమెంట్ చెయ్యాలని చెబుతాము. I will ask the Police Commissioner to implement the orders. ఈ రోజే మాట్లాడతాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం అన్నదాతలకు సంబంధించిన మంత్రిగారికి సంబంధించినది. వారు లేరు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన కొనుగోలు కేంద్రాలు గత సంవత్సరం మొదలుపెట్టారు. అక్కడా, ఇక్కడా కొంత కొన్నారు. గతంలో నల్గొండ జిల్లాలో నక్రికల్‌లో ఖరీదు చేశారు. ఈ సారి లేదు. తిరుమలగిరి, దేవరకొండలలో ఖరీదు చేస్తే ఉపయోగం ఉంటుంది. ఇప్పటి వరకూ ఎకరానికి రెండు క్వింటాల్స్ వచ్చింది. రు. 18 వందలు కనీస ధర ఉంటే, వ్యాపారులు రు. 1600 అంటున్నారు. సిండికేట్ చేసుకుంటున్నారు. క్వింటాల్‌కు రు. 200, రు. 200 చొప్పున ఖతం చేశారు. రైతు అమ్ముదాం అనుకుంటే, గద్దల మాదిరిగా రైతు ఇంటి ముందు అప్పుల వాళ్లు వాలుతున్నారు. రైతు పరువు కోసం ప్రాణం తీసుకునే పరిస్థితిఉంది. ఈ విషయంలో మంత్రిగారికి రిప్రజంటెషన్ ఇచ్చారు. ఇప్పటికీ చలనం లేదు. వారు ఇవ్వకపోతే పోనీ, కేంద్ర ప్రభుత్వం నుంచి చేయిస్తే ఉపయోగిస్తుంది. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? మధ్యదళారులను పోషించడానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు? ఏమయినా చెయ్యండి. అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెట్టే పని చెయ్యవద్దు. 18 గంటల పాటు పని చేస్తారు. సీజన్ అయిన తరువాత చేస్తే ఏం ఉపయోగం? నేను ప్రత్యేకంగా రిప్రజంటేషన్ ఇచ్చాను. కనీస దాని మీద ఆలోచించకపోతే ఎట్లా? వెంటనే రియాక్ట్ అయి కొనుగోలు కేంద్రాలు తెరచినట్లయితే రైతులకు లాభం జరిగే అవకాశం ఉంటుంది.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి: నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి జె. దుర్గాంబ(మాచెర్ల): మేడమ్ స్పీకర్, మాచెర్ల నియోజక వర్గంలో విజయపురి సౌత్‌లో మత్స్యకారుల సహకార సంఘం విషయానికి సంబంధించినది. నాగార్జునసాగర్ రిజర్వాయరులో చాలా సంవత్సరాలుగా వందలాది మంది మత్స్యకారులు చేపలు పట్టడం కులవృత్తిగా చేసుకుని జీవిస్తున్నారు. 370 మంది సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. గత సంవత్సరం అక్టోబరు, 10, 11వ తేదీలలో నాగార్జునసాగర్ రిజర్వాయరులో భాగంగా జెండాపెంట, జోడుతట్లకయ్య, ఆకులతోట, ఎలుకలగుంట, ఏలేశ్వరం వంటి వేట స్థలాలలో వల వేసి , పుట్టీలు బోర్లించి, తరువాత భారీ వర్షాల వల్ల గత్యంతరం లేక మత్స్యకారుల నివాసస్థలమైన విజయపురి సౌత్‌కు చేరుకున్నారు. వెంటనే వెళ్లి వారి పుట్టీలు, వలలు చూసుకుందామనుకుంటే భారీ వర్షాల వల్ల వీలు కాలేదు. అదే సమయంలో ఎటువంటి హెచ్చరిక లేకుండా శ్రీశైలం క్రెస్ట్‌గేట్స్ ఎత్తివెయ్యడం వల్ల రిజర్వాయరులో వేట చేసే మత్స్యకారుల పనిముట్లు 300 పుట్టీలు, 30 వేల కిలోల వలలు వంటి సామగ్రి కొట్టుకుపోయింది. స్థానిక మత్స్యకారుల సంఘం ద్వారా, జిల్లా మత్స్యకారుల కార్యాలయం , ఎం.ఆర్.వొ ఆఫీసు ద్వారా, కలెక్టర్‌గారికి చెప్పాము. కానీ ఇంత వరకూ ఎటువంటి సహాయక చర్యలూ అందలేదు. ఆ మత్స్యకారులంతా ఎంతో దయనీయ స్థితిలో ఉన్నారు. రిపోర్టును కరెక్ట్‌గా తయారుచేయించి, రిలీఫ్ కమీషనర్‌కు వెంటనే పంపి, చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మత్స్యకారులు దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్నారు కనుక వెంటనే వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహా రావు: నోట్ చేసుకున్నాను. ప్రభుత్వం పరిశీలించేట్లు చేస్తాము.

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి(సిర్‌పూర్): మేడమ్ స్పీకర్, రక్షిత మంచినీటి సరఫరా పథకాల గురించి చెబుతున్నాను. సంబంధిత శాఖ మంత్రిగారు లేరు. సమాధానం ఖచ్చితంగా రావాలని మీ ద్వారా కోరుతున్నాను. తప్పకుండా చర్యలు తీసుకోవాలి. నా నియోజక వర్గంలోకోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి గ్రామంలో మంచి నీటి పథకాలు చేపట్టబడుతున్నాయి.దాదాపు

నిర్మాణాలు పూర్తయినా, చాలా వరకూ నిరుపయోగంగా ఉన్నాయి. కొద్ది కారణాల వల్ల సక్రమంగా పథకాలు నడవడం లేదు. ఆ పథకాల నిర్మాణ లోపాల వల్ల, పైప్‌లైన్స్ సరిగ్గా వెయ్యనందువల్ల, ఆ పథకాలు అన్నీ పని చెయ్యడం లేదు. ఈ సంవత్సరం వర్షాలు లేక, త్రాగు నీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నీటికి అవసరమైన నిధులు కేటాయించి, పథకాలు సక్రమంగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకునేట్లుగా చెయ్యాలని కోరుతున్నాను.

ఉ.11.00

ఇది పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఇంకా అవసరమైన చోట బోర్‌వెల్స్ వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి:- గౌరవ సభ్యురాలు చెప్పిన ప్రాబ్లమ్స్‌ను నోట్ చేసుకున్నాను. పంచాయతీరాజ్ మినిస్టర్ గారు రాగానే వారి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, మీ దృష్టికి, సభ దృష్టికి తీసుకు రావాలని అనుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ఆత్మత్యాగం చేసిన వ్యక్తి గౌరవ పొట్టి శ్రీరాములు గారు. వారి పేరుతో ఒక జిల్లాను నామకరణం చేయాలని ఈ సారి నవంబర్ 1 వతేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భాన అన్ని జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ధర్నాలు జరిగాయి. ఇది చాలా జెన్యుయిన్ డిమాండ్. తప్పనిసరిగా ప్రతి ఒక్కరమూ కూడా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఇంతటి మహనీయుడిని శాశ్వతంగా గుర్తుంచుకోవడానికి నెల్లూరు జిల్లాను పొట్టి శ్రీరాములు జిల్లాగా చేస్తే ఉపయోగం ఉంటుంది. చాలా ఆదర్శవంతంగా ఉంటుంది. అంతటి మహనీయుని గుర్తు పెట్టుకోవడానికి ఈ కార్యక్రమం చేయవలసిన అవసరం ఉందని సభా దృష్టికి తీసుకు వస్తున్నాను. అవసరం అయితే ఈ శుక్రవారం నానఫిషియల్ రిజల్యూషన్ ద్వారా ఈ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసే కార్యక్రమం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఐటిఐలలో ఖాళీగా ఉన్నటువంటి వివిధ కేటగిరీలలో పోస్టుల భర్తీకై సమర్పించిన వినతి పత్రాన్ని తమకు సమర్పిస్తున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి:- అధ్యక్షా, ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, అద్దంకి గ్రామ కాపురస్తుడు దళిత కులస్తుడు లక్ష్మయ్య గారి కు మారుడు మున్నంగి రాజవర్ధన రావు భూమి గురించి చేసుకున్న వినతి పత్రాన్ని తమకు పంపుతున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

డా.జి. కుతూహలమ్మ(వేపంజేరి):- అధ్యక్షా, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్సెస్, తిరుపతి స్పోక్స్‌మన్ ఆఫ్ ఎస్‌సి, ఎస్‌టి, డా. యు. వెంకటేశ్వర్లు సమర్పించుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట్):- మేడమ్, విద్యా వాలంటీర్స్, బిఎస్‌సి, ట్రైన్డ్ అండ్ అన్‌ట్రైన్డ్ అపాయింట్‌మెంట్స్ విషయం గురించి చేసుకున్న దరఖాస్తును తమకు పంపుతున్నాను.

(గౌరవ సభ్యురాలు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీ ఎమ్. మారప్ప(అల్లూరు):- అధ్యక్షా, కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం శ్రీ రంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ పాలుట్ల రంగస్వామి దేవస్థానం ధర్మకర్త (జీర్ణోద్ధారణ కమిటి) అయిన ఎమ్. ఎల్ల శేషయ్య మరియు జిల్లాభక్త జనం రాసుకున్న మనవిని తమకు పంపుతున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

డా. ఎమ్. తిప్పేస్వామి:- అధ్యక్షా, యూనిఫామ్ పాలసీ గురించి రిటైర్డ్ ఛీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్, నూసింగరావుపేట, అనకాపల్లి వారు సమర్పించుకున్న పిటిషన్‌ను తమకు సమర్పిస్తున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:-అధ్యక్షా, 2002 డిఎస్‌సి కి ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయులు (పిఇటి) వ్రాసుకున్న వినతి పత్రాన్ని తమకు పంపుతున్నాను.

(గౌరవ సభ్యురాలు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఎలిగేషన్స్ శ్రీ డి. కోటేశ్వర రావు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ హోమ్ గార్డ్స్ అండ్ శ్రీ ఎమ్. సుబ్బారావు, అడిషనల్ డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, విశాఖపట్నం వారు సమర్పించుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, భద్రాచలం పబ్లిక్ హెల్తు, వర్క్ చార్జ్‌డ్ ఎంప్లాయిస్ సిబ్బందికి నెలవారి వేతనములు చెల్లించు ఏర్పాటు గురించి రాసుకున్న విన్నపమును తమకు పంపుతున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజం పేట):-అధ్యక్షా, కడప జిల్లా , పెనగలూరు మండలం, రాజంపేట నియోజక వర్గానికి సంబంధించి తిరునాంపల్లి-సిరివరం రోడ్ టు పెర్ల కుంట రోడ్‌ను టేకప్ చేయడం గురించిన పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లి:- అధ్యక్షా, సమిష్టి వ్యవసాయ సహకార సంఘం లి., వానపల్లి ఖండ్రిగ సుబ్బరాజుపేట, కొత్తపేట మండలం, తూ. గో జిల్లా వారు ప్రభుత్వము వారి యొక్క భూమి లీజుపై మంజూరు చేయుట గురించి ఇచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

డా. జి. చిన్నా రెడ్డి:- అధ్యక్షా, డిఎస్‌సి 2002, మహబూబ్‌నగర్ జిల్లా నిరుద్యోగ ఉపాధ్యాయులు పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపుతు న్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను పంపిస్తున్న పిటిషన్ వడ్రంగి కార్మికులకు సంబంధించినది. ప్రభుత్వ ఉత్తర్వు నెం.9210 /ఎస్ఒఆర్.111 ని ఉపసంహరింప చేసి రాష్ట్ర వ్యాప్తంగా వడ్రంగి వారిని ఆదుకొనుట గురించిన పిటిషన్‌నను తమకు పంపిస్తున్నాను.

(గౌరవ సభ్యులు తమ పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి సమర్పించారు)

## సంతాప ప్రతిపాదనలు

## కొంతమంది మాజీ శాసనసభ్యుల మృతిపట్ల

మేడమ్ స్పీకర్:- ''ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ బల్లాడ హరియప్పడు రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ బల్లాడ హరియప్పడు గారు 1962-67 మరియు 1972-78 సంవత్సరములలో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజక వర్గమునకు రెండు పర్యాయాలు స్వతంత్ర అభ్యర్థిగా శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు.

వీరు కొంత కాలంగా అస్వస్థులుగా ఉంటూ 2002, అక్టోబరు 25 వ తీదీన మరణించారు. వీర వయసు 78 సంవత్సరములు.

2. ''ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ కృష్ణస్వామి గారు 1983-84 సంవత్సరములో రంగారెడ్డి జిల్లా వికారాబాద్ నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్య వహించారు. వీరు ఎస్.సి, ఎస్టి, సెల్ చైర్మన్‌గా పని చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, నవంబరు 2 వ తేదీన మరణించారు. వీరి వయసు 70 సంవత్సరములు.

3. ''ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ అమానుల్లా ఖాన్ గారు 1978 సంవత్సరము నుంచి 1999 సంవత్సరము వరకు హైదరాబాద్ జిల్లా చాంద్రాయణగుట్ట నియోజక వర్గమునకు ఐదు పర్యాయములు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు మంచి రాజకీయవేత్త మరియు శాసన సభా సమావేశాలలో చాలా చురుకుగా పాల్గొనెడి వారు. వీరు సెక్యులర్ విలువల కోసం, పేదల, మైనారిటీల అభ్యున్నతికి మరియు నియోజక వర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారు.

వీరు గుండెపోటుతో 2002, నవంబరు 10 వ తేదీన మరణించారు. వీరి వయసు 63 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషములు మౌనం పాటించినది)

MADAM SPEAKER: Now, tea break for ten minutes.

(The House then adjourned for tea break at 11.08 a.m.)

(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 11.31 నిముషములకు ప్రారంభమైనది)

( శ్రీ యం . వి. కృష్ణారావు గారు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

## ప్రభుత్వ బిల్లు

## 2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టాల (సవరణ) బిల్లు

SRI B.V. MOHAN REDDY: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2002."

CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2002."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో చిన్న తరహా సాగునీటి చెరువులకు మరమ్మత్తులను గురించి

శ్రీ కె. విజయరామరెడ్డి: అధ్యక్షా, సాగునీటి రంగంలో మైనర్ యిరిగేషన్ చెరువుల యొక్క పాత్ర చాలా ప్రధానమైన విషయం . మన రాష్ట్రంలో రమారమి 11 వేల పైచిలుకు మైనర్ యిరిగేషన్ చెరువులు వున్నాయి. ఈ చెరువుల ద్వారా రమారమి 30 లక్షల ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. ఈయొక్క చెరువుల నిర్మాణం రాజుల కాలంలో, బ్రిటిష్ వారి కాలంలో చేపట్టడం జరిగింది. గత 40, 50 సంవత్సరాలుగా ఈ చెరువులకు మినిమం రిపెయిర్స్ కూడా చేయని పరిస్థితి చూస్తున్నాము. అటువంటి పరిస్థితుల్లో మన ముఖ్యమంత్రి 1997 సంవత్సరంలో నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి, తద్వారా 11 వేల పైచిలుకు చెరువులకు మినిమం మెయిన్‌టెనెన్స్ క్రింద కొద్దోగొప్పో గ్రాంట్స్ విడుదల చేయడం జరిగింది. ఈ చెరువుల క్రింద ఎక్కువగా గ్యాప్ ఆయకట్ వున్న విషయం తెలియజేస్తున్నాను. గ్యాప్ ఆయకట్ సుమారు 4 లక్షల ఎకరాలు వుంది. వీటన్నింటికి సంబంధించి మినిమం రిపెయిర్స్ చేయాలనే వుద్దేశంతో, చెరువుల సమగ్ర అభివృద్ధి కోసం యాక్ట్ తీసుకువచ్చి 5 వేల చెరువులను రిపెయిర్ చేసుకున్నాము. ఆరు వేల పైచిలుకు చెరువులను యింకా రిపెయిర్ చేసుకోవలసి వుంది. ఈ ఆరు వేల చెరువులను వరల్డ్ బ్యాంక్ గ్రాంట్స్ ద్వారా మరమ్మత్తు చేయాలనే విషయం గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. '' జన్మభూమి'', ''నీరు-మీరు'' కార్యక్రమాల ద్వారా '' ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్'' ద్వారా 10 వ ఫైనాన్స్ కమిషన్ కేటాయింపుల ద్వారా చాలావరకు చెరువులను అభివృద్ధి చేసుకున్నాము. ఈ చెరువులకు సంబంధించిన సప్లయ్ ఛానల్స్, యిరిగేషన్ ఛానల్స్, ఫీడర్ ఛానల్స్, బండ్స్, స్లూయిసెస్, మొదలైన వాటిని వివిధ కార్యక్రమాల ద్వారా రిపెయిర్ చేసుకున్నాము. కానీ ఈ రిపెయిర్స్ అన్నింటికి చాలినన్ని నిధులు యివ్వడం లేదు. ఒక్కొక్క చెరువు రిపెయిర్ చేయాలంటే ఎకరానికో, హెక్టారుకో యింత అని డబ్బు యిస్తున్నాము. ఆరకంగా కాకుండా ఒక్కొక్క చెరువు రిపెయిర్‌కు ఎంత డబ్బు అవసరమో, ఆమేరకు ఎస్టిమేట్స్ వేసి , చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే తప్ప , అరకొరగా డబ్బు యిస్తే చెరువుల రిపెయిర్స్ సాధ్యం కాదు. అవి మనజాలవు. తద్వారా చెరువులు ఎక్కువగా దెబ్బతినే పరిస్థితి వుంది. గత 10, 15 సంవత్సరాలుగా చెరువులు ఎక్కువగా తెగుతున్నాయి. గతంలో చెరువులు తక్కువగా తెగేవి. ఇప్పుడు చెరువుల గట్ల మీద కర్రతుమ్మచెట్లు, నల్ల తుమ్మ చెట్లు ఎక్కువగా వుంటున్నాయి. ఆ చెట్లు విపరీతంగా పెరిగి, మానుల్లాగా తయారై, చెరువుకట్ట మీది బండలు పూర్తిగా చితికిపోయి , వర్షాలు వస్తే చెరువుకట్టలు కొట్టుకుపోతున్నాయి. కొన్నిచోట్ల చైన్ ఆఫ్ ట్యాంక్స్ అంటే గొలుసుకట్టు చెరువులు వున్నాయి. ఒక్కొక్క వాగు పరీవాహక ప్రాంతంలో 10, 12 చెరువులు నిర్మించడం జరిగింది. ఎగువన వున్న ఒక్క చెరువు తెగితే మిగతా గొలుసుకట్టు చెరువులన్నీ తెగుతున్న విషయం మనం చూస్తున్నాము. వీటి నివారణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి. ఫీడర్ ఛానల్స్, డైవర్షన్ ఛానల్స్ ద్వారా వేరే ఛానల్స్ ఏర్పాటు చేసి ఫ్లడ్స్ వచ్చినప్పుడు , ఆ నీటిని డైవర్ట్ చేసే కార్యక్రమాలు చేపట్టవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అంతే కాకుండా చెరువులకు ఎంక్రోచ్‌మెంట్స్ కూడా ఎక్కువగా వుంటున్నాయి. ఈ రకంగా చెరువులు ఎక్కువగా దెబ్బతినకుండా వుండడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వుంది. మొత్తం 11 వేల చెరువులలో 6 వేల చెరువుల సత్వర అభివృద్ధికి, వాటిని పూర్తి స్థాయిలో రిపెయిర్ చేయడానికి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని కోరుతున్నాను. ఇందుకోసం వరల్డ్ బ్యాంక్ ద్వారా ప్రయత్నం చేస్తున్నట్లుగా కనబడుతోంది. మనం సప్లయ్ ఛానల్స్‌ను ''నీరు-మీరు'' ద్వారా చేశాము. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ద్వారా కూడా

ఆ వర్క్స్ చేపట్టాము. రకరకాల కార్యక్రమాల ద్వారా చేస్తూ వస్తున్నాము. రాజుల కాలంలో చెరువుల నిర్మాణం ఎక్కువగా జరిగింది. పది సంవత్సరాల క్రితం గ్రామాలకు రోడ్లు లేకపోయినా, కరెంట్ లేకపోయినా, బడి లేకపోయినా చెరువు లేని గ్రామం అంటూ లేదని పెద్దలు చెబుతూ వుండేవారు. దీన్నిబట్టి చెరువుల ప్రాధాన్యత తెలుస్తోంది. అందువల్ల చెరువుల రిపెయిర్స్ పూర్తి స్థాయిలో వెంటనే చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ఒక కొత్త చెరువు తవ్వాలంటే వందల ఎకరాల భూమిని కేటాయించడమే కాకుండా కోట్లాది రూపాయలు కూడా ఖర్చు చేయవలసి వుంటుంది. రు. 2 కోట్లు కేటాయిస్తే ఒక్కొక్క నియోజకవర్గంలోని 70 , 80 చెరువులకు మరమ్మత్తులు చేసే అవకాశం వుంది. ఒక్క కొత్త చెరువు మంజూరు చేయాలంటే రకరకాల అనుమతులు కావలసి వుంటుంది. కానీ చెరువుల రిపెయిర్స్‌కు అటువంటి అనుమతులు అవసరం లేదు. చెరువుల అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. మా నియోజకవర్గం అంతా అప్‌ల్యాండ్ ఏరియా. అన్నీ పంచాయతీరాజ్ చెరువులు వున్నాయి. కొత్త చెరువుల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ దృష్టికి, మంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఏతంమన్నేర్, గంగంపల్లి, ముతరాశి పల్లి , ఈ మూడు చెరువుల నిర్మాణం త్వరగా చేపట్టవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. చెరువుల సమగ్రాభివృద్ధికి చాలినన్ని నిధులు మంజూరు చేయవలసిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.40

శ్రీ కె. ఇ. ప్రభాకర్: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ లోని సాగునీటి రంగంలో , చిన్న తరహా నీటిరంగం ముఖ్యస్థానాన్ని సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని 22 జిల్లాలలోని 30.22 లక్షల ఎకరాల ఆయకట్టుకు వర్తిస్తున్న 11,205 చిన్నతరహా సాగునీటి వనరులు వున్నాయి. వీటి సామర్థ్యం క్షీణిస్తున్న విషయం అందరికీ తెలుసు. ఈ సమస్య పరిష్కారానికి మన ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా రైతుల భాగస్వామ్యంతో నీటి వినియోగదారుల సంఘాలను 1997లో స్థాపించడం జరిగింది. అంతే కాకుండా ఈ రాష్ట్రంలో చిన్న నీటి వనరుల సామర్థ్యం పెంచడానికి ఎపిఇఆర్‌పి క్రింద వీటిని చేపట్టడం జరిగింది. ఎంతో కాలంగా నిర్లక్ష్యం చేయబడుతున్న నీటి వనరులను ,ప్రజలకు, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలనే వుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఎపిఇఆర్‌పి క్రింద తీసుకోవడం జరిగింది. మొదట్లో యిది ఎక్కువగా భారీ, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులకు మాత్రమే పరిమితం చేయడం జరిగింది. వరల్డ్ బ్యాంక్ అధికారులతో పదేపదే చర్చలు జరిగిన తరువాత చిన్న నీటివనరులను కూడా ఎపిఇఆర్‌పి క్రింద తీసుకోవడానికి, వరల్డ్ బ్యాంక్ వారు అంగీకరించడం జరిగింది. సుమారు రు. 225.82 కోట్లతో 4948 చెరువులను ఈ యంఆర్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగింది. దీని ప్రధాన వుద్దేశం గ్యాప్ ఆయకట్‌ను పూర్తిగా ఫిలప్ చేయాలనేది. చెరువులు సమర్థవంతంగా పనిచేసే విధంగా చేయాలనే వుద్దేశంతో , వాటి సామర్థ్యం పెంచాలనే వుద్దేశంతో 3 లక్షల 15 వేల 540 ఎకరాలను స్థిరీకరించాలనే వుద్దేశంతో ఈ ప్రాజెక్టులను తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా సాగునీటి వనరుల సామర్థ్య క్షీణతను నిర్మూలించాలనే వుద్దేశంతో కూడా వీటిని తీసుకోవడం జరిగింది. చెరువుల ఎంపికకు కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకోవడం జరిగింది. రాష్ట్రంలోని 11,205 చెరువులలో ఏ చెరువులను ఏ ప్రాతిపదికన సెలెక్ట్ చేయాలనేది మనం నిర్ణయం చేసుకున్నప్పుడు , ప్రత్యేకించి నీటి గురించి 1997లో నిర్వహణ చట్టం పరిధిలో ఏర్పడిన డబ్ల్యుఎలు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏదయినా ప్రాజెక్టు తీసుకున్నప్పుడు కంపల్సరీ నీటి సంఘాలే చేయాలనే వుద్దేశం కూడా మనం తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా జనరల్ బాడీ మీటింగ్‌లో నీటి సంఘాలవారు ఎకరాకు రు. 100 ఖర్చు చేసే విధంగా ముందుకు వస్తే అటువంటి చెరువులను తీసుకోవాలనే వుద్దేశంతో గైడ్‌లైన్స్ యివ్వడం జరిగింది. అంతే కాకుండా అక్కడున్న నీటి లభ్యత, ఆర్థిక స్తోమత, అంతేకాకుండా ఇఆర్ఆర్ 15 శాతం తగ్గని చెరువులను తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా మరమ్మత్తులన్నీ చేసిన తరువాత నీటి నిర్వహణ బాధ్యతను కూడా చేపడతామని నీటి సంఘాలు ముందుకు వచ్చిన చోట్ల ప్రయారిటీ ప్రకారం యివ్వడం జరిగింది. 4948 చెరువులను ఈరోజు రాష్ట్రంలో యంఆర్ పేరుతో తీసుకొని, అనేక చెరువులను పూర్తి చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ పథకానికి సంబంధించి కనీస మరమ్మత్తులు చేయడానికి ఏమి చేయాలనేది వచ్చినప్పుడు చెరువుకట్టలను బలపరచడం, అదేవిధంగా బండ్స్‌ను స్ట్రెంగ్తెన్

చేయడం, తూములను పున ర్నిర్మించడం, కాల్వల పునరుద్ధరణ చేయడం, అలుగులను మరమ్మత్తు చేయడం, ఇవన్నీ తీసుకోవాలని మేము సూచించడం జరిగింది. ఇవన్నీ సక్రమంగా, విజయవంతంగా చేసినందుకు రాష్ట్రంలో యిప్పటికే ఫలితాలు కనబడుతున్నాయి. రాష్ట్రంలో మా టార్గెట్ 3 లక్షల 15 వేల 540 ఎకరాలను స్థిరీకరించాలనేది. ఈ పనులన్నీ చేపట్టిన తరువాత ఈ సంవత్సరంలోనే 1 లక్షా 13 వేల 927 ఎకరాలను స్థిరీకరించడం కూడా జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అంతే కాకుండా నీటి నాణ్యత బాగుండాలనే వుద్దేశంతో కన్సల్టెంట్స్‌ను కూడా ఏర్పాటుచేయడం జరిగింది. మొబైల్ ల్యాబ్స్ కూడా మేము పెట్టుకోవడం జరిగింది. ఇవన్నీ కాకుండా ఒకె కార్డ్ సిస్టంతో డిస్‌ప్లే బోర్డ్స్ అని ఆయా గ్రామాలలో మేము పెట్టుకోవడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజు ఇంత పెద్ద ఎత్తున ఏరాష్ట్రంలో లేనివిధంగా అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురి కాబడిన ఈ చెరువుల పునర్నిర్మాణం ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే జరగడం గర్వకారణమని తెలియజేస్తున్నాను. చెరువులను బలోపేతం చేసి ఏవిధంగా సామర్థ్యం పెంచాలనే విషయంలో గౌరవసభ్యులు సూచనలు యిస్తే చేయడానికి సిద్ధంగా వున్నానని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి . గోవర్ధనరెడ్డి(మనుగోడు): అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో 11,205 మైనర్ యిరిగేషన్ సోర్సెస్ వున్నాయని, దానిక్రింద 30 లక్షల 22 వేల ఎకరాల భూమి వుంటుందని చెప్పడం జరిగింది. ఈ రోజు ఆ చెరువులను చూస్తే చాలావరకు శిధిలావస్థలో వున్నాయి. నీటి వినియోగదారుల సంఘాలని పెట్టారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌తో ఏ సంబంధం లేని విధంగా నీటి వినియోగదారుల సంఘాలు వుంటున్నాయి. ఈ సంఘాల వారు తమ యిష్టారాజ్యంగా అరకొరగా వస్తున్న గ్రాంటులను చెరువుల మరమ్మత్తులకు ఖర్చు చేయకుండా మిస్‌యుటిలైజ్ చేస్తున్నారు. వారు తమ యిష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ సంఘాలపై మైనర్ యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ అజమాయిషీ లేదు. మా నల్గొండ జిల్లాలో డిడిఆర్‌సి మీటింగ్‌లో ఈ విషయం చెప్పడం జరిగింది. వీరు సరిగా ఎస్టిమేట్స్ కూడా వేయించడం లేదు. గ్రామ సభలు పెట్టి ఏవిధంగా టేకప్ చేస్తున్నారనేది కూడా వారు చెప్పడం లేదు. ఫండ్స్ దుర్వినియోగం విషయంలో చర్చించడం జరిగింది. నేను ఈ సంఘాల వారు టేకప్ చేసిన చెరువులను స్వయంగా చూశాను. రు. 50 వేల ఖర్చు చూపుతూ, సుమారు రు. 10 వేలతో కట్టపోసి, డబ్బు మొత్తం డ్రా చేసిన సంఘటనలు కూడా వున్నాయి. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతే వారు ఎస్టిమేట్స్ తయారు చేసి, టెండర్స్ పిలిచి కార్యక్రమాలు జరుపుతారు. ఇప్పుడు టెండర్స్ లేవు. ఈ సంఘాల వారు యిష్టారాజ్యంగా ప్రవర్తించడం వల్ల ఈ చెరువులు రోజురోజుకు దిగజారుతున్నాయి. సుమారు 3 లక్షల 15 వేల ఎకరాల గ్యాప్ ఆయకట్ వుంది. ఆ గ్యాప్ ఆయకట్‌ను సరిచేయడానికి 7934 మైనర్ యిరిగేషన్ ట్యాంక్స్‌ను రు. 139 కోట్ల ఖర్చుతో 17 జిల్లాలలో తీసుకున్నట్లుగా చెప్పారు. అల్టిమేట్‌గా గ్యాప్ ఆయకట్ ఎంతో ఎసెస్‌మెంట్ సరిగా జరగలేదు. గ్యాప్ ఆయకట్‌కు సంబంధించి నేను డిస్ట్రిక్ట్ వైజ్ ఫిగర్స్ యిస్తాను. 1956లో మహబూబ్‌నగర్ జిల్లాలో 1 లక్షా 86 వేల 966 ఎకరాల భూమి చెరువుల క్రింద కల్టివేట్ అవుతూ వుండగా నేడు కేవలం 7,329 ఎకరాలు మాత్రమే కల్టివేట్ అవుతోంది. ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే చెరువుల క్రింద సేద్యం 1 లక్షా 59 వేల 637 ఎకరాలు తగ్గిపోయింది. రంగారెడ్డి జిల్లాలో 1956 నాటికి 47,384 ఎకరాలు చెరువుల క్రింద సేద్యం అవుతూ వుండగా, 1998-99 నాటికి అది 3 వేత 316 ఎకరాలు అయింది. గ్యాప్ ఆయకట్ 44 వేల ఎకరాలు వుంది. మెదక్ జిల్లాలో 1956 నాటికి 1 లక్షా 46 వేల ఎకరాలు చెరువుల క్రింద సేద్యం అవుతూ వుండగా ఈనాడు అది 11 వేల ఎకరాలు మాత్రమే వుంది. నిజమాబాద్ జిల్లాలో 56 నాటికి 1 లక్షా 7 వేల ఎకరాలు సేద్యం కాగా నేడు 18,357 ఎకరాలు మాత్రమే చెరువుల క్రింద సేద్యం అవుతోంది.

ఉ.11.50

అదే విధంగా ఆదిలాబాద్ జిల్లాలో 1956 వ సం .లో 44 వేలు ఉంటే ఈ రోజున 18 వేల ఎకరాలు మాత్రమే ఉంది. కరీంనగర్ జిల్లాలో 1,92,000 ఉంటే ఈ రోజున 42 వేల ఎకరాలు మాత్రమే ఉంది. వరంగల్ జిల్లాలో 1,99,000 ఎకరాలుంటే, ఈ రోజున 44 వేల ఎకరాలు మాత్రమే ఉంది. ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రం గతంలో ఉన్న 90 వేల ఎకరాలకు గాను ఈ రోజుకు కూడ అది

అట్లాగే ఉంది. నల్గొండ జిల్లాలో 1,10,000 ఉంటే, ఈ రోజున 25 వేల ఎకరాలు మాత్రమే ఉంది. ఈ విధంగా 84,512 ఎకరాల గ్యాప్ ఆయకట్టు ఉంది. అంతేకాకుండా మొత్తం తెలంగాణా జిల్లాలో 11 లక్షల 5 వేల ఎకరాలు 1956 లో ఉంటే ఈ రోజున 2 లక్షల 66,170 ఎకరాలు మాత్రమే ఉంది. మిగిలిన 8 లక్షల 38 వేల ఎకరాల గ్యాప్ ఆయకట్టు ఒక్క తెలంగాణా ఏరియాలోనే ఉంది. ఇవన్నీ కూడ 1998-99 యొక్క స్టాటిస్టిక్స్ నుండి తీసుకోవడం జరిగింది. ఈ విధంగా గ్యాప్ ఆయకట్టు విపరీతంగా పెరిగిపోయింది. అయితే ప్రభుత్వం మాత్రం చాల కార్యక్రమాలు చేశాం, ప్రపంచ బ్యాంకు నుండి డబ్బులు తీసుకొని వచ్చి, ఇవన్నీ చేస్తున్నామని మంత్రిగారు చెపుతున్నారు. అది వాస్తవం కాదు. ఈ రోజున కరెంట్ లేకపోవడం వల్ల, వర్షాలు పడకపోవడం వల్ల ఇప్పుడు ట్యూబ్‌వెల్స్ కల్టివేషన్ కూడా బాగా తగ్గిపోయింది. లిఫ్ట్ ఇరిగేషన్ విషయానికి వస్తే, తెలంగాణా ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద 2 లక్షల 82 వేల హెకార్లు మాత్రమే ఉంది. రాయలసీమలో 91,443 హెక్టార్లలో మాత్రమే ఉంది. ఆంధ్ర ఏరియాలో 4,36,487 హెక్టార్లు ఉంది. ఎందుకంటే కరెంట్ సరిగ్గా లేకపోవడం వల్ల బాగా తగ్గిపోయింది. కాబట్టి ప్రభుత్వం ఇప్పుడు అమలుచేస్తున్న కార్యక్రమాలు సరిపోవు. తరువాత ఇదివరలో ఏముండేదంటే మైనర్ ఇరిగేషన్ చెరువులు కానివ్వండి, మీడియం ఇరిగేషన్ చెరువులు కానివ్వండి , ప్రభుత్వం ఏదయితే బడ్జెట్ ను పెడుతుందో, అందులో డబ్బుల్ని మిగిల్చి, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసేది. ఇప్పుడు దాదాపు 40 వేల కోట్ల రూ.లు బడ్జెట్ ఉంటే, ఈ రోజున ఒక్క నయాపైస కూడ ట్యాంకుల అభివృద్ధికి, చెరువుల మరమ్మతులకు ఖర్చు పెట్టే ప్రసక్తే లేదు. ప్రతి దానికి కూడ అప్పు తీసుకొని వచ్చి, దానిని ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం ఉన్నది తప్ప ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. దీనికంతటకి కారణం ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడమే. కేవలం 4994 చెరువుల మరమ్మతులకే ఈ ప్రభుత్వం పరిమితమై, 285 కోట్ల రూ.లు ఖర్చు పెట్టారు. దటీజ్ నాట్ సఫిసియంట్. ఒక్క తెలంగాణా ప్రాంతంలోనే కొన్ని లక్షల ఎకరాల గ్యాప్ అయకట్టు ఉంది. దీనిని ఫిల్ అప్ చేసి, ఆ గ్యాప్ ఆయకట్టునంతా వ్యవసాయానికి అనువుగా చేయడానికి ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తున్నదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇది చాల ఇంపార్టెంట్ సబ్జెక్టు. సామాన్య ప్రజానీకానికి సంబంధించిన సబ్జెక్టు. తరువాత, మెట్ట ప్రాంతాల్లో కరవు ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతులకు సంబంధించిన సబ్జెక్టు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం కాంక్రీట్‌గా ఏమి చేస్తున్నదో ప్రభుత్వం ముందుకు వచ్చి చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (సంగారెడ్డి): అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతుల గురించి ఆ శాఖ మంత్రిగారు చాల బ్రహ్మాండంగా చెప్పడం జరిగింది. వాస్తవానికి అటువంటి పరిస్థితులు లేవు. ఎందుకంటే మా మెదక్ జిల్లాలో ఎక్కువుగా చెరువులపైన, కుంటలపైనే ఆధారపడి వ్యవసాయం చేసుకొంటూ ఉంటారు రైతులు . నేను ఎం .ఎల్.ఏ. అయిన తరువాత మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంట్ ద్వారా చెరువుల, కుంటల మరమ్మతులకు డబ్బులు కేటాయించిన దాఖలాలు లేవు. ఏదైన ప్రభుత్వం చేసింది అంటే నీరు-మీరు క్రింద కొన్ని కార్యక్రమాలు మాత్రమే తీసుకోవడం జరిగింది. దీంట్లో కూడ కొత్త చెరువులను త్రవ్వడం కాని, చెక్‌డ్యామ్‌లను కట్టడం కాని, పర్క్యులేషన్ ట్యాంకలను కట్టడం కాని చేయలేదు. వ్యవసాయానికి అవసరమైన ఫీడర్ ఛానల్స్‌ను కాని, డిస్ట్రిబ్యూటరీ ఛాన్సల్స్‌కు సంబంధించి ఏ రకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. నేను ఎం .ఎల్.ఏ. కాకముందు, గతంలో ఎప్పుడో మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన చెరువుల, కుంటల మరమ్మతులను చేపట్టడం జరుగుతుందంటూ ప్రభుత్వం ఒక జి.ఓ. విడుదల చేసింది. ఆ జి.ఓ. ఏమైందో తెలియదు, ఆ డబ్బులు ఏమయ్యాయో తెలియదు. అయితే ప్రజలు మాత్రం మమ్మల్ని అడుగుతున్నారు--మా చెరువుకు డబ్బులు వచ్చాయంటా, ఏమైనాయని . అప్పుడు జి.ఓ. ద్వారా విడుదల కావలసిన డబ్బులు ఇంతవరకు రాలేదు. ఇంకా ఏ రకంగానూ ఇప్పటి వరకు డబ్బులు రాలేదు. ఏదో ఎండా కాలంలో గ్రామాల్లో డీసిల్టింగ్ పాయింట్ వద్ద చెరువుల్లో పూడిక తీయడానికి గాను 50 వేలు, లక్ష రూపాయలు వరకు జిల్లాలో ఖర్చు పెట్టారు. అంతకు మించి బండ్స్‌ను స్ట్రెంథనింగ్ చేయడం కాని, ఫీడర్ ఛానల్స్‌ను సరి చేసేటటువంటి చర్యలు గాని తీసుకోలేదు. ఈ విధంగా మా మెదక్ జిల్లా సాగు నీరు లేక కరవు పరిస్థితుల్లో ఉంది. నీటికి చాల ఒత్తిడిగా ఉందని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ముఖమంత్రిగారు కూడ కరవు పరిస్థితులను చూసి, స్పందించి ఒక స్పెషల్ ప్యాకేజ్ క్రింద మెదక్ జిల్లాలో చెక్‌డ్యామ్స్ నిర్మాణం, పర్క్యులేషన్ ట్యాంకుల నిర్మాణాలను చేపట్టి ఈ జిల్లాను ఆదుకోవడానికి మంచి

ఆలోచనతో ఈ ప్యాకేజ్‌ను ప్రతిపాదించారు. ఆ స్కీమ్ ద్వారానే ఇప్పుడు నీటి నిర్మాణం జరుగుతున్నది. అయితే పాత చెరువులు, కుంటలు ఏవైతే ఉన్నాయో, వాటికి మరమ్మతులు చేయడం జరగడం లేదు. చాల కాలం నుండి ఇవి ప్రజలకు ముఖ్య జీవనాధారంగా ఉన్నాయి. నాబార్డు నిధుల సహాయంతో ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద చెక్‌డ్యామ్‌లు కట్టాలని జిల్లా నుండి ప్రపోజల్స్ పంపించడం జరిగింది. వాటికి వెంటనే ప్రభుత్వం ఆమోదం తెలిపి, ఆ పనులు కూడ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ రోజున ప్రపంచీకరణ వల్ల గాని, ఇంకొక రకంగా గాని ఈనాడు రాష్ట్రంలో అన్‌ఎంప్లాయ్‌మెంట్ బాగా పెరిగిపోతున్నది. దీనిని అరికట్టాలంటే తప్పకుండా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చి, అభివృద్ధి పరచాలి. అది చేయాలంటే ముందుగా మనం సాగునీటి సదుపాయాలను కల్పించవలసి ఉంటుంది. దీని యొక్క ప్రాధాన్యతను గుర్తించే మన పూర్వీకులు మంచి ఆలోచనతో చెరువులను, కుంటలను త్రవ్వించారు. అయితే అవన్నీ ఈనాడు పూడిక వల్ల గాని, ఇతరత్రాగాని ఉపయోగంలో లేకపోవడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడుతున్నది. కాబట్టి పాతచెరువులను, ఫీడర్ ఛానల్స్‌ను కరెక్టు చేయవలసి ఉంది. అదే విధంగా చిన్న నీటి వనరుల చుట్టు ప్రక్కల ఉన్న స్థలాల్ని రియల్ ఎస్టేట్ వారు ప్లాట్స్‌గా చేసి, అమ్ముతూ చెరువులను డిస్ట్రబ్ చేస్తుండటం వల్ల చెరువుల్లోకి, కుంటలోకి నీరు చేరడం లేదు. కాబట్టి చెరువులు, కుంటల ప్రక్కన ఎటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం జరగకుండా మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. ఫీడర్స్ ఛానల్స్‌ను, చెరువుల్ని, కుంటల్ని బాగా సంరక్షిస్తే, తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెంది, గ్రామీణ ప్రజలకు ఉపాధి లభిస్తుంది. అదే విధంగా ఈ రోజున మనం కరెంట్ కోసం చాల బాధపడుతున్నాం . దానిని ఏ విధంగా ఎదుర్కోవాలో ప్రభుత్వం ఆలోచిస్తూ ఉన్నది. అదే కనుక మనం ఫీడర్స్ ఛానల్స్, డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్‌లో ఎప్పటికీ ీ నీరు నిలిచే విధంగా తగిన మరమ్మతులు చేసి ఉన్నట్లయితే, వ్యవసాయానికి కావలసిన నీటిని వాటి నుండి డైరక్టుగా వాడుకొని, ఎటువంటి విద్యుత్ ఉపయెగించుకోకుండానే, పంటలు పండించుకోవడానికి అవకాశం ఉండేది.

అదే విధంగా ఈ రోజున మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో అనేక ఖాళీలున్నాయి. ఇన్ని ఖాళీలు పెట్టుకొని, ప్రభుత్వం ఆ శాఖ నుండి ఏ విధంగా పని తీసుకోగల్గుతుందని ప్రశ్నిస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నాను. ఖాళీలను వెంటనే భర్తీ చేసి, ఆ అధికారుల చేత చెరువుల, కుంటల మరమ్మతు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షింప చేస్తే, లేబర్‌కు కూడ పని దొరుకుతుంది. కాబట్టి ఈ రోజున అన్నిటి కంటె మైనర్ ఇరిగేషన్‌కు మనం ప్రాధాన్యత ఇవ్వాలి. కాబట్టి ఈ శాఖకు బడ్జెట్‌లో ఎక్కువుగా నిధులు కేటాయించాలి. గతంలో జారీ చేసిన జి.ఓ. ప్రకారం చెరువుల, కుంటల మరమ్మతులకు డబ్బులు కేటాయించి, తద్వారా వాటిలోకి నీరు చేరేటట్లు చేసి, ఈ కరవు కాలంలో రైతుల్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల్లోని అప్ ల్యాండ్స్‌ల్లో ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాను. మా జిల్లాకు సంబంధించినంతవరకు ఎత్తిపోతల పథకాల ఆవశ్యకత గురించి రిప్రజెంట్ చేస్తూ వచ్చాం . అయితే ఆ సిస్టమ్ లేదని, ఆ డిపార్టుమెంటే క్లోజ్ అయిపోయిందని చెపుతూ వస్తున్నారు. కాబట్టి అప్‌ల్యాండ్ ఏరియాల్లో ఎత్తిపోతల పథకాల యొక్క అవసరాల్ని ప్రభుత్వం గుర్తించి, అవసరం ఉన్న చోటల్లా నీటిని నిర్మింపచేసి, దానికి సంబంధించి మేయిన్‌టెనెన్స్‌ను స్వయంగా రైతులే చేసుకొనేటట్లుగా ఆదేశాలిచ్చినట్లయితే, రైతులు పంటలు పండించుకొనే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ రకంగా చర్యలు తీసుకొని రైతుల్ని ఆదుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.00

ఈ రకమైన కార్యక్రమాలతో ముందుకు పోతే మన రాష్ట్రంలోని రైతులను ఆదుకున్నవాళ్ల మవుతాం. కాబట్టి ఆ వైపు తీసుకువెళ్లాలి. నేను నా నియోజకవర్గంలో గ్రాంట్ డబ్బులతో _ చెక్‌డ్యామ్సు, పెర్కొలేషను ట్యాంక్సు కట్టిస్తూ ముందుకు పోతున్నాను. వాటి ద్వారా బోర్సులో నీరు, గ్రౌండు వాటర్ పెరిగే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాలలో మాత్రం దీని వల్ల రైతులకు ఊరట కలుగుతోంది. కొన్ని చెరువులు, కుంటల ద్వారా, ఫీడరు ఛానల్సు ద్వారా నీరు నింపి ఉంచినట్లయితే అన్ని రకాలుగా బాగుంటుంది. కాబట్టి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం కావాలి కాబట్టి ఆ రకంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మా జిల్లాలో కరువు వుంది. ప్రాబ్లెమ్సు ఉన్నాయి కాబట్టి ప్రత్యేక కేటాయింపులు చేయాలి. నా నియోజకవర్గంలో అమీన్‌పూర్ చెరువుకు గత 2 సంవత్సరాలుగా బడ్జెటులో కేటాయింపులు ఇచ్చారు కానీ ఫండ్సు రిలీజు చేయలేదు. నా నియోజకవర్గంలో గత 3 సంవత్సరాలుగా మైనర్ ఇరిగేషను ద్వారా ఒక రూపాయి కూడా ఖర్చు కాలేదు. కాబట్టి తప్పకుండా దీనిని దృష్టిలో ఉంచుకుని మైనర్ ఇరిగేషనుకు ప్రాధాన్యతను పెంచిననాడు తప్పకుండా మన రాష్ట్రం ముఖ్యమంత్రి గారు కలలు గన్నట్లుగా స్వర్ణాంధ్రప్రదేశ్ అవుతుంది. ఆ విధంగా రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. మైనరు ఇరిగేషనును బాగా అభివృద్ధి చేయాలి. చెరువులు నీళ్లతో నిండిననాడు రైతులకు బాగా ఉపయోగపడతాయి. ముందు ఖర్చు చేస్తే తర్వాత ఖర్చు ఉండదు. ఇవి వదలివేసి, ఉత్పత్తి రాని రంగాలలో ఎంత ఖర్చు చేసినా దాని వల్ల నష్టమే వస్తుంది. ఉత్పత్తి రంగంలో ఖర్చు చేయడం వల్ల ఉపాధి కలుగుతుంది. ఉత్పత్తి వస్తుంది. రాష్ట్ర ప్రజలందరికీ ఇది మంచి కార్యక్రమం. కాబట్టి తప్పకుండా దీనిని సీరియస్‌గా తీసుకుని, ఇంపార్టెంటు డిపార్టుమెంటు కాబట్టి దీనికి బాగా కేటాయింపులు ఇచ్చి, చెరువులు, కుంటలు వంటి వాటిని మరమ్మత్తు చేసి, ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పరచాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారిచ్చిన నోట్‌లో మొత్తం 4,948 చెరువులకి కేటాయించిన సొమ్ము 225.78 కోట్లు. తీరా చూస్తే పూర్తి చేసినవి మాత్రం 3,402. ఖర్చు చూస్తే 65 శాతం అంటున్నారు. రూ.147.51 కోట్లు ఖర్చు చేశామంటున్నారు. తమరి ద్వారా కోరేది, మంత్రి గారు స్పెసిఫిక్‌గా చెప్పాలి. 'నీరు-మీరు' కార్యక్రమంలో .. ఇదిగో మా మిత్రులు 'తేరా-మేరా' అంటున్నారు. ఈ కార్యక్రమంలో మీరు ఖర్చు చేసినదానిలో ఎంత విస్తీర్ణం అదనంగా వచ్చిందీ చెప్పమంటున్నాం. పోయిన సభలో చెప్పింది తప్పని అంటున్నాం. మీరు కరెక్టు అంటున్నారు. ఈ సంవత్సరం అసలే లేదు కాబట్టి చెప్పడానికి లేదు.

ఇంకొకటి, డబ్బు తీసుకువచ్చిందంతా అప్పుల రూపంలో తెస్తున్నాము. అప్పు పెరిగిపోతోంది. రైతుకు మాత్రం ఆదాయం పెరిగే అవకాశం లేదు. ఆయకట్టు పెరిగే పరిస్థితి లేదు. 1974లో రూ.10 కోట్ల వాటాధనం ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల సంస్థ కొరకు ఏర్పాటు చేస్తే, అప్పుడున్న సర్కారు లిఫ్టులు, ఇతర చిన్న స్కీములతో చెరువులతో ఎకరానికి రూ.500 వసూలు చేసే పరిస్థితి. అప్పుడున్న సాగుకు సంబంధించి రూ.1500 కోట్ల విలువైన పంటను రక్షించి లాభం చేసేది. దీని తర్వాత వచ్చిన పరిస్థితి రూ.75 వసూలు చేస్తామన్నారు ఎన్‌టి రామారావు గారు వచ్చాక. తర్వాత మిగిలింది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని జీఓ ఇష్యూ చేశారు. కాని ఇప్పటివరకూ ఆ డబ్బు చెల్లించేరా లేదా? అది మూత పడే పరిస్థితి వచ్చిందని అంటున్నారు. అగ్రిమెంటులో వరల్డు బ్యాంకు కండిషన్సులో భాగంగా చేస్తున్నారా? డబ్బు ఇవ్వలేక మూత వేస్తున్నారా? ఇది ఇది గ్రామీణ హరిజన, పేద రైతులకు ఉపయోగపడేది. స్పెసిఫిక్‌గా చెప్పాలి. ఇప్పుడున్న పరిస్థితులలో ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయి. శ్రీకాకుళం వంటి వెనుకబడిన ప్రాంతాలున్నాయి. వంగర మండలం స్వర్ణముఖి మీద 1976లో అప్పుడున్న వెంగళరావు గారు రూ.7 కోట్లు ఫండ్సుతో శంకుస్థాపన చేశారు. అది మద్దువలస రిజర్వాయరు. దీనికి ఇప్పటి వరకూ మోక్షం లేదు. కోట్లాది రూపాయలు కావాలి. ఇప్పుడు వస్తున్నాయా? దీనిని వెనకన బెడితే ఎట్లా? ఎందుకు జరగడం లేదు?

శ్రీ గద్దె బాబూరావు :- వేల గ్రామాలకు నీరిచ్చారు.

శ్రీ నోముల నరసింహయ్య :- ప్రత్యేకించి ఇప్పుడున్న పరిస్థితులలో మంత్రి గారు, మా జిల్లా ఇన్‌ఛార్జి గారికి చెప్పాము. నవాబ్ కాలంలో కట్టిన మామిడాల ఆయకట్టుకు సంబంధించి ఒక బ్రిడ్జి వేస్తే అది తెగింది. రిపేరు చేయించమని చిన్న నీటి పారుదల శాఖా మంత్రి గారిని కోరడం జరిగింది. స్వయంగా ఇచ్చినా ఇప్పటివరకూ అది నోచుకోలేదు. అది నారమ్ము లోపలకు రావడం లేదట, బయటకు వస్తోందట. 30 – 40 చెరువులు నింపేదానికి ఇవ్వకుండా చేస్తున్నారు. దీని వల్ల కొద్దిమందికి ప్రయోజనం చేకూరుతుందని పత్రికలలో చూస్తున్నాం. మీరు చేస్తున్న రిపేర్ల వల్ల ప్రయోజనం కలిగితే అది రైతులకు ఉపయోగపడాలి.

భద్రాచలం నియోజకవర్గంలో వి.ఆర్.పురం, సంత చెరువు, దుమ్ముగూడెం వద్ద భోజవాగు చెరువుల వంటివి అనేకం మిగిలి ఉన్నాయి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బు తెస్తున్నారు. కొద్ది మంది ప్రయోజనాల కోసం కాకుండా చిన్న నీటి పారుదల పేరుతో ఎక్కడ ఏ రకంగా ఖర్చు అవుతున్నదీ మానిటర్ చేస్తే, దీనిలో ఎంతెంత అవినీతి ఉందో బయట పడుతుంది. చేసేది తక్కువ, మేసేది ఎక్కువ. పరిశీలన చేయండి. స్పెసిఫిక్‌గా నేనెందుకు చెబుతున్నానంటే, ప్రతి సంవత్సరం ఏదో చేస్తున్నాం అంటున్నారు. అదే మట్టి తీస్తున్నాం. వర్షాలు వస్తే పూడుతోంది. వర్షాల వల్ల కూలిపోయింది, నీళ్ల అడుగున ఉంది అని చెబుతున్నాడు. దీని వల్ల నష్టం జరుగుతోంది. కాబట్టి ప్రత్యేకంగా పూడ్చునటువంటి వాటిని పూడ్చడానికి ప్రయత్నం చేయండి. ఇన్‌స్పెక్షన్సు చేస్తే అవి రైతులకు స్పెసిఫిక్‌గా ఉపయోగపడుతున్నాయా లేదా అనేది నిర్ధారించాలి. ఈ రకమైన వివరాలు మంత్రి గారు పూర్తిగా పరిశీలించి, మెటీరియల్‌తో సహా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య :- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు మైనర్ ఇరిగేషనుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, దాదాపు 30 లక్షల ఎకరాలకు సాగునీరు సన్నకారు రైతాంగానికిస్తూ అది కూడా_ఎపిఆర్ఇపి నిధుల ద్వారా రూ.598 కోట్లు తెప్పించి గ్యాప్ ఆయకట్టు పెంచినందుకు అభినందిస్తున్నాను. అదే కాకుండా ఏ గ్రామంలో చెరువు ఉంటుందో ఆ చెరువు వల్లనే ఆ గ్రామానికి భూగర్భ జలాలు అభివృద్ధి చెందడం, పశువులకు మేత దొరకడం జరుగుతుంది. చెరువులు బాగుంటే గ్రామం సుభిక్షంగా ఉంటుంది. కాబట్టి మైనర్ ఇరిగేషనుకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వవలసిన అవసరం ఉంది. మీడియం ఇరిగేషనులో వేలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టినప్పటికీ ఫలితాలు చాలా ఆలస్యంగా వస్తాయని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. మైనర్ ఇరిగేషనులో పెట్టుబడులు పెట్టినప్పటికీ ఫలితం రైతుకు చెందాలి కాబట్టి 4–5 నెలలు లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుంది. లాభం లేకుండా పెట్టుబడులు పెడితే బడ్జెటు చాలా తక్కువగా ఉంది.

మ . 12 . 10

అత్యధిక ప్రాధాన్యం మైనర్ ఇరిగేషన్‌కు ఇవ్వవలసి ఉంది . 1, 2 సంవత్సరాలు ఎపి ఆర్ ఇ పి వచ్చి చేసే విధంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికపై మైనర్ ఇరిగేషన్ చెరువుల నిర్మాణం ఏదయిదే పురాతన కాలం నుండి రాజులు, చక్రవర్తులు త్రవ్వించారో వాటిని కాపాడుకుంటూ పోతే రైతులకు ప్రయోజనం కలుగుతుంది . ఆంధ్రరాష్ట్రం వ్యవసాయకంగా విస్తరింపబడుతుంది . దీనివలన ఉపయోగం ఉంటుంది . మీద్వారా మంత్రిగారిని కోరేది వరదలు వచ్చినపుడు కడప జిల్లాలో అక్టోబరు 16, 17, 18 , తరువాత రెండురోజుల్లోనే హెలికాప్టరుపై అక్టోబరు 21, 2001 నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు వరద ప్రాంతాన్ని దెబ్బతిన్నవారిని, అన్ని ప్రాంతాలు దర్శించి రెస్టొరేషన్‌కు వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరిగింది . ఇప్పుడు కడప జిల్లాలో కరువు రావడం, సైక్లోన్ వలన నవంబరు 16 వరకు 150 పై చిలుకు చెరువులు తెగిపోయాయి . దీనికి కారణం చైన్ లింక్ ట్యాంక్స్ నిర్మాణం ఆ విధంగా జరిగింది . ఒక చెరువు తెగితే క్రింద వున్న 6 చెరువులు తెగడం మా రాయలసీమ ప్రాంతంలో ఉంది . ముఖ్యంగా కడప జిల్లాలో వరదలు వస్తే బుగ్గవంక ప్రాజెక్టు నుండి నదిలో వదిలిన నీరు రావడం వలన చాలా కుటుంబాలు నిరాశ్రయులు కావడం, అన్నమయ్య ప్రాజెక్టు కు 16వ తేదీన 20 వేల నుండి 30 వేల క్యూసెక్కులు నీరు వదలడం వలన చెయ్యేరు నది, అన్నమయ్య ప్రాజెక్టుకు డౌన్ స్ట్రీం ఉండే 4 మండలాలలో 28 వూట కాలువలు , 14 చెరువులు

ధ్వంసం అయ్యాయి . చెయ్యేరు నదివైపు గట్లు తెగి సప్లయి ఛానల్స్ స్టార్టింగ్ పాయింట్‌లో కాలువ మౌత్ ప్రాంతంలో పల్లపు ఏరియా ఉంది . అక్కడ స్ప్రింగ్ హెడ్స్ వ్యవస్థ సహజంగా ఉన్న నీటి వనరులు . ఎటువంటి పవర్ లేకుండా, గత 1428 నుండి 1720 సంవత్సరం వరకు ఆనాటికాలంలో రాజులు త్రవ్వించి పోయారు . ఇవి మొత్తం ధ్వంసం అయ్యే పరిస్థితి వచ్చింది . దీనికి పర్మినెంట్ రిస్టొరేషన్ లేకపోవడం, ఎ పి ఆర్ ఇ సి కవర్ చేసినా కొన్ని కానివి, ఆడుకూరు సప్లయి ఛానల్, మన అన్నమయ్య అత్తగారి గ్రామం . అక్కడ కూడా తెగిపోయింది . ఇక్కడ మేజర్ ఇరిగేషన్ గట్టు కడితే , కాలువ మేము క్రిందివైపుకు తయారు చేస్తామని అంటున్నారు . ఈ సమస్య వలన సుమారు 14, 28 స్ప్రింగ్ ఛానల్స్‌కు ఇబ్బంది ఉంది . ఏటి గట్టు ఎవరు కట్టాలి ? చెయ్యేరు నది ఉంటే బ్రిటిష్ కాలంలో దానిపై జగిటిగడ్డలు అని కట్టి వాటి క్రిందిభాగం నుండి కాలువ ప్రారంభం అయింది . కాలువ మాత్రం మైనర్ ఇరిగేషన్‌కు చెందింది . గట్టు మీడియం ఇరిగేషన్ చేయాలి అంటారు . ఈ సమస్య ఇద్దరూ కలుసుకుంటే తప్ప పరిష్కారం కాదని మీదృష్టికి తెస్తున్నాను . అదేవిధంగా మైనర్ ఇరిగేషన్ క్రింద నందలూరు మండలం లోని నామాలవంక, ఎస్టిమేట్స్ తప్పు వచ్చింది ప్రాజెక్టు పెరిగింది అన్నారు . నా నియోజకవర్గంలోని ఎక్కువ డ్యామేజి దాదాపు 50 చెరువులకు కలిగింది . ఈ చెరువు క్రింద వున్న గ్రామం మునిగిన పరిస్థితి ఉంది . అది చెరువు అంటారో వూరు అంటారో తెలియని పరిస్థితి . వూరు సగం కొట్టుకు పోయింది . చెరువు కట్ట దాదాపు 350 మీటర్లు కొట్టుకుపోయింది . నామాలవంకకు ఇంతవరకు రిపేర్లు చేయలేదు . టెంపరరీ రింగ్‌బండ్స్ వేస్తే, మొన్న వచ్చిన వరదలకు నీరు ఆ స్థాయికి వచ్చి తెగిపోయే పరిస్థితి ఉంది . ఇలాంటి 2, 3 ఆయకట్టు చెరువులు మంత్రిగారు రామసుబ్బా రెడ్డిగారి కానిస్టిట్యుయెన్సీలో మొన్న వచ్చిన వరదలకు ముద్దనూరు మండలం, పెరికల పాడు చెరువు, చిలమకూరు చెరువు అంటారు . పాత కాలం కడప జిల్లా మంత్రిగారు బసిరెడ్డిగారు పుట్టిన వూరు . చింతకుంట చెరువు సప్లయి ఛానల్ ముద్దనూరు మండలంలో ఉంది . ఈ మధ్య వచ్చే వర్షాలు కూడా గుడ్డిమేఘాలు మాదిరిగా వస్తున్నాయి . ఒకే ప్రాంతంలో ఎక్కువ నీళ్లు వచ్చి చెరువులు తెగే పరిస్థితి ఉంది . ఇదే మండలంలో చినదుద్యాల చెరువు తెగింది . కుందలగుంట గ్రామంలో చెరువు తెగింది . అధికారులు వచ్చి చూచినప్పటికీ దానికి రెస్పిరేషన్ చేయడంలేదు . ఈ చెరువు అక్కడ వున్న సహజ వనరని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . రెండవ సమస్య ఈ ప్రాజెక్టు క్రింద లో తట్టు ఆయకట్టుదారులు ఉన్నారు . 1423 లో మట్టిరాజుల కాలంలో రాజేంద్రవర్మ, కృష్ణదేవ రాయల మనుమడు ఆనందరాయలు నిర్మించిన కాలువలు . ఇవన్నీ చెయ్యేరుకు అనుసంధానంగా అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించడం వలన అక్కడ నుండి రావలసిన నీరు ఆగిపోయి పూర్తిగా 4 మండలాలు డ్రైగా మారిపోయాయి . 137 మంచినీటి వనరులు, 3 సిపి డబ్ల్యు స్కీములు 276 గ్రామాలకు ఫ్లోరైడ్‌రహిత వాటర్ ఇవ్వాలి . చెయ్యేరు నీరు అంటే బ్రిటిష్ కాలంలో స్టెఫెన్సన్ గారు రైల్వే ఇంజన్లకు ఈ వాటర్ టెస్ట్ చేసి అన్ని స్టీం ఇంజన్లకు చెయ్యేరు నుండి నీళ్లు వాడిన పరిస్థితి ఉంది . ఆ నీరు ఆపడం వలన 1,47,050 మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు . 3 మండలాల్లో 28 వూట కాలువలు, 9 చెరువులు డ్రై కావడం జరిగింది . అవి కరంటు అడగవు . ఎలాంటి ప్రభుత్వం నిర్మించలేదు . సహజంగా వున్న వూట కాలువలతో పాటు మంచినీటి పథకాలు పంచాయతీ వారు రు 27 కోట్లు ఖర్చుచేసి గత 10 10 సంవత్సరాల నుండి ఇన్ ఫిల్టరేషన్ బావుల ద్వారా మంచినీటిని గ్రామాలకు అందించడరం జరుగుతున్నది . ఇప్పుడు అక్కడ 3, 4 గ్రామాలకు నీరురాక నష్టపోతున్న పరిస్థితి ఉంది . నీటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ మంత్రిగారిది . కాబట్టి దీనిపై శ్రద్ధ తీసుకుని – 1427 నుండి 12 వేల ఎకరాలు సాగుచేసుకుని సంవత్సరానికి మూడుకార్లు వరి వేసుకునే రైతుల పురాతన రైతేరియన్ రైట్స్ కాపాడడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ? లేకపోతే అక్కడి రైతులు కోర్టుకు పోయే పరిస్థితి ఉంది . మీద్వారా ప్రభుత్వానికి వారు చెప్పిన విజ్ఞప్తిని తెలియజేస్తున్నాను . వారిని శాశ్వతంగా బ్రతికించే సహజ వనరులు ఏ కరంటు అవసరం లేని, ఏ మెయిన్‌టెనెన్స్ అవసరం లేని డైరెక్టుగా ఉన్న ఆయకట్టు 10 వేలు, ఇన్ డైరెక్ట్ ఆయకట్టు 18 వేలు మొత్తం 28 వేల ఎకరాల ఆయకట్టు తయారుచేయాలి . ఈ మధ్యలో చూశాను . ఒక చెరువు కడితే ల్యాండ్ ఎక్విజిషన్‌కు 800 ఎకరాలు కావలసి వచ్చింది . దాని క్రింద సాగయ్యే భూమి విస్తీర్ణం 300 ఎకరాలు . ఇటువంటివి మన సెక్రటేరియట్‌లో ఫైల్ నడుస్తున్నది . ఇలాంటి ప్రాజెక్టులను వయబిలిటీ లేని ప్రాజెక్టులుగా భావించవచ్చు . దాని క్రింద ఇంతవరకు ఒక ఎకరం కూడా

సాగు కాలేదు .  దీనివలన దిగువన ఉన్న రైతులను చంపే పరిస్థితి ఉంది .  వ్యవస్థలో ఎక్కడో పొరబాటు జరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను .  మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ మా ప్రాంతం వారి  ఆస్తులు .  38 లక్షల మంది నీటితీరువా కడుతున్నా రు .  దీనిని పంచాయతి రాజ్ వారు మైనర్ జరిగేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు .  శేషమాంబ పురం స్ప్రింగ్ ఛానల్, పెనగలూరు మండలంలో 100  ఎకరాలు  ఎన్ ఆర్ పురం స్ప్రింగ్ ఛానెల్‌ను  పంచాయతీ వద్దనుండి టేకెన్ ఓవర్ గా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు ఇచ్చారు .  మైనర్ ఇరిగేషన్ వారు దానికి  ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు .  మా జిల్లాలో ఇలాంటివి  28 ఉన్నాయి .  చెరువుల క్రింద వున్న రైతుల గోడు ఎవరు వినాలి ?  ఎవరు పరిష్కారం చేయాలి ?  దీనిపై మంత్రిగారు  సమాధానం చెప్పవలసి ఉంది .  రాష్ట్రంలో  అత్యధికంగా  చెయ్యేరు నదిలో  48 అడుగుల  స్యాండ్‌డెక్  ఉంది  ఇది 38 కిలోమీటర్ల దూరం వరకు ఉండండం వలన  4 మండలాలకు  మంచినీరు, సేద్యపునీరు  వస్తుంది .  1 లక్ష 50 వేల పై చి లుకు  జనాభా చెయ్యేరుపై ఉన్నారు .  దీనికి  ఆల్టరేషన్  ప్రపోజల్ ద్వారా  ఏ విధంగా దిగువన ఉన్న  రైతులను ఆదుకుంటారు ?  ఈ మధ్య మా జిల్లా కలక్టరు గారు వచ్చి మిమ్ములను కాపాడుతాము  అని చెప్పి  సబ్ సర్ఫేస్ చెక్ డ్యాములను,సువర్ణముఖి మీద  కూడా చూచి,  స్పెసిఫిక్‌గా  సెక్రటరీ,  ఇరిగేషన్‌కు డివో లెటరు  రాసి రైతుల  ఆవేదనను తెలియపరచడం జరుగుతుందని  అన్నారు .

మ.12.20

అదే విధంగా 9వ జన్మభూమి నుంచి 15వ జన్మభూమి వరకు గ్రామాలకు మేము వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఎక్కడైనా నీరు డ్రై కావడం, ట్రాన్స్‌పోర్టేషన్ చేయడానికి బదులు కొంత నీరు అన్నమయ్య ప్రాజక్ట్ నుంచి మంచినీటికి, సాగునీటికి ఓల్డ్ రైపేరియన్ రైట్స్  వున్న వారికి ఏర్పాటు చేస్తే బాగుంటుంది.  ఇద్దరినీ కూర్చోబెట్టి ఆల్టర్‌నేట్ ప్రపోజల్స్  చేసి, అన్నమయ్య ప్రాజక్ట్ మెయిన్ కెనాల్ నుంచి పాత రైతులు వున్న ప్రాంతానికి మంచి నీరు సేద్యపునీరు ఇవ్వడం గురించి చర్చించుకుని, వారి హక్కులను కాపాడి, వారికి న్యాయం చేయాలని కోరుకుంటున్నాను.

మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు కొన్ని చెక్ డ్యామ్‌లను కడప జిల్లాలో ఏర్పాటు చేసారు.  వాటిని రెస్టోర్ చేయడానికి కొన్ని నిధులను ఏర్పాటు చేయాలి.  మైనర్ ఇరిగేషన్‌లో కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను ప్రపోజ్ చేసారు.  9వ జన్మభూమిలో ఒంటిమిట్ట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను 70:30 చొప్పున మంజూరు చేయడం జరిగింది.  కాని నీటి తీరువ అధ్యక్షులు పని చేసినప్పటికీ వారికి పేమెంట్స్ రాలేదు.  ఆ రైతు గత 3, 4 సంవత్సరాల నుంచి తనకున్న 6 ఎకరాలను తాకట్టు పెట్టుకుని ఇబ్బంది పడే పరిస్థితి వుంది.  70:30 క్రింద 11 కిలోమీటర్ల పొడవులో 4 మీటర్లు వెడల్పు, 6 మీటర్ల లోతు కలిగిన హార్డ్ రాక్‌లో కూడా ఆయకట్టదారులు అందరూ కలసికట్టుగా చందాలు వేసుకుని 30% ఇవ్వడానికి జన్మభూమిలో ముందుకు వచ్చారు.  అటువంటి వారికి వారి పెండింగ్ బిల్స్ కూడా పే చేయలేదు, దానిని కూడా దృష్టిలో పెట్టుకుని మీరు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.  ఆ మండలానికి మండలం మొత్తం ఈ స్కీమ్ మీదే  ఆధారపడి వుంది.

మీరు కొత్తగా ప్రపోజ్ చేసిన మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్‌లో  గోవిందంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్  ఇన్‌వెస్టిగేషన్ దశలో వుంది. అటువంటివి కూడా మెట్ట ప్రాంతాలలో వున్నాయి.  ఆ ప్రాంతమంతా కటిక దరిద్రంలో వుంది.  పెనగలూరు మండలంలో 800 అడుగులు లోతుకు తవ్వి బోర్లు వేసి, ఉత్త హార్టికల్చర్ క్రాప్స్ మీదనే ఆధారపడిన 40 గ్రామాలలో గత సమ్మర్‌లో 20,000 ఎకరాలలో వేసిన నిమ్మ చెట్లు కంప్లీట్‌గా చనిపోయాయి.  700 నుంచి 800 అడుగుల లోతు త్రవ్వినప్పటికీ నీరు రాకుండా పోగ వస్తోంది.  అటువంటి కఠినమైన శిలలు కలిగిన ఆ ప్రాంతానికి ఈ స్కీమ్ ప్రపోజ్ చేసారు, ఇన్‌వెస్టిగేషన్ స్థాయిలో వుంది.  మా జిల్లాలో ఐ.డి.సి. కంప్లీట్‌గా లేదు కాబట్టి మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ ఏర్పాటు చేస్తామని మంత్రిగారు గత సభలో హామీ ఇచ్చారు కాబట్టి వెంటనే వాటిని పట్టించుకుని ప్రభుత్వం అన్నిటికంటే అత్యధిక ప్రాధాన్యత మైనర్ ఇరిగేషన్‌కు ఇవ్వాలని కోరుతున్నాను.

అదే విధంగా ఆ ఇచ్చే బడ్జెట్ కూడా రు.2 కోట్లో, రు.3 కోట్లో ఇస్తే అవి చాలవు కాబట్టి అవసరమైన నిధులను కేటాయించి సన్న కారు రైతులను కాపాడాలని కోరుతున్నాను. అక్కడ స్కీమ్స్‌పై ఎక్కువ పెట్టుబడిని పెడితే ఎక్కువ మంది రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం వుంటుందని మంత్రిగారికి మీ ద్వారా మనవి చేస్తూ, ఈ సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా అన్వేషించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.జి.శివరామి రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన జిల్లా అనంతపురం జిల్లా అని మనకందరికీ తెలుసు. ఇక్కడ అనేక ప్యాకేజెస్‌ను అనౌన్స్ చేసినప్పటికీ కనీసం 10% కూడా అభివృద్ధి చెందకపోవడం చాలా దురదృష్టకరం. ఇప్పటికే అనంతపురం జిల్లాలో తెగిపోయిన చెరువులు చాలా వున్నప్పటికీ, ఇంతవరకూ తెగిన కట్టలను గురించి పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరం.

ఈ రోజు మేజర్ ప్రాజక్ట్‌లకు ఏమి చేయాలన్నా, వాటికి డబ్బు విపరీతంగా వెచ్చించడమే కాకుండా చాలా ఎక్కువ టైమ్ పడుతున్న వాస్తవం కూడా మనకందరికీ తెలుసు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు కూడా ఎక్కువగా నిధులను కేటాయించవలసిన బాధ్యతను కూడా ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం వుంది. కన్నేకల్ మండలంలో కలేకుర్తి చెరువుకు గత జన్మభూమిలో రు.80 లక్షలు మంజూరు చేసినప్పటికీ కేవలం రు.5, 6 లక్షల వరకు మాత్రమే ఖర్చు పెట్టి ఇంతవరకూ పూర్తి చేయలేదు. ఆ ట్యాంక్‌ను మళ్లీ నాబార్డ్‌కు ఎస్టిమేషన్‌కు పంపించామని చెప్పి కాలయాపన చేస్తూండడంవల్ల, సుమారు 7, 8 సంవత్సరాలలో 4 నుంచి 500 ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం లేక రైతాంగం నష్టపోతున్న విషయాన్ని అధికారుల దృష్టికి కాని, సంబంధిత మంత్రిగారి దృష్టికి కాని తీసుకురావడం జరిగింది. ఇప్పటివరకూ దానిపైన కూడా ఎటువంటి చర్యా తీసుకోలేదు. దానిని వెంటనే చేపట్టవలసిన అవసరం కూడా వుంది.

అలాగే ఎల్లనూరు చెరువు, ఒడిమి చెరువు, గుడిసెలపల్లి, కదిరి ప్రాంతాలలో 3 చెరువులు, దామరపల్లి, గుత్తి ఏరియాలలో రామగిరి, లక్కవరం ఫీడర్ ఛానల్స్ చేసి, బండ్స్‌ను కూడా పటిష్టం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎప్పుడో శ్రీకృష్ణదేవరాయలు కాలంలో రిపేర్ చేసిన చెరువులపై ఇప్పటివరకూ ప్రత్యేక శ్రద్ధ చూపించకపోవడం చాలా దుదదృష్టకరం. వాటికి ఎంత ఎక్కువ ప్రాధాన్యతనిస్తే, చిన్న కారు రైతులకు అంత ఎక్కువగా ఉపయోగపడతాయి. సిల్ట్ తీయడం, ఫీడర్ ఛానెల్స్‌ను ఏర్పాటు చేయడం వంటి పనులను చేపట్టినట్లయితే, ఏ పనులూ లేని కాలంలో రైతులకు కొద్దో గొప్పో పనులను కల్పించే పరిస్థితి ఏర్పడుతుంది, భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం వుంది, తద్వారా బోర్లకు కాని, బావులకు కాని ఎక్కువ నీరు వచ్చి, ఆ రైతులు లాభసాటి పంటలు పండించుకునే అవకాశం వుందనే వాస్తవాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అలాగే రాష్ట్రం మొత్తం మీద అనంతపురం జిల్లాకు అత్యంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి మైనర్ ఇరిగేషన్ టాంకులకు ఎక్కువ నిధులను కేటాయించి సన్నకారు రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు నేను మెన్షన్ చేసిన చెరువులపై వెంటనే చర్యలు తీసుకుని ఇమ్మీడియట్‌గా పనులను చేపట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్‌లో కూడా చాలా చోట్ల అంతో, ఇంతో పనిచేసే వాటికి కూడా సరియైన రిపేర్లను చేపట్టే విషయంలో కూడా అధికారులు జాప్యం చేస్తున్నారు. అధికారులకు చాలాసార్లు చెప్పడం జరిగింది. మాకు సరిగ్గా బడ్జెట్ లేకపోవడంవల్ల తగిన చర్యలు తీసుకోలేకపోతున్నామని అధికారులు మాకు తెలియజేయడం జరిగింది. దయచేసి ప్రభుత్వం వెంటనే సంబంధిత ట్యాంకులకు నిధులను కేటాయించి, పనులను చేపట్టి అనంతపురం జిల్లాను ఆదుకోవలసిందిగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీమతి హైమవతీదేవి శోభ: అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. భూమి ఉపరితలంపై 76% సముద్రాలు, మహానదులు వున్నప్పటికీ అటు ఇరిగేషన్‌కు కాని, ఇటు

త్రాగడానికి కాని ఉపయోగపడని పరిస్థితులలో, ఈ రోజు భూగర్భ జలాలు ఇంకిపోతున్న తరుణంలో ముఖ్యమంత్రిగారు ఒక మంచి ఉద్దేశ్యంతో, 1997లో ఆయకట్టదారుల సంఘాలను ఏర్పాటు చేసి, అప్పటి నుంచి ఇప్పటిదాకా నీరు మీరు కార్యక్రమం ద్వారా కాని, పనికి ఆహారం పథకం ద్వారా కాని, ఎన్నో నిధులను కేటాయించి, భూగర్భ జలాలను పెంచుకోవడానికి, తద్వారా ఇరిగేషన్‌ను డవలప్ చేసుకోడానికి ఎంతో కృషి చేస్తున్నారు.

ఈ పరిస్థితులలో నేను మనవి చేసేదేమంటే, విజయనగరం జిల్లాలో అత్యధిక చెరువులు వున్నాయి. సుమారు 10,000 చెరువుల వరకు పంచాయతీరాజ్‌లో కాని, అదే విధంగా మైనర్ ఇరిగేషన్‌లో కాని వున్నాయి. అటువంటి చెరువులను బాగు చేయడానికి ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రిగారు సుమారుగా అటు రైస్ రూపంలో కాని, ఇటు డబ్బు రూపంలో కాని రు.53 కోట్ల వరకూ ఖర్చు చేసి, జిల్లాలో చాలా పనులను మంజూరు చేయడం జరిగింది. అయితే అవి ఆ జిల్లాకు వచ్చేసరికి, ఆయకట్టదారులు బాగా పనిచేస్తున్నప్పటికీ, క్యూబిక్ మీటర్‌కు రు.14 చొప్పున ఇవ్వడంవల్ల అక్కడ వున్న ఆయకట్టదారులకు రు.14 లకు జిల్లాలో మెషినరీ అందుబాటులో లేకపోవడంవల్ల, పై జిల్లా నుంచి మెషినరీ తీసుకొచ్చి ఇక్కడ చెరువుల రిపేర్లను చేస్తుండడంవల్ల వారికి గిట్టుబాటు కావడం లేదు.

అందువల్ల చెరువులు పూర్తి కాకుండా వున్నాయి. ఇప్పటికి సుమారు రు.70, 80 వేల వరకూ పనులు శాంక్షన్ అయినప్పటికీ కూడా చాలా వరకు చెరువుల పనులు పూర్తి కాకుండా వున్నాయి. దయచేసి ఈ విషయాన్ని మినిస్టర్ గారు దృష్టిలో పెట్టుకుని, అక్కడ మెషినరీ మీద పని చేసే వారికి ఛార్జ్ క్యూబిక్ మీటర్‌కు రు.14 కంటే ఎక్కువగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.12.30

మా నియోజకవర్గంలో, జిల్లాలో చిన్న చిన్న చెరువులను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆంధ్రారిజర్వాయర్, వెంగళరాయ రిజర్వాయర్ లాంటి మేజర్ ప్రాజక్టులు పూర్తైనాయి. కానీ, మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించి, మంత్రి మరియు ముఖ్యమంత్రి గార్ల దృష్టికి అనేక విషయాలు తీసుకురావడం జరిగింది. విజయరామ సాగర్‌కి హైడ్రాలిక్ క్లియరెన్స్ రావడం జరిగింది. కానీ, ఫండ్స్ ఇంతవరకు రాలేదు. దీనికి గాను కోటి రూపాయలు ఖర్చౌతాయి. వీటిని ఖర్చు చేస్తే నాలుగు వేల ఎకరాల ఆయకట్టును ఇరిగేట్ చేయడానికి వీలు ఉంటుంది. అలాగే, చిలకలగెడ్డ మినీ రిజర్వాయర్‌ని ఇన్‌వెస్టిగేట్ చేస్తున్నారు. దీనికి కూడా కోటి రూపాయల అవసరం ఉంటుంది. ఈ కోటి రూపాయలను ఖర్చు చేస్తే, మూడు వేల ఎకరాలను ఆయకట్టులోకి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, మంత్రి గారు వీటిని త్వరగా పూర్తి చేయు నిమిత్తం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మైనర్ ఇరిగేషన్‌లో చిన్న చిన్న చెరువులు మంజూరైనాయి. కానీ అక్కడ సిబ్బంది సరిపడినంత లేరు. ముఖ్యమంత్రి గారు నిధులు ఎక్కువగా మంజూరు చేస్తున్నప్పటికీ, ఇటువంటి చిన్న చిన్న లోటుపాట్ల వల్ల పనులు పూర్తికాక అడ్డంకులుగా నిలుస్తున్నాయి. ఈ విషయాలను మంత్రి గారు దృష్టిలో పెట్టుకొని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

**SRI Y. RAMAKRISHNUDU:** No doubt, this is a very important issue. But the second 304 is also very much important. I would like that this should be closed and the second 304 should also be taken up.

(Interruptions)

We are very much interested in both the subjects. Both of them are important.

**SRI K. R. SURESH REDDY:** It is very unfortunate. The discussion started at 11.15 a.m. and at 12.35 p.m., the Hon'ble Minister for Legislative Affairs is trying to curtail the discussion on the subject so that the second 304 can be taken up. I would like to submit that the second 304 is very important and if the second 304 is taken up today, we need sufficient and adequate time to point out how the smart governance is functioning. For that we request the Chair to give us ample time for discussion. At the same time, if we see the mood of the House, so many Members want to speak on the first 304. Let the Members conclude. After that the second 304 can be taken up.

**SRI Y. RAMAKRISHNUDU:** In the initial stage itself, I have said that the first 304 is very much important. It has already taken one and half-hour time. As the second 304 is also very important, I request the Chair to take it up today itself. My friend Suresh Reddy does not like to know about the smart governance. That is why indirectly they want to postpone the discussion on the subject. We want to take the opinion of all the Members and we want to brief the entire state through this House. In that sense, it is very important. That is why, if the Chair completes the discussion on the first 304 as early as possible then we can also take up the second 304 with the cooperation of the opposition Members.

**CHAIRMAN:** Once this is completed, we will take up the second one also.

**SRI K.R. SURESH REDDY:** We have given the notice for the second 304. It is we, the congress party that is questioning the government on its smart governace. The government should come forward and give us all the required information. As I said earlier, we need ample and adequate time. Kindly allow couple of Members to speak on the Minor Irrigation subject. Subsequently, if time permits then we can also have discussion on the second 304.

**SRI Y. RAMAKRISHNUDU:** Along with them, we have also given notice for the second 304. That is why we are pressing for discussion on the same. It is the property of the House. Simply one party cannot say that this should not be taken up. Though, they have given notice, we are pressing for discussion since our signatories are also there.

**CHAIRMAN:** We will complete this. If time permits we will take up the second 304 also.

(Interruptions)

Let it be first completed.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, చిన్న చిన్న సాగునీటి చెరువుల మరమ్మత్తుల గురించి చర్చించే సందర్భంలో రెండు, మూడు విషయాలు మీ దృష్టికి తెస్తాను. గత ఏడాది వచ్చిన తుఫాను వల్ల నెల్లూరు జిల్లాలో చెరువులు తెగడం, గండిపడం జరిగింది. ఇటీవల కోస్తాలో కురిసిన భారీ వర్షాల వల్ల ఇదే పరిస్థితి కొనసాగింది. గతంలో ముఖ్యమంత్రి గారు స్వయంగా పర్యటించి, తెగిన చెరువులు చూసి, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.23 కోట్లను కేటాయించడం జరిగింది. కానీ, చెరువులకు మరమ్మత్తులు చేయకుండానే కొంత మంది కొన్ని లక్షల రూపాయలను స్వాహా చేశారు. ఈ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చిందా?

ముఖ్యంగా, వెంకటగిరి,రాపూరు, గూడూరు, సూళ్లూరిపేట నియోజకవర్గాల్లో ఎన్నో చెరవులకు గండ్లు పడడం జరిగింది. మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయడం జరిగింది. కానీ, ఆయకట్టు దారులు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారున్నారని, వారికి ఆ పనులు పోకుండా ఉండాలని, ఎస్టిమేట్స్ ప్రకారంగా మంజూరైన నిధులను కూడా రాకుండా చేశారు. మా నెల్లూరు జిల్లాలో స్పెసిఫిక్‌గా ఇటువంటివి జరిగాయి. ముఖ్యంగా డెక్కిలిలో డెక్కిలి పద్ద చెరువు, సైదాపురంలో వేమలచేడు, బాలాయిపల్లిలో సుబ్రహ్మణ్యం చెరువు ఇలా ప్రతి మండలంలో, చెప్పాలంటే చాలా చెరువులు ఉన్నాయి. ఒక్క సైదాపురం,

వేములచేడుని తీసుకొంటే, దానికి నాలుగు సార్లు ఎస్టిమేట్స్ వేయడం జరిగింది. మొదట రూ.18 లక్షల చిల్లరతో వేస్తే, ఆయకట్టుదార్లు మా (కాంగ్రెస్) వారు ఉన్నారని, వారికి వర్క్స్ ఎక్కడ వస్తాయోనన్న ఆలోచనతో, టెండర్లను పిలిచినాకూడా దాన్ని నిలిపివేశారు. ముడు సార్లు ఎస్టిమేషన్స్ వేసి,రూ. 8 లక్షలు మంజూరు చేశారు. కానీ, పనులు ప్రారంభించబోయే ముందు, ఆ పనులను కూడా నిలిపివేయడం జరిగింది. మొన్న కురిసిన వర్షాలకు చెరువుల్లో ఒక్క చుక్క నీరు నిలవలేదు. దీని వల్ల గ్రామంలోని రైతులు ఇబ్బంది పడుతున్నారు. అక్కడున్న ఇన్‌ఛార్జ్ మంత్రి గారి ప్రమేయము వల్ల మంజూరైన పని చేయించకుండా నిలిపివేశారు. గిద్దలూరు లోని పెద్ద చెరువు నిమిత్తం, 14 లక్షల రూపాయలతో నీటి సంఘాలకు పనులు ఇచ్చారు. అక్కడ కాంగ్రెస్ వారు లేకపోవడం వల్ల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. మొన్న కురిసిన చిన్న పాటి వర్షానికి ఈ చెరువులన్ని తెగిపోవడం జరిగింది. ఇంకా చేసిన పనులకు బిల్లులు కూడా చెల్లించలేదు. ఎస్.సి. గారు ఇన్స్‌పెక్ట్ చేసి క్వాలిటి బాగాలేదని చెప్పిన మాట వాస్తమా? కాదా అని అడుగుతున్నాను. ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద చెరువుల రీపేర్స్‌కి ప్రాధాన్యత ఏ నార్మ్స్ ప్రకారం పాటిస్తున్నారని అడుగుతున్నాను. ఎవరిద్వారా ఈ నులు మంజూరు చేస్తున్నారు. నెల్లూరుజిల్లా కాంగ్రెస్ శాసన సభ్యులు చెప్పిన పనులు జరగడం లేదు. తెలుగుదేశం నాయకులు చెప్పిన పనులు మాత్రమే జరుగుతున్నాయని మీ దృష్టికి తీసుకురావడానికి విచారిస్తున్నాను. ఈ చెరువుల ఎంపిక ఏ పద్ధతిలో చేస్తున్నారు.

(అంతరాయం )

ఇది మాకు జరిగిన అన్యాయం. మీరు విని అర్థం చేసుకోండి. అవసరమైతే మాకు సహాయం చేయండి.

గూడూరు, వెంకటగిరి, రాపూరు, రైతాంగం వర్షాధారంగా చెరువుల ద్వారా వస్తున్న నీటిపై ఆధార పడ్డారు. ఈ చెరువుల రీపేర్స్ పూర్తిస్థాయిలో జరగితే, మళ్లీ చెరువులు నిండుతాయి. చెరువుల రేపేర్స్‌లో అవకతవకలు, అక్రమాలు జరిగాయి. అందువల్లనూ, చేసిన చెరువుల పనులు నిలిచిపోవడం వల్లనూ, రైతాంగం అన్యాయానికి గురైనారు. ఒక పర్యాయం రీపేర్స్‌కి మంజూరు చేసి, చెరువు రింగ్స్, బండ్స్‌ని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలి. తూములు, చెరువుకట్ట రీపేర్స్ బాగుపడాలన్న ఆలోచనతో ఎస్టిమేట్స్ వేస్తారు. కానీ అధికారుల ప్రమేయముతో ఈ ఎస్టిమేట్స్‌ని మార్చుడం జరుగుతోందని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

మ. 12.40

అలాగే చిట్టమూరు మండలంలో ఎన్నో చెరువులు తెగిపోవడం జరిగింది. ఎన్నో అధ్వాన్నంగా తయారైనాయి. ఎల్లసిర చెరువు, మెట్టుకోతలగుంట చెరువు, మల్లాం చెరువులకు గండ్లు పడ్డాయి. కోవూరు, తాడిమేడు, రాజపాళెం చెరువు, బుజబుజ నెల్లూరు చెరువు , సూళ్లూరు చెరువు , వెలగల పొన్నూరు, దొరవారి సత్రం అనే గొట్టం చెరువు, కుమ్మరి గుంట చెరువు, వేవలంబాక చెరువు, కల్లూరి పెద్ద చెరువు, తల్లంపాడు చెరువు, వేలికాడు చెరువు, నేలబల్లి చెరువు, నాగిరెడ్డి చెరువు, చిట్టమూరు వేగిల చెరువు, ఉప్పలమర్తి చెరువు, యాకసిరి చెరువు ఉన్నాయి. ఇంతవరకు ఈ చెరువులపై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టారు, ఏమి రిపేర్స్ చేశారు? రిపేర్స్‌కు ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? ఎన్ని బిల్లులు శాంక్షన్ చేశారు? మొన్న వర్షాలకు ఎన్ని చెరువులు తెగడం జరిగింది? దీని మీద మీరు తీసుకున్న చర్యలేమిటి? చేసిన పనులకు బిల్లులను పూర్తిగా చెల్లించారా? బిల్లులు చెల్లించినట్లైతే ఆ చెరువులు మళ్లీ తెగినట్లైతే అంటువంటి వారి మీద ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య :– వారు చెప్పినటువంటి చెరువులు నా నియోజక వర్గానికి సంబంధించినవే. అక్కడ చెరువులు రిపేర్ చేయడం జరిగింది. ఎ.పి. ఆర్.పి కి బ్రహ్మాండంగా ప్రభుత్వం న్యాయం చేసింది.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, చిన్న నీటి పారుదల చెరువులు మొత్తం మీద రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయో ఉత్తరాంధ్ర జిల్లాల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నాలలో అన్ని చెరువులు ఉన్నాయి. ఈ 3 జిల్లాలలో 70 శాతం రైతాంగం చిన్ననీటి చెరువులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. అయితే కొన్ని సంవత్సరాల నుంచి ఈ చెరువులపైన ఎటువంటి మరమ్మత్తులు జరుగలేదు. గతంలో వర్షాభావం లేకపోవడం వల్ల కొంతవరకు చెరువులలో నీరు చేరి సాగు జరిగిన సంగతి అందరికీ తెలుసు. ఐతే గత 4, 5 సంవత్సరాలుగా వర్షాభావం వల్ల చెరువులలో నీరు లేక శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల ప్రజలు పూర్తిగా కరువుతో బాధపడుతున్న సంగతి ప్రజలకు తెలుసు. ఐతే ఈ సందర్భంలో మంత్రి గారిని ఈ ప్రాంతాల పట్ల శ్రద్ధ వహించి అక్కడకు ప్రత్యేకమైనటువంటి అధికారిని పంపించ వలసిన అవసరం ఉందనీ, ఇక్కడ మనం మాట్లాడిన దానికంటే అక్కడికి వెళ్లి చూసినట్లైతే ఎక్కువ ప్రాముఖ్యత వుంటుందనీ, ఆ విధంగా అయితే తగు చర్యలు తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని మంత్రి గారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను. అందువల్ల ఒక సి.ఇ లెవల్ అధికారిని అక్కడికి పంపించి పరిశీలన జరిపించి తక్షణ చర్యలను తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో 70 శాతం రైతులు చిన్ననీటి వనరులపై ఆధారపడి భూములలో సాగు చేసుకుంటున్నారు. మరొక విషయం ఏమంటే ఈ రోజు సభలో మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు కూడా ఉన్నారు. వారు, మైనర్ ఇరిగేషన్ మంత్రి గారు ఇద్దరూ కూడా అనుసంధానంతో చేయవలసిన అవసరం ఉంది. వారిద్దరూ కలసి చేయవలసిన కార్యక్రమాలను మా జిల్లాలో చాలా ఉన్నాయి. కాబట్టి వారు దీనిని గమనించి తగు చర్యలు తీసుకోవలసిందిగా సభ దృష్టికి తెస్తున్నాను.ఈ రోజు వంశధార ఆయకట్టు పరిధిలో చాలా చెరువులు ఉన్నాయి. ఐతే వీటిపై ఎటువంటి మరమ్మత్తులు జరగడం లేదు. ఎందుకంటే ఇవి ఆయకట్టు పరిధిలో ఉన్నాయని అధికారులు కూడా దీనిపై సరైన దృష్టి పెట్టడం లేదు కాబట్టి నేను తెలిపేది ఈ వంశధార ఆయకట్టుపై కూడా ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని, అక్కడ ఉన్న చిన్ననీటి వనరులకు చెరువులకు మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఉందని గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. నా నియోజక వర్గం నర్సన్నపేటకు సంబంధించి రెండు, మూడు చెరువుల కింద సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టు వుంది. ఈ మూడు చెరువుల వద్దకు సిఇ.ని పంపించి తప్పనిసరిగా తగు విధమైన కార్యక్రమం చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా చేసినట్లైతే అక్కడి రైతులు కరువు బాధనుండి తప్పించుకునే అవకాశం ఉంది. కనుక దీనిని నోట్ చేసుకోవలసిందిగా , తగు చర్యలు తీసుకోవలసిందిగాను కోరుతున్నాను. పాతపట్నం మండలం, హసన్‌సాగర్, ఇది శ్రీకాకుళం ఉత్తరాంధ్ర జిల్లాలో అతి పెద్ద చెరువు. దీని కింద సుమారు 5 వేల ఎకరాల ఆయకట్ ఉంది దీనికి గత 50 సంవత్సరాలుగా ఎటువంటి మరమ్మత్తులు చేయలేదు. సిల్ట్ ఎక్కువై దీని కింద భూములు ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దీనికి మరమ్మత్తులను చేపట్టాలి. తర్వాత సర్వ కోట మండలం రంగసాగర్ చెరువు గత కొన్ని సంవత్సరాల నుంచి మరమ్మత్తులు లేకుండా ఉంది . దీని కింద సుమారు 5 వేల ఎకరాల ఆయకట్ వుంది. ఈ విషయమై కూడా మంత్రి గారు ఈ చెరువులను నోట్ చేసుకుని తగు చర్యలు తీసుకోవలసి ఉంది. జనుమూరు మండలం లింగాలకోట గ్రామానికి చెందిన పెద్ద చెరువు ఉంది . ఇది కూడా 5 వేల ఎకరాల ఆయకట్ కలిగి ఉంది. ఇంత పెద్ద చెరువు కొన్ని సంవత్సరాల నుంచి మరమ్మత్తులకు నోచుకోలేదు. కనుక ఈ మూడు చెరువుల కు ఒక సి.ఇ. లెవల్ అధికారిని పంపించి పర్యవేక్షించి వెంటనే తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా మా జిల్లాలో ఉన్న చిన్న చిన్న నీటి పారుదల తరహా ప్రాజెక్టులను మేము పర్యవేక్షించి, ఇన్వెస్టిగేట్ చేసి ప్రభుత్వానికి ప్రాజెక్టులను కోరుతూ ప్రతిపాదనలు పంపించడం జరిగింది. దీనికిగాను రూ 20 లేక 30 కోట్ల కంటే ఎక్కువ అవసరం ఉండదు. వాటిని పూర్తి చేసినట్లైతే దానిక్రింద 20 వేల ఎకరాల ఆయకట్ వస్తుంది. ఈ రోజు పరిస్థితులు అగమ్యగోచరంగా ఉన్నాయి. 5 లేక 6 సంవత్సరాలుగా వర్షాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం చిన్ననీటి వనరులు, ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం ఉంది. మేము మా జిల్లా నుంచి ప్రతిపాదన

కూడా హైదరాబాదుకు పంపడం జరిగింది. మంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ వహించి శ్రీకాకుళం జిల్లాకు చిన్న నీటి పారుదల శాఖ వారు, సి.ఇ ఆఫీసులో ప్రత్యేకమైన సమావేశం పెట్టి పరిశీలించి పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. 3 లేక 4 చెరువుల కింద 16 వేల ఎకరాలకు నీరు వస్తుంది కనుక మంత్రి గారు తగు దృష్టి పెట్టి కార్యక్రమం చేయాలని కోరుతున్నాను.

గతంలో ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ప్రభుత్వం ఎపిఆర్ఇపి పాజెక్టులు చేయాలి. చెరువులు మరమ్మత్తులు చేయాలని అన్నప్పటికీ కొన్ని ప్రాంతాలకే కాక మిగతా ప్రాంతాలలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎపిఆర్ఇపి ప్రాజెక్టులు మిగతా అన్ని ప్రాంతాలకు వర్తింపజేసి ఈ అన్ని ప్రాంతాలకు ఈ చెరువుల మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాను. అందువల్ల భవిష్యత్తులో కరువును ఎదుర్కొనేందుకు, రైతులకు మేలు జరగడానికి అవకాశం వుందని తెలియజేస్తున్నాను. ఈ విషయాలన్నింటిపై గౌరవ మంత్రి గారు దృష్టి పెట్టాలని కోరుకుంటూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.వెంకట రమణారెడ్డి (మెట్‌పల్లి):- అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ శాఖ కింద రాష్ట్రం మొత్తం మీద సుమారు 11 వేల చెరువులు ఉన్నాయని తెలుపడం జరిగింది. ప్రధానంగా ఈ చెరువులన్నీ కూడా నిజాం కాలం నుంచీ, కాకతీయుల కాలం నాటివి. మొత్తం చెరువులు ఏర్పాటు చేసినపుడు ఈ ప్రాజెక్టులకు నీరు ఏ విధంగా వస్తుంది, ఏ విధంగా నీటిని బంధించాలి, చెరువులలో నీటిని ఆపి వ్యవసాయానికి అనుకూలంగా మలుచుకోవాలనే విధంగా ఏర్పాటు చేయబడింది. ఐతే మారుతున్న కాలంలో ఈ చెరువులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. తూము, మత్తడి చెరువు కట్టలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గతంలో నీరు ఎక్కడ నుంచి, ఏ విధంగా వస్తున్నది చూచి ఫీడర్ ఛానెల్స్‌ని గుర్తించి చేసిన సంగతి మరచి పోతున్నారు. చెరువు మరమ్మత్తులను చేసిన తర్వాత ఈ కాల్వలను మళ్లించడం లో విఫలం అవుతున్నారు. అదే విధంగా ఈ మధ్య చెక్ డ్యామ్స్ కార్యక్రమాలు తీసుకుని ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేసి చెరువులకు నీరు రాకుండా చేస్తున్న పరిస్థితి ఉంది.
మ.12.50

ప్రధానంగా ప్రభుత్వం కొత్తగా గుట్టల ప్రక్కనే చెరువులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మధ్యనే కాంటూరు, కందకాలు, చెరువులు ఏర్పాటు చేసిన తరువాత ఈ చెరువులకు నీరు వచ్చే పరిస్థితులు లేకుండా అయినది. సుమారు రెండు మీటర్లు కాంటూరు చెరువులు త్రవ్వినా నీరు రాకుండా రైతులు ఇబ్బందులకు గురౌతున్నారు. భూగర్భ జలాలు కూడా తగ్గి పోతున్నాయి. కందకాలు రెండు మీటర్లు లోతు తీసిన ఒక్క మీటరు లోతు నుంచే ఫీడర్‌చానళ్లు ఏర్పాటు చేసి చెరువులకు ఇంతకు ముందు నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా పంచాయితీరాజ్ చెరువులు, ఇరిగేషన్ చెరువులు అనిచెప్పి అధికారులు చెరువుల మటుకే మరమత్తు చేసిన క్రింది చెరువులకు నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టడం లేదు. ఎస్టిమేట్సు చూసినట్లయితే ఫీడర్ చానల్సుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అధికారులు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన వినియోగంలోకి రావడం లేదని చెప్పి మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. మారిపోయిన పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని పంచాయితీరాజ్, ఇరిగేషన్ చెరువులు అనుకోకుండా అన్నీ చెరువులను ఒకటే శాఖ క్రిందకు తీసుకొచ్చినట్లయితే చెరువులు అన్నీటిని వినియోగించుకొని భూగర్భజలాలను అభివృద్ధి చేసేందుకు అవకాశం వుంటుంది. పంచాయితీరాజ్, మైనర్ ఇరిగేషన్ చెరువులను అన్నిటిని గొలుసు చెరువులుగా గుర్తించి వీటి అన్నిటిని ఒక యూనిట్‌గా గుర్తించి అధికారులను ఏర్పాటు చేసి పనులు సక్రమంగా చేసినట్లయితే బాగుంటుంది. నేను ఈ మధ్య నీరు, మీరు కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు చెరువులు, కుంటలు మరమత్తులతోబాటు ఫీడర్ చానళ్లకు మంజూరు లేకపోయినా రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని చేయించాను. మొత్తం వర్షా కాలంలో 2,3 రోజులు వర్షాలువల్ల నీరు వచ్చే విధంగా అయినాయి. వాటర్ మేనేజమెంటు అన్నిటిని కూడా మైనర్ ఇరిగేషన్ క్రిందకు తీసుకురావాలి. ఎఆర్‌డబ్ల్యుఎస్ వెల్సు తవ్వుతున్నారు, ఎన్నో నిధులు వెచ్చిస్తున్నాము. ఎఆర్‌డబ్ల్యుస్ వెల్సు ఎండిపోయినా మళ్లీ అదనపు భావి ఏర్పాటు చేయాలంటే ఎన్నో నిధులు వృధా అవుతున్నాయి. నీటి వినియోగంలో ప్రత్యేక శ్రద్ధ వహించి మైనర్ ఇరిగేషన్,

పంచాయితీరాజ్ చెరువులు అనుకోకుండా నీటినిచేయాలి. నీరు, మీరు కార్యక్రమం నిరంతరం కొనసాగాలని శాసన సభ్యులు అందరు ఏకఖంఠంగా కోరుతున్నారు. ఇప్పటికి కూడా మంజూరు విషయంలో సరైన ప్రాధాన్యత లేదు. నా నియోజకవర్గంలో కాచారంలో కొత్త చెరువు చేసిన తరువాత ఇప్పటికి కూడా ఒక నెల కంటే నీరు ఉండడం లేదు, సీ పేజి అయిపోతుంది. పాత చెరువు పూడిక తీసి తరువాత అక్కడ ఫీడర్ చానల్ ఏర్పాటు చేయకపోవడం వల్ల నీరు రాకుండా అయిపోయినాయి. గంగానాలా ప్రాజెక్టు క్రింద 2,500 ఎకరాల ఆయకట్టు ఉన్నది. ఈ ప్రాజెక్టుకు 30 లక్షల రూపాయలు మంజూరు విషయంలో 1 1/2 సంవత్సరాలు చేయడం అన్నది నిజంగా విచారకరం . గంగానాల ప్రాజెక్టు సుమారు 5 గ్రామాలకు సంబంధించినది. ఈ ప్రాజెక్టుకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. ఎన్నో ప్రతిపాదనలు చెరువులు, కుంటలు విషయంలో పెట్టడం జరిగింది. అవి అన్నీ కూడా తక్షణం చేపట్టాలని కోరుతున్నాను. ప్రధానంగా నీరు మీరు కార్యక్రమానికి ఖర్చు వినియోగించే పద్ధతిలో రైతులను భాగస్వాములను చేయాలి. ప్రధానంగా పంచాయితీరాజ్,మైనర్ ఇరిగేషన్ ఈ రెండింటిని ఒకే డిపార్టుమెంటు క్రిందకు తీసుకొని గొలుసు చెరువులకు అధికారులను నియమించి ఇవి అన్నీ చేపడితే విజయవంతం చేసుకోవచ్చునని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ జె. కృష్ణారావు(కొల్లాపూర్): అధ్యక్షా, కొల్లాపూర్ నియోజకవర్గంలో గూడెం, బెక్కెం, కొండూరు, వెంగంపల్లి ,వెండ్లవెల్లి , ఇలాంటి మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్, ఒక్కొక స్కీమ్ క్రింద 500 నుంచి 1,000 ఎకరాలు దాకా సాగయ్యే పరిస్థితి ఉన్నది. ఈ స్కీమ్సను 10 సంవత్సరాల క్రితం శాంక్షన్ చేయడం జరిగింది. ఈ 10 సంవత్సరాల నుంచి ఇప్పటి దాకా ఒక్క స్కీమ్ కూడా పూర్తి కాలేదు. డిడిఆర్‌సి, జిల్లా పరిషత్తు, ప్రతి మీటింగ్‌లో కూడా ఎన్నోసార్లు అడగడం జరుగుతోంది. మంత్రులతో, కలెక్టరుతో, ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావడం జరుగుతోంది. గత బడ్జెటు సమావేశంలో కూడా మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకొనిరావడం జరిగింది. దీనికి డబ్బు 90 శాతం ఖర్చు చేయడం జరిగింది. కేవలం 10 శాతం నిధులు ఇవ్వడానికి 10 సంవత్సరాల క్రింద ప్రారంభమైనా ఒక్క స్కీమ్ కూడా ఇప్పటికి పూర్తి కాలేదు. అదే విధంగా కలవరాల లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ క్రింద 10 వేల ఎకరాలు సాగుఅయ్యే అవకాశం ఉన్నది. 4 సంవత్సరాల క్రింద సర్వే చేయడానికి ఆర్డర్ ఇచ్చారు. సర్వే రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది. దానికి కూడా ఎలాంటి నిధులు ఇవ్వలేదు. శ్రీవారిసముద్రం క్రింద సంస్థానాదీశ్వరులు కట్టించినటువంటి చెరువు. కనీసం 15 గ్రామాల రైతులు బాగుపడే పరిస్థితి ఉన్నది. అటువంటి స్కీమ్ యొక్క చెరువు నింపడానికి శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి లిఫ్టు ఇరిగేషన్‌ను చేపట్టే పరిస్థితి ఉన్నది. వాటి అన్నీటిని కూడా ఎన్ని సార్లు చెప్పినా ప్రభుత్వ దృష్టికి రావడంలేదు. చిన్న, చిన్న స్కీమ్స్ పూర్తి చేయడానికి ఒక దశాబ్ద కాలం పడుతావుంది అంటే ఇప్పుడు మాట్లాడడం బాధగా వున్నది. అత్యున్నత శాసన సభలో మాట్లాడితే కూడా ప్రభుత్వానికి అరణ్యరోదనగానే వున్నది. మేము మాట్లాడేదానికి ఫలితం ఉంటే బాగుంటుంది కాని కేవలం ప్రజలు వినడానికో, చూడడానికో, మా ఎంఎల్ఏ మాట్లాడాడని చెప్పుకోడానికి అటువంటి పరిస్థితి ఉన్నది. నీరు, మీరు కార్యక్రమం క్రింద సి.సి.టి. వర్క్సు టేకప్ చేస్తున్నారు. ఉన్నటువంటి భావుల్లో నీరు తవ్వుకోడానికి రైతులకు కరెంటు కనక్షన్సు లేవు. నీరు ఉన్నటువంటి భావుల్లో అట్లాగే వృధాగా వుంటాయి. సి.సి. వర్క్సు క్రింద కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు, గుట్టలు చుట్టూ గుంటలు తీస్తున్నారు. గ్రౌండ్ లెవెల్ నుంచి హిల్ ఏరియా తీసుకుంటే మూడు లెవెల్లో కటింగ్ చేస్తున్నారు. ఇది కూడా కేవలం ప్రొక్లైన్ మిషన్సు ఉన్నటువంటి కాంట్రాక్టర్సుకు లాభదాయకం . ఇది రైతులకు ఎటువంటి ఉపయోగం లేదు. మీ దగ్గర ఉన్న స్కీమ్‌ను సమీక్షించి రైతులు భావులో నీరు తోడుకోడానికి రైతులకు విద్యుత్ కనక్షన్సు ఇవ్వడం పూర్తిగా ప్రతిరైతుకు భావికి కరెంటు ఇచ్చి నీరు వాడుకొన్న తరువాత స్కీమ్ చేస్తే బాగుంటుంది కాని ఇది సరైనటువంటి పద్ధతి కాదు. ఎన్నో వాగులు, ఒడికలు ఉన్నాయి. అటువంటి వాటికి చెరువు నిండే అవకాశం ఉన్నది. వాటికే కాకుండా కేవలం 50 వేలు, లక్ష రూపాయలతో పి.టి. కనస్ట్రక్టు చేయడంవల్ల చెరువుల్లోకి వచ్చే నీరు కూడా రాకుండా పోతుంది. ఆ చెరువు క్రింద ఆయకట్టు దారు నష్టపోయే పరిస్థితి వున్నది. వాటిని ప్రాపర్‌గా సర్వే చేసి చెరువు క్రింద ఆయకట్టుదారు నష్టం జరగకుండా చూడవలసిన అవసరం ఎంతైనా వున్నది. చిన్న, చిన్న స్కీమ్స్ ఏవి అవసరాలు ఉన్నాయో డిడిఆర్‌సి మీటింగ్స్‌లో దృష్టికి తీసుకొనివచ్చినప్పుడు రైతుల పరిస్థితి తెలుసుకొనే అవకాశం వుంటుంది. డి.డి.ఆర్.సిలు కేవలం నామమాత్రం కాకుండా సరైన నిధులు ఇచ్చి ఈ యొక్క చిన్న,చిన్న

స్కీమ్స్ పూర్తి చేసే అవకాశం కల్పించండి. స్వర్ణాంధ్రప్రదేశ్ అనుకుంటున్నాము, 20 సంవత్సరాల క్రితం శ్రీశైలం ప్రాజెక్టు క్రింద ముంపునకుగురైన రైతులకు ఇప్పటికి కూడా నష్టపరిహారం చెల్లించలేదు. ఈ పరిస్థితి ఇంత దారుణంగా వుంటే ఎన్నిటికి కూడా మనం అటువంటి లక్ష్యాలను సాధించలేము. చిన్న స్కీమ్‌కు కోటి రూపాయలు ఖర్చుతో 4 స్కీమ్స్ పెట్టి పూర్తిగా 10 సంవత్సరాలు అయినది, చాలా బాధపడవలసివున్నది, సిగ్గు పడవలసిన అవసరం వున్నది. ఇప్పటికైన మంత్రివర్యులు శ్రద్ధ తీసుకొని రైతులయొక్క సమస్యలను నెరవేర్చాలని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను.

మ.1.00

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ): అధ్యక్షా, ఎన్నడో శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన చెరువుల స్థితిగతులు, బాగోగులు గత ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదు. కాని ఈ ప్రభుత్వం ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద, నీరు–మీరు కార్యక్రమం క్రింద, పనికి ఆహార పథకం కార్యక్రమం క్రింద, నాబార్డ్‌క్రింద అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. తమరిద్వారా మంత్రిగారిని కొన్ని క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర రీజియన్‌వైజ్ ఎన్ని చిన్నతరహా నీటి పథకాలు ప్రారంభించారు? వాటికి ఎంత వ్యయం అవుతుంది? దీని ఫలితంగా ఎన్ని ఎకరాలకు అదనంగా సాగునీరు వస్తుంది? అనంతపురం జిల్లాపై ఈ ప్రభుత్వం ఎంతో ప్రేమతో ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్‌ను ప్రకటించినది. ఈ ప్యాకేజ్‌లో ఎన్ని చిన్నతరహా సాగునీటి పథకాలు ఉన్నాయి? అవి ఏ దశలో ఉన్నాయి? ఇంకా ప్రారంభించనట్లయితే వాటిని ఎప్పుడు ప్రారంభిస్తారు? అనంతపురం జిల్లాకు సంబంధించి వందమానేరు ప్రాజక్ట్ నల్లమాడ నియోజకవర్గంలో ఉన్నది. దీనిపై ముఖ్యమంత్రిగారు గతంలో హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్‌వల్ల కదిరి రూరల్, తనకల్లు, నల్లచెరువు మండలాలలోని 100 గ్రామాలకు త్రాగునీరు, 10,000 ఎకరాలకు అదనంగా సాగునీరు అందుతుంది. ఈ ప్రతిపాదనలు ఏ దశలో ఉన్నాయి? ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? సోమావతి నదీ పరీవాహక ప్రదేశంలో సాగునీటి కోసం అనేక ప్రతిపాదనలు ప్రభుత్వానికి వచ్చాయి? అవి ఏ దశలో ఉన్నాయి? వాటిని ఎప్పుడు చేపడతారు? ఈ ప్రభుత్వం 2001, 2002, 2003 సంవత్సరాల్లో ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద, నీరు–మీరు క్రింద, నాబార్డ్ క్రింద ఎన్ని నీటి పథకాలు చేపట్టింది? ఎన్ని ఎకరాలు అదనంగా వచ్చింది? పాపాగ్ని రివర్ బేసిన్‌లో ఇంతకుముందు ప్రభుత్వం ఎంతో వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రవేశపెట్టారు. అవి ప్రస్తుతం నిరుపయోగంగా పడి ఉన్నాయి. వాటిని పునరుద్ధరించవలసిన అవసరం ఉన్నది.

డా. ఎమ్. తిప్పేస్వామి: అధ్యక్షా, ఈనాడు మైనర్ ఇరిగేషన్ క్రింద రాష్ట్రంలో ఉండే ట్యాంక్స్ రిపెయిర్ చేయాలి, దానివల్ల రాష్ట్ర రైతాంగానికి ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో మనమంతా మాట్లాడుతున్నాము. ప్రభుత్వ లెక్క ప్రకారం మన రాష్ట్రంలో దగ్గరదగ్గర 11,205 ఎమ్.ఐ. ట్యాంక్‌లు ఉన్నాయి. దానివల్ల 30.22 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని ప్రభుత్వం చెబుతుంది. వాస్తవంగా అనేక కారణాలవల్ల, ఈ చెరువులన్నీ పాతవి కావటంవల్ల, పూడికవల్ల, కొందరు ఈ చెరువులను కూడా ఆక్యుపై చేయటంవల్ల ఇందులో 1 / 4 సాగుబడి తగ్గిందనేది వాస్తవం. దీనిని గుర్తించి ప్రభుత్వం ఎమ్.ఐ. ట్యాంక్‌లను రిపెయిర్ చేయాలి. రాష్ట్ర రైతాంగానికి నీరందించాలనే ఉద్దేశ్యంతో వరల్డ్‌బ్యాంక్‌నుండి అప్పుతెచ్చి మేజర్ ట్యాంక్స్, మైనర్ ట్యాంక్స్ రిపెయిర్‌కు పూనుకొనటం జరిగింది. వారి లెక్కల ప్రకారం అయితే దగ్గరదగ్గర రాష్ట్రంలో ఉండే 11,205 ఎమ్.ఐ. ట్యాంక్‌లలో కేవలం 4,948 చెరువులు మాత్రమే రిపెయిర్ చేయాలని ప్రభుత్వం ఒక జి.ఓ. ఇచ్చింది. దగ్గరదగ్గర రూ.225 కోట్లు దీనిపై ఖర్చుచేయాలని ప్రభుత్వం నిర్ణయించినది. ఇప్పటివరకు ఎంత ఖర్చు అయినది? ఎన్ని ట్యాంక్స్ రిపెయిర్ చేశారు? మిగిలిన ట్యాంక్స్‌కు రిపెయిర్స్ ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? మొత్తం 11,205 చెరువులను ఎప్పటిలోగా రిపెయిర్ చేస్తారు? డబ్బు ఎక్కడనుండి తీసుకువస్తారు? డబ్బు ఎంత వెచ్చించే అవకాశం ఉన్నవనే ప్రశ్నలకు మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలి. రూ.225 కోట్లలో చాలా భాగం వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు ఇవ్వటం జరిగింది. రూ.14 లక్షలు వరకు టెండర్ పిలవకుండా, ఏవిధమైన నిబంధనలు లేకుండా వారికి ఇవ్వటానికి అవకాశం ఉన్నది. ఈ కారణంవల్ల ఈ డబ్బు చాలావరకు ఉపయోగపడకుండా

పోయింది.  రూ.14 లక్షలవరకు ఎటువంటి టెండర్ లేకుండా కాంట్రాక్టర్స్‌కు ఇవ్వటంవల్ల ఈ డబ్బు చాలావరకు వృథా అయినదనే వాదన ఉన్నది.

నా కాన్‌స్టిట్యుయెన్సీలో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కట్టిన మూడు చెరువులు ఉన్నాయి.  ఈ చెరువులు నిర్మించి 15 సంవత్సరాలు దాటినది.  ఈ చెరువుల క్రింద 6,000 ఎకరాలు సాగుకావలసి ఉన్నది.  అయితే చెరువులు నిర్మించి కాలవలు త్రవ్వనందున పూర్తిస్థాయిలో భూమి సాగులోకి రాలేదు.  ఇవి పలమనేరు కాన్‌స్టిట్యుయెన్సీలో  మొగలిచెరువు, తుంబచెరువు, బూటాలవంక చెరువులు.  సుమారు రూ.5 కోట్లు ఖర్చుపెట్టి కాలువల త్రవ్వని కారణంగా ఇప్పటివరకు 6,000 ఎకరాల్లో  రైతులకు నీరందకుండా పోయింది.  కనీసం ఇప్పటికైనా బంగారుపాలెం ఏరియాలోని, పలమనేరులలోని చెరువులకు రిపెయిర్ చేయిస్తారా?  ఆ 6,000 ఎకరాలకు నీరు అందిస్తారా, లేదా?  మన రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు అనువైన నదులు ఎన్నో ఉన్నప్పటికీ లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు రూ.2 కోట్లు, రూ.3 కోట్లు ఖర్చు చేయనందువల్ల నీరంతా వృథా అవుతున్నది.  బైరెడ్డిపల్లి మండలంలో కేవలం రూ.3 కోట్లు ఖర్చుపెడితే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ద్వారా అన్ని ట్యాంక్స్ నిండి ప్రతి సంవత్సరం కరువురాకుండా ఉండే పరిస్థితి ఉన్నది.  టైగా నదిపై లిఫ్ట్ ఇరిగేషన్ స్టార్ట్ చేస్తే వాటర్ బయటకు వచ్చి బైరెడ్డిపల్లి మండలంలోని చెరువులన్నీ నిండుతాయి.  మంత్రిగారు గుర్తుంచుకుని దానిని కూడా పూర్తిచేయాలి.  వెం గళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన మూడు చెరువులకు కాలువలు త్రవ్వి 6,000 ఎకరాలకూ సాగునీరు అందివ్వాలని మరొక్కసారి కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:  అధ్యక్షా, ఈనాడు  చిన్ననీటి వనరులు, చెరువులు, కుంటలపై చర్చ జరుగుతున్నది.  మన రాష్ట్రంలో నూటికి 70% మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు.  మన రాష్ట్రంలో నీటి వనరుల ఆవశ్యకత ఎంతో ఉన్నది.  నీరు లేకుండా వ్యవసాయం లేని పరిస్థితి ఈనాడు ఉన్నది.  20 సంవత్సరాల పూర్వం నిర్మించిన చెరువులు, కుంటలపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించకుండా క్రొత్తక్రొత్త ప్రోగ్రామ్స్‌పెట్టి నీటికి అరకొర నిధులు కేటాయిస్తున్నది.  ఏజన్సీప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి కావాలంటే నీటి వనరుల ఆవశ్యకత ఈనాడు ఎంతైనా ఉన్నది.  ముఖ్యంగా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అనేక చెరువులు, కుంటలు 10, 15, 20 సంవత్సరాల క్రితం నిర్మాణమై ఈనాటికీ అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నవి అనేకం ఉన్నాయి. ముఖ్యంగా వాజేడు మండలం విప్పగూడెం గ్రామంలో చిన్ననీటి ట్యాంక్ ఒకటి ఉన్నది.  ప్రక్కన ఉన్న అడవినుండి వెళుతున్న కాలువ ఇటు మలపమని అనేక పర్యాయాలు చెప్పినా దాని విషయంలో అధికారులు శ్రద్ధ చూపటంలేదు.  చెరువు కట్టినప్పటికీ నిరుపయోగంగా ఉన్నది.  వాజేడు మండలంలోని కొంగాల చెరువు క్రింద ఎంతో ఆయకట్టు ఉన్నది.  అడవినుండి వచ్చే వాటర్ అటువైపు మలిపితే ఎంతో ఉపయోగమని ఎప్పటినుండో చెబుతున్నాము.  దానిని కూడా మలపవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా వెంకటాపురం మండలం సీతారాంపురం ఒక గిరిజన గ్రామం.  గ్రామస్తులు గతంలో ఎప్పుడో అందరూ కలసి ఆర్థిక సహాయం చేసి నిర్మించిన చెరువు ఉంది.  దానిని స్ట్రెంగ్థెన్ చేస్తే 200 ఎకరాలకు సాగునీరు వస్తుందని ఆ ప్రాంత రైతులు చెబుతున్నారు.  అదేవిధంగా ముత్రానిగూడెం, అబ్బాయిగూడెంలలోని చెరువులను కూడా అభివృద్ధి చేయని పరిస్థితి ఉన్నది. అదేవిధంగా చర్ల మండలంలోని తాలిపేరు రైట్ కెనాల్‌ను, ఊటకుంట చెరువు (గన్నవరం) నింపితే సుమారు 15 ఎకరాలకు సాగునీరు వస్తుందని గిరిజన రైతాంగం చెబుతున్నారు.

మ.1.10

అట్లాగే దుమ్ముగూడెం మండలంలోని బోసివాగు చెరువును నిర్మాణం చేస్తే దానివల్ల వెయ్యి ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశముంది. దీనికి కూడాగత జలయజ్ఞం సందర్భంగా  అరకొర నిధులతో మరమ్మతుల చేపట్టారు. అదేవిధంగా దుమ్ముగూడెం

మండలంలోని కె.వీరభద్రవరం  చెరువులో నీరుంది. కాని దానికి  లిఫ్ట్ వేసిఅవసరమైన మరమ్మతులు చేసి ఇంకా స్ట్రెంగ్తెన్ చేసినట్లయితే దాదాపు మూడు నాలుగు వందల ఎకరాలు సాగులోకి వస్తుంది. చింతూరు మండలంలోని గిరిజన గ్రామాలైన కందిగొడ్ల, ఇరకం చెరువులకు మరమ్మతుల నిమిత్తం కూడామంజూరయ్యాయి.  వెంటనే మరమ్మతులు చేసినట్లయితే కొన్ని వందల ఎకరాలు సాగులోకి వస్తుంది. అదేవిధంగా  కూనవరం మండలంలోని లింగాపురం ఫీల్డ్ ఛానల్‌కు మరమ్మతులు చేపట్టవలసివుంది. ఇంకా ఆదే మండలంలోని  పెద్ద అరకూరు చెరువు, వియ్యాపురం మండలంలోని రామవరం చెరువు వుంది. ఈ చెరువును అటు మైనర్ ఇరిగేషన్ వారు ఇటు పంచాయతిరాజ్  వారు ఇది మాది కాదంటే మాది కాదని  ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల దాదాపు 20 ఏళ్ల నుండి మరమ్మతులకు నోచుకోక  నిరుపయోగంగా పడివుంది.  అదేవిధంగా జానకి చెరువును కూడా స్ట్రెంగ్తెన్ చేయవలసివుంది. ఈ విధంగా నా నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని అనేకచెరువులను గత 20 ఏళ్ల నుండి పట్టించుకోకపోవడం మూలాన అవి నిరుపయోగమయ్యే స్థితికి చేరుకున్నాయి. వీటన్నిటికీ కనీసం ఇప్పుడైనా మరమ్మతులు చేపట్టినట్లయితే దాదాపు కొన్ని వేల ఎకరాలు సాగులోకి వచ్చి గిరిజన గ్రామాలలోని ప్రజలు అభివృద్ధి చెందే అవకాశముంది. కాబట్టి మైనర్ ఇరిగేషన్ శాఖామాత్యులు నా నియోజకవర్గంలో 20 ఏళ్లుగా ఎటువంటి మరమ్మతులకు నోచుకోని చెరువులనన్నింటినీ మరమ్మతులు చేయించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబురావుః అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో చిన్న చిన్న చెరువులు వేల సంఖ్యలో వున్నాయి. ముఖ్యంగా విజయనగరం జిల్లాలోనే పంచాయతిరాజ్ చెరువులు 10,600  వున్నాయి.  అటు రెండు వర్షాలు పడితే అవి నిండిపోయి తెగిపోతాయి. వర్షాలు పడకపోతే పూర్తిగా ఎండిపోయి కరువుకు నిలయాలుగా మారిపోతాయి. శ్రీకాకుళం జిల్లాలోని మడ్డువలస రిజర్వాయర్‌ను 1974లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు గారు ఏడు కోట్ల రూపాయలతో శంఖుస్థాపన చేస్తే ఈ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు రు.127 కోట్లతో పూర్తి చేసి 6,800 ఎకరాలకు నీరందించడం జరిగింది. ఈ విషయం తెలుసుకోకుండా ఒక జాతీయ పార్టీకి సంబంధించినగౌ. సభ్యులు శ్రీ నరసింహులు గారు వంగర మండలంలోని మడ్డువలస రిజర్వాయర్‌ను ఇంకా పూర్తి చేయలేదని ప్రశ్నిస్తూ ఒక చీటీని పంపించడం ధర్మం కాదని తెలియజేస్తున్నాను. ఆ రిజర్వాయర్‌ను పూర్తి చేసి 6,800 ఎకరాలతో పాటు క్రితం నెలలో ఇంకా మూడు వేల ఎకరాలకు కూడా నీరిచ్చి మొత్తం పదివేల ఎకరాలకు పైగా సాగులోకి తీసుకువచ్చిన విషయం తెలియకుండా ఆయన ఆవిధంగా మట్లాడడం మంచిది కాదు. అసలు ఆయనకు వంగర ఎక్కడుందో, మడ్డువలస ఎక్కడుందో కూడా తెలియకుండా అసలు వాటిని ఆయన ఏనాడూ  చూడకుండా ఈవిధంగా మాట్లాడడం  సమంజసం కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. మద్ది వలస రిజర్వాయర్‌ను రూ.127 కోట్లతో పూర్తిచేసి దాదాపు 10,000 ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ముఖ్యమంత్రిగారికిఈ సందర్భంగా  కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.  అదేవిధంగా నా నియోజకవర్గంలోని నిద్దాం గ్రామంలోని సింగ్‌సాగరంను ముఖ్యమంత్రిగారే స్వయంగా సందర్శించటం జరిగింది.  దానికి 125 మీటర్ల దూరంలో ఒక ఫీడర్ ఛానల్‌ను ఏర్పాటుచేసినట్లయితే 300 ఎకరాలకు ఆయకట్టు వస్తుంది.  అక్కడ ఉన్న చెరువులన్నింటికీ 100, 200 మీటర్ల దూరంలో ఫీడర్ ఛానల్‌ను ఏర్పాటుచేసినట్లయితే ఆ చెరువులన్నీ ఎప్పుడూ నీటితో నిండి ఉంటాయి.  వీటిని దృష్టిలో పెట్టుకుని ఆ చెరువుల తాలూకూ కాలువలనుండి ఫీడర్ ఛానల్‌ను ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. అదేవిధంగా వాతపల్లి రిజర్వాయర్ పూర్తి అయితే దానివలన అక్కడ ఉన్న చిన్నచిన్న చెరువులన్నీ నీటితో నిండిపోతాయి.  దానితో అక్కడ కొన్నివందల ఎకరాల ఆయకట్టు సాగులోకి వచ్చే అవకాశం ఉన్నది.  కాబట్టి ఆ చెరువులన్నింటికీ ఫీడర్ ఛానల్స్‌ను ఏర్పాటుచేయవలసిన అవసరం ఉన్నదని తెలియచేస్తున్నాను.

శ్రీ జి. గడ్డన్న(ముత్తోల్):  అధ్యక్షా, ఈ మైనర్ ఇరిగేషన్ చాలా ఇంపార్టెంట్ సబ్జక్ట్ .  ఇది కర్షకులకు సంబంధించిన సబ్జక్ట్. ఇక్కడ ఉన్నవారిలో దాదాపు 90% మంది కర్షకులనుండి వచ్చినవారే.  నేను ఈ సందర్భంగా మంత్రిగారినికాని ముఖ్యమంత్రి గారినికాని  సవాలు అడిగి జవాబు చెప్పమని కోరటంలేదు.  మనమంతా కర్షకులను వెన్నుముకలుగా భావిస్తాము.  ఎన్నికలలో కూడా మనం కర్షకులను వెన్నుముకలని చెప్పి ఎన్నికల్లో విజయం సాధించాము.  కాని ఈనాడు రైతులకు సంబంధించిన

సమస్యలమీద మనం సరియైన చర్యలు తీసుకోవటంలేదని నాకనిపిస్తోంది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన నీరు–మీరు కార్యక్రమాన్ని అందరూ ఆహ్వానించారు. కాని ఆ కార్యక్రమం సక్రమంగా జరగటంలేదని బాధపడుతున్నాను. ఈనాడు మన రాష్ట్రంలోని ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో కలిపి మొత్తం 30 లక్షల ఎకరాలు మైనర్ ఇరిగేషన్ క్రింద సాగవుతున్నదని చెప్పటం జరిగింది. కాని ఈనాడు చూస్తే అందులో ఎన్ని లక్షల ఎకరాలవరకు సాగవుతుందో మనందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. రైతు సమస్యలపట్ల మన అసెంబ్లీ సక్రమంగా స్పందించటం లేదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. మనం ప్రశ్నలు వేసినప్పుడు వాటికి జవాబు చెప్పటంలో మంత్రులు సరైన విధంగా స్పందించకుండా తప్పించుకోవాలని చూస్తుంటారు. అందువలన మనందరం రైతుల సమస్యలపట్ల సరైన శ్రద్ధతో చర్చించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరమున్నదని తెలియచేస్తున్నాను.

మ 1.20

నాకు తెలిసినంతవరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కూడా నూటికి 25 శాతం , ఎక్కువలో ఎక్కువగా 30 శాతం కన్నా ఎక్కువ సాగు చెరువుల క్రింద లేదని విషయం మన ముందున్న రిపోర్టుల ద్వారా తెలుస్తోంది. గతంలో నిజాం కాలంలో త్రవ్విన చెరువుల క్రింద 70 శాతం భూమిని సాగులోకి తీసుక రావడానికి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని, అదే విధంగా కడియం శ్రీహరిగారిని కోరుతున్నాను. నేను ఈ చెరువుల గురించి రెండు, మూడు విషయాలు చెప్పదలుచుకున్నాను. అధ్యక్షా, మీరు కూడా రైతు బిడ్డే కాబట్టి బాగా వినాలి. చెరువుల్లో వుండే బేషరం చెట్లు మూలంగా నీరు ఎక్కువ మొత్తంలో నిల్వ వుండడానికి అవకాశం లేకుండా పోయింది, చెరువుల్లో సిల్ట్ వచ్చేసింది. ఈ విషయం గురించి ఇంజినీర్లతో మాట్లాడితే డీసిల్టేషన్ మార్గం లేదన్నారు, ఆ ప్రయత్నం చేసినా వృధా అవుతుందనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఒక రైతు బిడ్డగా నేను సలహా ఇస్తున్నాను. కట్ట అలుగు పెంచాలి, చెరువు క్రింద వుండే కాల్వలను బాగా చేయాలి. చెరువులకు నీళ్లు వచ్చే బాటలు కూడా మారిపోయాయి. ఫీడర్ ఛానల్స్ సరిగా లేవు. చెరువులకు నీళ్లు వచ్చే బాటలు మారిపోవడం, క్రింద కాలువలు సరిగా లేకపోవడం తదితర వాటి వల్ల రైతులకు బాధలు కలుగుతున్నాయి. ఈ మూడు, నాలుగు విషయాలను దృష్టిలో పెట్టుకుని వాటిని సరిజేస్తే ఆయకట్టు క్రింద వుండే సాగు పెరగడానికి అవకాశం వుంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుంది కాబట్టి నేను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మైనర్ ఇరిగేషన్ మినిష్టర్ గారిని రిక్వెస్ట్ చేస్తున్నా. మీరు గట్టిగా మాట్లాడి, డబ్బు అధికంగా తెచ్చి మైనర్ ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టి ఎంతో బాగా పనులు చేయిస్తే చాలా పెద్ద ఎత్తున ఆయకట్టు సాగు అయ్యే మార్గం రైతులకు కలుగుతుందని విజ్ఞప్తి చేస్తున్నాను. నిజాం కాలంలో త్రవ్విన చెరువులను మంచిగా చేయకపోతే మనం ఫెయిల్ అవుతామనే మాట నేను ఖచ్చితంగా చెప్పదలుచుకున్నా ను.

అదే విధంగా బోర్ల క్రింద పంటలు పండించడానికి రైతులు కరెంటు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అనేక రకాలుగా నష్టాల పాలవుతున్నారు అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్ . మీరు కూడా రైతులే. ఇక్కడున్న వారిలో చాలా మంది కూడా రైతులే. రైతుల విషయం మాట్లాడుతున్నాం కాబట్టి మీరు పెద్ద మనసుతో నాకు అయిదు, పది నిముషాల సమయం ఇవ్వాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. కరెంటు బాధలు రైతులకు చాలా వున్నాయి. వర్షాలు టైముకు వస్తాయా లేదా అన్న దాని గురించి మనకేమీ ప్లాను లేదు. అందుకుని రాష్ట్రంలో నీరు–మీరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని వృధా కాకుండా హార్వెస్ట్ చేయడం జరిగింది. దీని వల్ల గ్రౌండు వాటర్ లెవెల్ పెరుగుతుందని, వాతావరణం బాగా వుంటుందని, ఆయకట్టు పెరుగుతుందనే విషయం అందరికీ తెలిసిందే గాని రిజల్ట్స్ మాత్రం సున్నా అని తేలింది. అయితే మా ప్రాంతంలో ఈ కార్యక్రమం క్రింద మంత్రిగారు, సెక్రటరీగారు కలిసి అనేక స్కీములను టేకప్ చేయడానికి, చెరువులలో పూడిక తీయడానికి ఒప్పుకున్నందుకు వారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. చెరువుల క్రింద వుండే కాలువలను బాగు చేస్తామని, అన్ని చెరువులను అదే పద్ధతిలో టేకప్ చేస్తామని చెప్పినందుకు పెద్దలు కడియం శ్రీహరిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మాజిల్లాను స్వర్ణ జిల్లాగా మారుస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. మా జిల్లాలో గోదావరి పెద్ద సోర్స్‌గా వుంది. మాజిల్లాలో బాసర వద్ద గోదావరి మొదలవుతుంది. అయితే దాని మీద ఇంతవరకు ఎటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు టేకప్ చేయలేదు. మా జిల్లాలో పోచంపాడు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుల బ్యాక్ వాటర్ వల్ల అనేక ప్రాంతాలు మునిగిపోయాయి, కాబట్టి ఆ ప్రాంతాలకు కూడా ప్రాధాన్యతను ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. ఈజిల్లాకు ప్రభుత్వపరంగా ఎంత చేయాలో అంత చేయాల్సిన అవసరం వుంది. 50, 60 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. దీని మూలంగా మా తల్లిదండ్రుల గోరీల దగ్గరకు వెళ్లి దీపం పెట్టడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. పాములు, తేళ్లు కుట్టి చాలా మంది మరణించారు, మలేరియా వంటి రోగాల బారిన పడి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. కాబట్టి ఈ గ్రామాల ప్రజలకు ప్రాధాన్యతను ఇచ్చి వారికి పునరావాసాన్ని కల్పించి ఆదుకోవాలి. సూర్యాపూర్, కసరా, డోదర్న, మొగిలి, చాత, లోచ్‌రా, గొల్లమడుగు, రాజురా, ముథోల్, కిష్టాపూర్, ఏడుబీడు, కామోలు, కుష్‌పూర్, బోర్గా, అబ్దుల్లాపూర్, కనికాపూర్, బాలాపూర్,బోర్గా,ఓలాలింబా, కుంటాల, రానూర్, బాల్కొండ మొదలైన 50, 60 గ్రామాలలోకి నీళ్లు వచ్చి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బ్యాక్ వాటర్ వల్ల మునిగిపోయిన గ్రామాల ప్రజలను ఆదుకోవడానికి అవసరమైన సహాయాన్ని అందించాలని, కర్షకుల, కార్మికుల ఆశీర్వాదాలను తీసుకోవాలని చెబుతున్నాను. నీరు–మీరు కార్యక్రమానికి ఎన్ని వేల కోట్ల రూపాయలైన ఖర్చు చేసి చెరువులను బాగు చేసి మైనర్ ఇరిగేషన్ క్రింద సాగు పెంచాలని, బ్యాక్ వాటర్ వల్ల ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా జిల్లాకు సరైన ఇరిగేషన్ వ్యవస్థ లేదు కాబట్టి జిల్లాలో ఆయకట్టును పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలని ఇద్దరు మంత్రులను కోరుతూ, వీరికి ముఖ్యమంత్రిగారు సపోర్టు చేయాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి టైము ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎస్. అరుణః అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు నాధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా ను. అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రాన్ని చూసినట్లయితే, ప్రతి గ్రామంలో కూడా సాగునీరు, త్రాగునీరు కోసం చెరువులను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. త్రాగునీరు విషయంలో పంచాయితీలు బాగా చేసుకుంటూ వచ్చాయి. సాగునీటి కోసం ఉద్దేశింపబడిన చెరువులు కేవలం సాగునీటికే కాకుండా రిజర్వాయర్లుగా, పెర్కోలేషన్ ట్యాంకులుగా, ఎమర్జన్సీ వాటర్ సప్లై స్కీమ్సుగా, వాతావరణాన్ని చల్లబరిచి గ్రామాలలో వాతవరణం చక్కగా వుండడానికి ఉపయోగపడేవిగా వుండేవి. అటువంటివి ఈరోజు కనబడకుండా పోతున్నాయి.

మ. 1.30

పెరుగుతున్న జనాభాకు అవసరాన్ని బట్టి రాష్ట్రంలో భారీ, మధ్య తరహా ప్రాజెక్టులు రావడం, కెనాల్స్ రావడం జరిగింది. ఎప్పుడైతే కెనాల్స్ ద్వారా సాగు మొదలైందో అప్పటినుంచి ఈ మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సును నిర్లక్ష్యం చేయడం జరిగింది, అవన్నీ ఉనికిని కోల్పోయాయి, ఆక్యుపేషన్‌లోకి వెళ్లిపోయాయి. ఇలాంటి పరిస్థితులను ముందే గ్రహించిన ముఖ్యమంత్రిగారు, రాబోయే కాలంలో యుద్ధాలన్నీ నీటి కోసమే వస్తాయని గ్రహించిన ముఖ్యమంత్రిగారు అనేక చర్యలు తీసుకొన్నారు. ఆ విషయాన్ని మనం మొన్ననే చూసాం, బచావత్ ట్రిబ్యునల్ ఉన్నా కూడా తమిళనాడు మరియు కర్నాటక రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడిన విషయం చూసాం . టెన్షన్స్ పెరిగాయి, ఎన్నో యాత్రలు చేయడం, చివరకు కోర్టుకు వెళ్లడం కూడా జరిగింది. దీనిని ముందుగానే గ్రహించిన ముఖ్యమంత్రిగారు 1997 లోనే సాగు నీటి కోసం సాగు నీటి సంఘాలను ఏర్పాటుచేయడం, వాటికి ఫేజ్‌డ్ మేనర్‌లో చెరువులను బాగు చేసేందుకు ఒక నిధిని ఏర్పాటు చేయడానికి పూనుకోవడం – ఈ ''విజన్‌కు'' ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ, వీటికి ఎపిఇఆర్‌సి నుంచి, జన్మభూమినుంచి, నీరు–మీరు నుంచి, 10 వ ఫైనాన్స్ కమిషన్‌నుంచి కూడా నిధులు కేటాయిస్తూ ఈరోజున 11 వేల ఎకరాల ద్వారా 30.22 లక్షల ఎకరాలను సాగు చేయడానికి ఫేజ్‌డ్ మేనర్‌లో

ముందుకు వెడుతున్నారు. అందుకు మైనర్ ఇరిగేషన్ మంత్రిత్వ శాఖకు ధన్యవాదలు తెలుపుతున్నాను. మనం చూస్తున్నాం, మన చుట్టూ వున్న రాష్ట్రాలు – ఛత్తీస్‌ఘడ్‌గాని, మహారాష్ట్రగాని, కర్నాటకగాని సాగునీటి ప్రాజెక్టులు కట్టుకోవడం జరిగింది. మనం సాగునీటి కోసం చాలా జాగ్రర్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. అందుకు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు మరిన్ని నిధులు కేటాయించాలి, అవసరమైతే నిబంధనలను సడలించాలి. గుంటూరు-2 నియోజకవర్గంలోని పల్లెలన్నీ టేలెండ్ ప్రాంతాలు. వాటిని మనం సరిచేసుకోలేకపోతే పైర్లు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయి. పర్‌కొలేషన్ ట్యాంక్స్‌కూడా లేవు. కాబట్టి నిబంధనలను సడలించి వాటికి కూడా నిధులు ఇవ్వవలసిందిగా అడుగుతున్నాము. అట్లాగే ఎలమరాజు చెరువులాంటి చాలా పెద్ద చెరువులకు ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల నిధులు ఇచ్చింది. వాటి డిజైన్ మార్పు విషయం ఈ గవర్నమెంట్‌లో పెండింగులో ఉన్నాయి. వాటిని తొందరగా క్లియర్‌చేసి ఈ చెరువులన్నింటినీ బాగుచేసి రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రర్త చర్యలు తీసుకొన్నట్లయితే రాబోయే కాలంలో నీటి కొరత లేకుండా వుంటుంది. చిన్న చిన్న రైతులకు సదుపాయాలు కల్పించే విధంగా తీసుకోవాలని కోరుతూ, నేను అడిగిన వాటికి క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈనాడు మైనర్ ఇరిగేషన్ చెరువులను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కొంతమేరకు నిధులు వెచ్చించిందనీ, రాష్ట్రంలో దాదాపు 11 వేల చిల్లర వున్న చెరువులలో దాదాపు 4 వేల చెరువులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని చెప్పడం జరిగింది. అయితే ఈ సందర్భంలో ఒకటి, రెండు విషయాలను మాత్రం తమద్వారా మైనర్ ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో కనుకూరు కెనాల్, ఇన్‌డెల్టా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది. అందులో దాదాపు 56 చెరువులు వున్నాయి, ఆ చెరువులన్నీ గతంలో మైనర్ ఇరిగేషన్‌లో వున్నటువంటి చెరువులు. ఈనాడు కనుకూరు కాలువ పథకం క్రింద మీడియం ఇరిగేషన్‌లోకి రావడం, కనుకూరు కాలువ సిస్టంలో సరైన నీటి ప్రవాహం లేనటువంటి కారణంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మీదట ఎ.ఐ.బి.పి. ప్రాజెక్టు క్రింద దానికి 9 కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేసి ఈ సంవత్సరం పనులు మొదలుపెట్టామని చెప్పడం జరిగింది. అయితే ఇదివరకే పనులు మొదలుపెట్టడంలో జాప్యం జరిగినందువల్ల సీజన్ పోయింది, కాబట్టి రాబోయే సీజన్‌లో అయినా ఆ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా ఈ కనుకూరు కెనాల్ స్కీముకు ఎ.ఐ.బి.పి.లో వాళ్లు ఇచ్చిన ఎస్టిమేట్ దాదాపు 25 లక్షల రూపాయలు వుంటే ఫస్ట్ ఫేజ్ క్రింద మీయ 9 కోట్ల రూపాయలు మాత్రం మంజూరు చేసారు. ఈ 9 కోట్ల రూపాయలు ఖర్చుచేసే లోగా మిగతా మొత్తాన్ని కూడా మీరు మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభించి కనుకూరు కాలువ పథకం క్రింద దాదాపు 56 చెరువులకు కూడా పెన్నార్ సంగం ఆనకట్ట దగ్గరనుంచి నీరు సమృద్ధిగా వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నాన్‌డెల్టా ప్రాంతంలో ఈ మైనర్ ఇరిగేషన్ చెరువుల విషయం తీసుకొంటే చైన్ ఆఫ్ ట్యాంక్స్ సిస్టం ఉంది. ఈ సిస్టంలో దాదాపు 10, 15 చెరువులు వున్నాయి, వీటిని మా ప్రాంతంలో గొలుసుకట్టు చెరువులు అంటారు. ఈ గొలుసుకట్టు చెరువులలో ఒక్క చెరువు డామేజ్ అయినా దాని క్రింద వున్న మొత్తం చెరువులన్నీ తెగిపోయే ప్రమాదం ఉంది. అదేవిధంగా ప్రతి సంవత్సరం భారీ వర్షాలతోనో, తుఫానుతోనో ఈ చైన్ ఆఫ్ ట్యాంక్స్ బ్రీచ్ అవడం, నష్టం జరగడం జరుగుతూనే ఉంది. వీటికి ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ ఇచ్చి రిపేర్ చేయాలి. అందులో ఒక చెరువు తెగిపోతే దానినే రిపేర్ చేయడం, లేదా ఒక చెరువు వీక్‌గా వుంటే ఆ చెరువును మాత్రమే పటిష్టం చేయడం, పూడిక తీయడం, సర్‌ప్లస్ స్లూయిస్‌లు ఏర్పాటుచేయడం వంటి పనులు చేసినట్లయితే ఈ గొలుసుకట్టు చెరువుల పని సమర్థవంతంగా వుండదు. ఒక గొలుసుకట్టు చెరువుల సిస్టంలో ఎన్ని చెరువులైతే వున్నాయో అన్ని చెరువుల పనులను కూడా ఒకే సమయంలో మొదలుపెట్టి చెరువులన్నింటినీ ఒకేసారి స్ట్రెంతెన్ చేసినట్లయితే నెక్స్ట్ సీజన్‌లో వచ్చే వర్షాలవల్లగాని, వరదలవల్లగాని, తుఫానులవల్లగాని ఆ గొలుసుకట్టులో వున్నటువంటి 10, 12 చెరువులకు అపాయం లేకుండా వాటి క్రింద వుండే రైతాంగానికి ఉపయోగకరంగా వుంటుంది తప్ప ఏదో ఒక వర్షం వచ్చినా, వరద వచ్చినా, తుఫాను వచ్చినా ఒక చెరువుపోతే ఆ చెరవునే రిపేర్ చేసినట్లయితే దానికే పరిమితం అవుతుంది తప్ప మిగతా వాటికి ప్రయోజనం వుండదు. గొలుసుకట్టు చెరువుల ప్రాధాన్యత ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో ఎక్కువగా వుంది కాబట్టి దీనిగురించి ఆలోచన చేయాలని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇక కనుకూరు కాలువ

స్కీముకు ఎ.ఐ.బి.పి. క్రింద 25 కోట్ల రూపాయలు ఇచ్చే ప్రతిపాదన వుంటే మీరు మంజూరు చేసింది 9 కోట్ల రూపాయలే. ఆ డబ్బును కేవలం మెయిన్ కెనాల్‌ను స్ట్రెంతెన్ చేయడానికి, మెయిన్ కెనాల్‌ను డీసిల్ట్ చేయడానికి, మెయిన్ కెనాల్ లైనింగ్ చేయడానికి ఖర్చు పెడుతున్నారు తప్ప కెనాల్ క్రింద వున్నటువంటి చైన్ ఆఫ్ ట్యాంక్స్‌ను డెవలప్ చేయడానికి, స్ట్రెంతెన్ చేయడానికి ఈ ఎ.ఐ.బి.పి ప్రోగ్రామ్‌లో పెట్టలేదని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి ఎ.ఐ.బి.పి. ప్రోగ్రామ్‌లో ట్యాంక్స్ అన్నింటినీ స్ట్రెంతెన్ చేయడానికి ప్రతిపాదన పెట్టాలి, లేదా ఎ.పి.ఆర్.పి. ప్రోగ్రామ్‌లో అయినా కనుకూరు కెనాల్ సిస్టంలో వున్న 56 చెరువులను స్ట్రెంతెన్ చేయడానికి మీరు నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. ఇక ఇదే సందర్భంలో సైదాపురం మండలంలో లింగన్నపాడు అనే కొత్త చెరువును నాబార్డు స్కీమ్‌లో కట్టించడం జరిగింది. ఇది మైనర్ ఇరిగేషన్ చెరువు. గత మూడు సంవత్సరాల క్రితం నాబార్డు నిధులతో ఈ చెరువును కడితే ఈరోజు ఆ చెరువు క్రింద ఒక్క ఎకరా కూడా సాగులోకి తీసుకురాలేదు అంటే ఇది చాలా బాధాకరమైన విషయమని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. నాబార్డు స్కీమ్‌లో దాదాపు 70 లక్షల రూపాయల ఖర్చుతో మీరు లింగన్నపాడు చెరువును నిర్మించి దానికి పోయే ఫీడర్ ఛానల్‌కు సబ్-మైనర్స్, మైనర్స్ ఏర్పాటు చేయనందువల్ల ఈ లింగన్నపాడు చెరువు మూడు సంవత్సరాలుగా ఆ ప్రాంత రైతాంగానికి ఉపయోగపడకుండా ఉంది. కనీసం ఈ సంవత్సరం అయినా దానికి నిధులు కేటాయించి పంట కాలువలను ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా అదే మండలంలో చీకవల్లి చెరువు గత గత అక్టోబరులో కురిసిన వర్షాలకు తెగిపోతే దానికి నిధులు ఇచ్చి పనులు చేయించారు. అయినా కొంత డామేజ్ అయితే , కట్టడం లోప భూయిష్టంగా వుండడంవల్ల మొన్న వర్షానికి కొద్దిపాటి నీళ్లే వచ్చినా ఆ చీకవల్లి చెరువునుంచి బయటకు వెళ్లిపోతున్నాయి. నీటిని నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇక గత అక్టోబరు మాసంలోనే వరదలకు పెదగోపవరం, నాగూరు చెరువులు తెగిపోతే ఆ చెరువుల రిపేరుకు డబ్బు మంజూరు చేసి , చెరువుల రిపేర్ పూర్తి అయిన తరువాత బిల్స్ ఇవ్వడం జరిగింది. అయితే ఆ తరువాత వచ్చిన కొద్దిపాటి వర్షానికే పెదగోపవరం చెరువు, నాగూరు చెరువు రెండూ తెగిపోతే అక్కడ వున్నటువంటి ఇంజనీరింగ్ స్టాఫ్ సరిగా సూపర్‌వైజ్ చేయలేదని వారిని సస్పెండ్ చేసారు.

మ.1.40

సస్పెండు చేసిన తరువాత మళ్లీ 15 రోజులలో వారిని రీయిన్‌స్టేట్ చేశారు . అదే సబ్‌డివిజన్‌లో పోస్టుచేశారు . ఇలా అయితే మైనర్ ఇరిగేషన్ చెరువులను వారు ఎలా కాపాడగలుగుతారో ఒకసారి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను . ఈ ఎఫ్‌డిఆర్ చెరువులను స్వయంగా ముఖ్యమంత్రిగారు చూశారు . కొండూరు, పందిల, పెద్దచెరువు, రాపూరు చెరువు, తెగిపోతే ముఖ్యమంత్రిగారు స్వయంగా పరిశీలన చేసి నిధులను కేటాయించారు . గత అసెంబ్లిలో కూడా నిధులు ఇచ్చారు . పనులు చేయించండని మైనరు ఇరిగేషన్ శాఖమంత్రిగారు చెప్పడం జరిగింది . హౌసులో కుడా హామీ ఇచ్చారు . ఈరోజు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వకపోతే, నిధులు ఇచ్చినా జిల్లాలలో పనులు చేసే పరిస్థితి లేదని మీకు మనవిచేస్తున్నాను . తెగిపోయి ఒక సంవత్సరం అయింది . ఈ సంవత్సరంలో వర్షాలు పడినా ఏటి పాలు అయిపోయింది . ఈ సీజన్‌లో కూడా రైతాంగానికి నష్టం కలిగింది . ఎప్పుడు ఈ పనులు చేస్తారు? ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని నెరవేర్చలేని పరిస్థితిలో వుంటె, ఏవిధంగా ఈ మైనర్ ఇరిగేషన్ ద్వారా రైతాంగాన్ని ఆదుకుంటారని అడుగుతున్నాను . ఈ మధ్య మైనర్ ఇరిగేషన్ మంత్రిగారిని కూడా కలిశాను . లోయ ర్ కండలేరు గురించి చెప్పాను . కండలేరు, మునుగోడు, తెలుగుగంగ రిజర్వాయరు ఇవి మేజరు ఇరిగేషన్ కిందకు వస్తాయి . బ్యాలెన్సింగు రిజర్వాయరు ద్వారా, తమిళనాడుకు మంచినీరు, నెల్లూరు జిల్లాకు వ్యవసాయానికి ఇస్తున్నాము . ఆ రిజర్వాయరు కింద వున్న లోయర్ కండలేరు సిస్టమ్ అంతా మునుగోడు మండలంలో 11 వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి డెవలప్ చేయవలసిన అవసరం వుంది . డిస్ట్రిబ్యూటరీస్, సప్లయి ఛానెల్సు అన్నీ కూడా బాగా తయారు అయితే తప్ప లోయర్ కండలేరుడెవలప్ కాదు . మంత్రి గారికి తిరిగి విజ్ఞప్తి చేస్తున్నాను . ఈరోజు లోయర్ కండలేరుకు వెంటనే మంజూరు ఇవ్వాలి . నిధులు కేటాయించాలి . కండలేరు మీడియం ఇరిగేషన్ టాంక్సును రిజర్వు చేయడానికి, స్ట్రెన్‌తెన్ చేయడానికి ప్రయత్నం చేయాలి . లింగన్నపల్లి చెరువును

నాబార్డు నిధులతో కట్టారు . దానికి వెంటనే ఫీడరు ఛానెల్సును ఏర్పాటు చేయాలి . రాబోయే సంవత్సరాలలో ఆయకట్టును స్థిరీకరించాలి . తమరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ డి . శివరామ్ – అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ ద్వారా చిన్న చిన్న చెరువులు ఎపిఆర్‌టి ద్వారా రిపేర్సు చేయాలి . ఎఫ్‌డి ఆర్ రిపేర్సు చేయాల్సిన అవసరం చాలా వుంది . మా ప్రాంతంలో – మెట్ట ప్రాంతంలలో ఎలాంటి ఇతర ఆధారాలు లేవు . పెద్ద పెద్ద బావులు లేవు అక్కడ . అలాంటి ప్రాంతంలో వున్న చెరువులను మైనర్‌ఇరిగేషన్ చెరువులను కాపాడాలి . సుమారు 150 – 200 ఏళ్ల నాడు పెద్దలు కట్టినవి అవి . కొన్నిటిని ఈ మధ్య చంద్రబాబు నాయుడు వచ్చిన తరువాత డిపిఇపి కింద చేపట్టారు . పాత చెరువులు చాలా డామేజి అయినప్పుడు ఈ ఎఫ్‌డిఆర్ ప్లాను కింద వాటిని చేపట్టాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు . అయితే, దురదృష్టిం ఏమిటోగాని తెలియదు – వెనుకబడిన ప్రాంతం – ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలన్ని కూడా ఈ ఎడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వడం లో లేటు అయినందువల్ల – కొన్ని మౌఖికమైన ఆదేశాలు ఇవ్వడం వల్ల, కొన్ని పేపరు ద్వారా పంపించకపోవడం వల్ల, కొన్ని చోట్ల పనులు అయ్యాయి, వీడియో కాన్‌ఫరెన్సులో కూడా మీరు పనిచేయండి, ఆడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇస్తామని చెప్పడం జరిగింది . కొన్ని చోట్ల పనులు జరిగాయి . ముఖ్యంగా నా కాన్‌స్టిట్యుయెన్సిలో 5 చెరువులు రు . 1.2 కోట్లతో ఎపిఇఆర్‌పి . కింద చేపట్టారు . రొటీన్ ప్రాసెస్‌లో టెండర్లు పిలిచారు . తరువాత, వాటికి అడ్మినిస్ట్రేటివ్ , టెక్నికల్ శాంక్షన్ ప్రాబ్లమ్ వల్ల ఆపారు . ఇవన్ని వెనుకబడిన ప్రాంతంలో సక్రమంగా జరగడం లేదు . మాకు గోదావరి లేదు, ఏమి లేదు – వున్న చెరువులు సక్రమంగా కాపాడాలి . మెట్ట ప్రాంతంలో ప్రతి చెరువు కింద 50 ఎకరాలు, 100 ఎకరాలు, 150 ఎకరాలు వుండెవి వున్నాయి . అలాగే ప్రతి చెరువు వల్ల ఆ గ్రామంలో మంచినీరు, గ్రౌండు వాటర్ డెవలప్ చేసుకోవడానికి పనికి వస్తుంది . చెరువులను కట్టి ఎప్పుడో సప్లయి ఛానెల్సును ఏర్పాటు చేశారు . వాటిని సక్రమమైన పద్ధతిలో రిపేర్ చేయకపోతే, తరువాత సాధ్యం కాదు . అవకాశాలున్న చోట్లపెద్ద ప్రాజెక్టు కట్టండి. ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని కోరుతున్నాను. అదే పద్ధతిలో, ఈ అవకాశాలు లేని మెట్ట ప్రాంతాలలో చిన్ని చెరువుల ద్వారా సాగునీరు ఇవ్వగలిగితే, ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడు వారి జీవితంలో గుర్తు పెట్టుకునె అవకాశం వుంటుంది . అదే పద్దతిలో, మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను . రమారమి ప్రతి జిల్లాలో ఉన్నాయి . వాటి అన్నిటికి కూడా సరైన టెక్నికల్ శాంక్షన్ ఇచ్చి పూర్తి చేయాలి . ఇంకా కొన్ని చెరువులున్నాయి . వాటి అన్నిటికి కూడా ఎపిఐటి కిందగాని, ఎఫ్‌డిఆర్ కింద ఎక్సుట్రా ఫండ్సు ఇచ్చి మెట్ట ప్రాంతాలలో ముందుగా చేయాలి . అనేక వాగులు, వంకలు వున్న ప్రాంతం అక్కడ చిన్ని చిన్ని ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు చెరువులు నిర్మించి స్టోరేజీ పెంచితే మంచినీటి ప్రాబ్లమ్ వుండదు . ప్రతి గ్రామానికి ఎంతోకొంత ఇరిగేషన్ కూడా వచ్చే అవకాశం వుంటుంది . మరొక విషయం – ఇది ఇట్లా చేయగలిగన నాడు గ్రామీణ ప్రాంతాలలో ఈ ప్రభుత్వం మీద విశ్వాసం పెంచుకునే అవకాశం వుంటుంది . ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను .

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి – నేను మంత్రిగారిని నాలుగు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను . 2001– 2002 మనకు ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం గత మూడు సంవత్సరాలుగా వాటర్‌షెడ్సు కింద రు . 900 కోట్లు, నీరు – మీరు కింద రు . 1326 కోట్లు ఖర్చు పెట్టారు . కాని, ఈ మైనర్ ఇరిగేషన్ కింద 1 998–99లో రు . 8.1 లక్షలు హెక్టారులు సాగులో వుంటె, 2000 – 2001 కి 7.27 లక్షల హెక్టార్లుకు తగ్గిపోయింది . అంటె, దాదాపు 2,200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, సాగు విస్తీర్ణం మైనర్ ఇరిగేషన్ కింద తగ్గిపోయింది . ఈ సంవత్సరం అంటె కరువు వుండవచ్చు . ఇంతకు ముందు మంచి వర్షాలు వచ్చాయి . 2001 – 2002 లో సభ ఆమోదించినటువంటి బడ్జెటులో మైనర్ ఇరిగేషన్ కింద దాదాపు ఈ రాష్ట్రంలో కొన్ని వేల చెరువులకు సంబంధించి ఒక పెద్ద పుస్తకమె మీరు ప్రింటు చేసి ఇచ్చారు . అందులో వాటి అన్నిటిని కూడా టేకప్ చేస్తున్నామని ఈ సభ ఆమోదాన్ని తీసుకున్నారు మీరు . కొన్ని వేల చెరువులకు ఆమోదం తీసుకున్నారు . అందులో, ఏ ఒక్క చెరువు అయినా ఈ రాష్ట్రంలో కట్టారా మీరు? 2001 – 2002లో కొన్ని వేల చెరువులకు మీరు బడ్జెట్‌లో

ఆమోదం తీసుకున్న తరువాత ఒక్క చెరువు అయినా నిర్మాణం చేశా? తరువాత, 2002-2003లో దాని పరిస్థితే లేదు . మర్చిపోయారా ఏమిటి.
ను. 1.50

మూడవది. అనంతపూర్ జిల్లాకు ఒక స్పెషల్ ప్యాకేజ్‌ను ప్రకటించారు. వారి శాఖ నుంచి ఆ ప్యాకేజికి ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా? నాలుగవది. అనంతపూర్ జిల్లా మడకశిర నియోజక వర్గంలోని బి.జి. హళ్లి, వజ్రహట్టి, గంతికలహట్టి, దాసప్పపాలెం, హెచ్.ఆర్. పాలెం, చేరాలపల్లి పర్కు్యలేషన్ ట్యాంక్స్‌లకు, ఎల్లోటి, మడకశిర, హేమావతి,తంబడేపల్లి ఫీడర్ ఛానల్స్‌కు 1994లోనే ప్రభుత్వం నుండి ఆమోదం వచ్చింది. ల్యాండ్ ఎక్విజిషన్ అయింది. టెండర్స్ అయ్యాయి. కానీ అవి నిర్మాణం కాలేదు. దానికి కారణాలు చెప్పాలి.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది మైనర్ ఇరిగేషన్ గురించి మాట్లాడారు. కొందరు మంచి సలహాలు ఇచ్చారు. కొందరు మిగతా చోట్ల ఈ మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, ఎ.పి.ఇ.ఆర్.పి, మినిమం రీహ్యాబిలిటేషన్ క్రింద ఎందుకు తీసుకోలేదని అన్నారు. గౌరవ సభ్యులు విజయరామిరెడ్డిగారు, గోవర్ధన్ రెడ్డిగారు, సత్యనారాయణగారు, నర్సింహయ్యగారు, బ్రహ్మయ్యగారు, శివరామిరెడ్డిగారు, శోభాహైమవతిగారు, రాజ్యలక్ష్మిగారు, అచ్చన్నాయుడుగారు రఘునాథరెడ్డిగారు, తిప్పేస్వామిగారు, బాబూరావుగారు, గడ్డన్నగారు, అరుణగారు, రాజయ్యగారు,కృష్ణారావుగారు, రామనారాయణరెడ్డిగారు, శివరాంగారు., రఘువీరా రెడ్డిగారు, సలహాలు ఇచ్చారు. మైనర్ ఇరిగేషన్ క్రింద 30 లక్షల ఎకరాలు సాగవుతోందనీ, గ్యాప్ ఆయకట్టు తప్పు చెబుతున్నారని అన్నారు. 4,948 ట్యాంకులు ఈ పథకం క్రింద తీసుకున్నాము. 3,15,000 ఎకరాల గ్యాప్ ఆయకట్‌ను స్థిరీకరించాలని నిర్ణయించాము. మిగతా ట్యాంకుల గురించి అడిగారు. దీనికి ఏమయినా గైడ్‌లైన్స్ ఎంపిక చేయడానికి గాను ఉన్నాయా అని రాజ్యలక్ష్మిగారు అడిగారు. ప్రత్యేకంగా గైడ్‌లైన్స్ ఉన్నాయి. వాటి గురించి చెప్పాము. 1997లో నీటి సంఘాలను ఏర్పాటు చేశాము. రీహ్యాబిలిటేషన్ ప్రోగ్రాం క్రింద చెరువులు టేకప్ చేయాలంటే కంపల్సరీగా వాటర్ అసోసియేషన్స్ ఫార్మ్ అయి ఉండాలి. ఎకరానికి రు. 100 ఖర్చు చెయ్యడానికి వారు సిద్ధంగా ఉండాలి. అటువంటి వాటినే తీసుకుంటున్నాము. అదే కాకుండా అక్కడ లభ్యమయ్యే నీటిని బట్టి, ఆర్థిక సాఫల్యతను, ఎకనమిక్ రేట్ ఆఫ్ రిటర్న్ చూసుకోవాలి. రిటర్న్ వస్తుందా, లేదా అనేది పరిగణనలోకి తీసుకోవాలి. అది 15 శాతం ఉండాలని తీసుకున్నాము. అంతేకాకుండా పూర్వపు సామర్థ్యం 100 శాతం ఉంటే, దానిలో గ్యాప్ ఆయకట్ 15 శాతం ఉంటే, ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేశాము. మొదట్లో మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్‌కి మాత్రం ప్రపంచ బ్యాంకు వారి ప్రోగ్రామ్‌లో ఒప్పుకున్నారు. అనేక సార్లు ప్రపంచ బ్యాంకుతో చర్చలు చేసి, మైనర్ ఇరిగేషన్‌లో కూడా ఈ సిస్టమ్ తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నాము. భారత దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్రంలోనే మైనర్ ఇరిగేషన్ క్రింద పునర్నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 4,948 ట్యాంకులను ఈ పాటికే చేశాము. ఎన్ని పూర్తి చేశారు, ఎన్ని గ్రౌండ్ చేశారు అని అడిగారు. 4,948 ట్యాంకులు మొత్తం చేపడితే ఇప్పుడు 4,610 గ్రౌండ్ అయినాయి. 3,402 పూర్తయినాయి. 200 నుండి 300 వరకూ చెరువుల నిర్మాణం చేపట్టలేదు. అక్కడి నీటి సంఘాల వారు కంట్రిబ్యూట్ చెయ్యడానికి ముందుకు రాలేదు. వారు జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించలేదు. ఎకరానికి రు. 100 ఇవ్వడానికి ముందుకు రాలేదు. కనుక చేపట్ట లేకపోయాము. ఈ రోజు రు. 225 కోట్లలో రు. 177 కోట్ల మేరకు పనులు చేపట్టి, రు. 115 కోట్ల మేరకు పనులు పూర్తి చేశాము. గ్రౌండ్ చేసిన వాటికంటే, వర్క్‌డన్ విషయం చూస్తే, రు. 147 కోట్ల వరకూ ఖర్చు చేశాము. చాలా మంది చెప్పారు. విజయరామిరెడ్డిగారన్నారు. చైన్ ట్యాంకుల విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారా అని అడిగారు. చాలా సార్లు చైన్ ట్యాంకుల విషయంలో జాగ్రత్త తీసుకున్నారు. మైనర్ ఇరిగేషన్ శాఖలోని చెరువులే కాకుండా, పంచాయతీరాజ్ ట్యాంకులు విషయంలో కూడా శ్రద్ధ తీసుకుంటున్నాము. మా చెరువుల మీద ఉన్నాయి కనుక వాటి నిర్వహణ బాధ్యత ఆ ప్రాంతంలోని గ్రామ పంచాయతీలు చెయ్యలేకపోతున్నాయి కనుక వర్షాలు విపరీతంగా వచ్చినప్పుడు అవి తెగిపోయి, ఆ చెరువులు మైనర్ ఇరిగేషన్ చెరువుల మీద పడడం వల్ల చాలా ప్రమాదాలు వచ్చాయి. గత

సంవత్సరం విపరీతంగా వర్షాలు రావడం వల్ల, చైనా ట్యాంకులను నెల్లూరు, కడప, వరంగల్, మిగతా చోట్ల గండ్లు పడడం జరిగింది. వెంటనే అప్పటికప్పుడు ఆ ప్రాంతాలకు అధికారులను పంపి టెంపరరీగా రింగ్‌బండ్స్ ఫార్మ్ చేసి, రైతాంగాన్ని ఆదుకున్నాము. ఈ రోజు వాటిని పూర్తిగా నిర్వహించే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కనుక వాటిని తీసుకున్నాము. రాష్ట్రం మొత్తం మీద 453 ట్యాంకుల గండ్లు పూర్తి చేసే కార్యక్రమం తీసుకున్నాము. ఆ పని కొనసాగుతోంది. ఇంకా ఎక్కువగా ఈ రోజుకీ ప్రపోజల్స్ వస్తున్నాయి. వాటికి సంబంధించి నిజంగా గండ్లు పడ్డాయా, లేదా అనేది చూడడానికి కమిటీ వేసి, ఇక్కడ నుంచి జిల్లాలకు పంపాము. ఈ రోజు 200 ఎం.ఎం వర్షం ఒక్క రోజులో నెల్లూరులో పడి వెంకటగిరి, గూడూరు ప్రాంతాలలో గండ్లు పడ్డాయి. అవన్నీ టేకప్ చేసి రు. 56 కోట్లలో రు. 25 కోట్లను విడుదల చేయడం జరిగింది. ఆ పనులు సక్రమంగా కొనసాగుతున్నాయని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ రోజు ఎంక్రోచ్‌మెంట్స్ విషయంలో స్పెషల్ డ్రైవ్ తీసుకున్నాము. చెరువులు ఆక్రమణ చేస్తే, వాటిని తొలగించడానికి అనేక ప్రయత్నాలు చేశాము. చాలా వరకూ ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను నిర్మూలించాము. గోవర్ధన్ రెడ్డిగారు గ్యాప్ ఆయకట్టు గురించి చెప్పారు. 3,45,000 ఎకరాలు అయింది. 4949 ట్యాంకులలో మాత్రమే ఉంది. మిగతా 6 వేల ట్యాంకులలో గ్యాప్ ఆయకట్టు ఉంది. మిగతావన్నీ కూడా టేకప్ చేస్తాము. నెక్స్ట్ ఫేజ్‌లో ఈ కార్యక్రమం తీసుకుని గ్యాప్ ఆయకట్టను స్థిరీకరించే ప్రయత్నం చేస్తున్నాము. సత్యనారాయణగారు చెప్పారు. మైనర్ ఇరిగేషన్‌లో సిబ్బంది తక్కువగా ఉన్నారని అన్నారు. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు ఎ.ఇలు, డి.ఇలను నియామకం చేసుకోడానికి మాకు అవకాశం ఇచ్చారు. 300 మంది ఎ.ఇలను, డి.ఇలను నియామకం చెయ్యబోతున్నాము. ఇప్పటికే 48 మందికి ప్రమోషన్ ఇచ్చి, పోస్టింగ్స్ కూడా ఇచ్చాము.అదే విధంగా నర్సింహయ్యగారు అన్నారు. శ్రీకాకుళంలో గల మద్దివలస మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి చెప్పారు. ఆల్‌రెడీ నీరు ఇస్తున్నాము. 10 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నాము. అనుమానం అవసరం లేదు. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయినా ఈ నాడు అక్కడి పరిస్థితిని చూస్తే 10 వేల ఎకరాలకు నీరు ఇస్తున్న సంగతి గౌరవ సభ్యులకు చెబుతున్నాను. నీటి సంఘాలు ఏర్పడిన తరువాత రైతుల భాగస్వామ్యంతో ఈ రోజు మొత్తం గల నీటి సంఘాల ద్వారా పనులు అన్నీ చేయించగలుగుతున్నాము. రు. 14 లక్షలకు పేలువ గల వాటికి టెండర్స్ పిలిచాము. మిగతా వాటికి నీటి సంఘాల ద్వారా పనులు చేస్తున్నారు. కొన్ని చోట్ల సరిగ్గా చెయ్యలేకపోతున్నారు. ఎందుకు అనేది ఆలోచిస్తే జనరల్ బాడీ మీటింగ్స్ సరిగ్గా పెట్టలేకపోతున్నారు. పనుల పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల కొన్ని పనులు సరిగ్గా చెయ్యలేకపోతున్నారు..

మ.2.00

మరి కొన్ని చోట్ల అవినీతి జరిగిన మాట వాస్తవమే. అటువంటి వాటిని మేము రీకాల్ చేసిన సంఘటనలు, సస్పెండ్ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. అదే విధంగా శివరామి రెడ్డి గారు కనిగల్లు మండలం విషయంలో ఫీడర్ ఛానెల్స్ ఏర్పాటు చేసే విషయం గురించి చెప్పారు. దాదాపు అనంతపురం జిల్లాలో ఇప్పటికే ఏడు పనులు చేపట్టడం జరిగింది. డబ్బు రిలీజ్ చేయడం జరిగింది.

శోభా హైమవతి గారు మాట్లాడుతూ చిలకలగడ్డ రిజర్వాయర్ ఇన్వెస్టిగేషన్ చేశారా అన్నారు. ఇన్వెస్టిగేషన్ పూర్తి కావచ్చింది. మా దృష్టికి వచ్చిన ఇన్‌వెస్టిగేషన్‌ను నాబార్డ్ ప్రపోజల్‌కు పంపించడానికి సిద్ధంగా ఉన్నాము. అదే విధంగా లోకల్‌గా జరిగే నీరు మీరు కార్యక్రమంలో దాదాపు రు.14 లు ఇస్తున్నారు అన్నారు. ఎస్. ఆర్ రేట్లను బట్టి ఇన్‌ఛార్జి మినిస్టర్ గారు, డిడిఆర్‌సి ఛైర్మన్ గారు అక్కడి రేట్లను నిర్ణయించవలసిన అవసరం ఉంది. కాబట్టి హెచ్చు రేటు ఇవ్వడానికి కూడా ఆ మినిస్టర్ గారిని సంప్రదించవలసిందిగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏ నారమ్స్ పాటిస్తున్నారని రాజేశం గారు అడిగారు. ఇదివరకే చెప్పడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అచ్చన్నాయుడు గారు మూడు చెఱువుల విషయం చెప్పారు. దాదాపు 15 వేల ఎకరాలు సాగు అవుతున్నది. అక్కడ ఎవరైనా అధికారులను పంపించి వాటి పట్ల పరిశీలన చేయాలని కోరడం అయింది. తప్పకుండా అధికారులను పంపించి తగు మంచి నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

వెంకటరమణా రెడ్డి గారు పంచాయతీ రాజ్‌లో 70 వేల ట్యాంకులున్నాయి. వాటిని అన్నిటినీ మైనర్ ఇరిగేషన్ సెక్టార్ క్రింద తెస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. వనరులు అన్నీ కూడా ఒకటే సెక్టార్ క్రింద ఉంటే మంచిదే. వారి అభిప్రాయాన్ని మేము పరిశీలన చేస్తాము. ఈ విషయం అందరి దృష్టికి తీసుకు వెళ్లి డిస్కస్ చేస్తాము. చాలా మంది నీరు–మీరు కార్యక్రమాలలో సిసిటి వర్క్స్ అనవసరం అని చెబుతున్నారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో పనులు చేస్తే చెఱువులకు నీరు రావడం లేదని చాలామంది సభ్యులు అడిగారు. మేము క్లియర్ గైడ్‌లైన్స్ ఇచ్చాము. సిసిటి వర్క్స్ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఆ చెఱువులకు అడ్డం లేకుండా గ్రౌండ్ వాటర్ వర్క్స్ వారితో సంప్రదించి వారు ఐడెంటిఫై చేసిన చోట ఈ వర్క్స్ చేయాలని క్లియర్ గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. ఆ జిల్లాల్లో పనులు బాగా జరిగిన సంఘటన మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. గత సంవత్సరంలోను, అటు పోయిన సంవత్సరంలో చేపట్టిన నీరు–మీరు పనుల వల్ల రాష్ట్రం మొత్తం మీద భూగర్భ జలాలు పైకి వచ్చాయి అన్నది అందరికీ తెలిసిన విషయమే. ఆ వర్క్స్ చేపట్టిన తరువాత ఈ రోజు అంతో ఇంతో నీరు లభ్యం అవుతోంది.

ఈ రాష్ట్రంలో ఈ పనులు శీఘ్ర గతిని చేయాలని ఎక్కువ నిధులు కేటాయించాలని అన్నారు. తప్పని సరిగా అదే విధంగా చేస్తాము. రాజయ్య గారు, తిప్పేస్వామి గారు , గడ్డన్న గారు మాట్లాడారు. గడ్డన్న గారు సిల్ట్ విషయంలో కట్ట పెంచే విషయంలో అడుగు విషయంలో చెప్పారు. ఏపిఆర్‌పి లో ముఖ్యమైన గైడ్‌లైన్స్ అవే. సిల్ట్ రిమూవల్ విషయంలో ఎపిఆర్‌పి లో ప్రోగ్రామ్ లేదు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా నీరు–మీరు కార్యక్రమం మొదటి దశ నుంచి ఇప్పటివరకు జరిగిన అనేక కార్యక్రమాలలో డీసిల్టింగ్ కార్యక్రమం చేపడుతున్నాము. అది అందరికీ తెలిసిన విషయమే. దాని వల్ల ట్యాంకులలోకి విపరీతంగా నీరు వచ్చి చేరిన విషయం మీరందరూ గమనించి ఉంటారు.

రామ్‌నారాయణ్ రెడ్డి గారు కూడా ఏఐబిపి ప్రాజెక్టు కడమూరు కాలువ క్రింద ఎమ్ఐ క్రింద ఉన్న సిస్టాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే ఆ పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. అదే విధంగా మీరు ఇచ్చిన సలహాలను భవిష్యత్తులో కూడా పాటిస్తాము. పెద్ద ఎత్తున పనులు చేపడతాము. కొంతమంది సభ్యులు కొన్ని ప్రాజెక్టుల విషయం గురించి, చిన్న నీటి వనరుల గురించి చెప్పడం జరిగింది. ఎక్కడైతే మనం పెద్ద ప్రాజెక్టులు కట్టడానికి వీలు కాదో , మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టడానికి వీలు లేదో ఆ యా జిల్లాలలో, వెనుకబడిన ప్రాంతాలలో అది కూడా చిన్న నీటి వనరుల అభివృద్ధి కొరకు స్పెషల్ ప్యాకేజీలు ఆరు జిల్లాల్లో ఎంపిక చేసుకోవడం జరిగింది. ఇప్పటికే 189 స్కీముల వరకు రావడం జరిగింది. మెదక్ జిల్లాలో 158 ప్రాజెక్టులు రావడం జరిగింది. రు.34 కోట్లు ఖర్చు పెడుతున్నాము. రంగారెడ్డి జిల్లాలో 62 ప్రాజెక్టుల కు ప్రపోజల్స్ వచ్చాయి. వాటికి రు.15 కోట్ల వరకు ఖర్చు పెడుతున్నాము. అనంతపురంలో 33 స్కీమ్స్ వచ్చాయి. వాటికి రు.18 కోట్ల వరకు ఖర్చు పెడుతున్నాము. ఆ విధంగా రు.157 కోట్లకు స్పెషల్ ప్యాకేజీ క్రింద ఖర్చు పెడుతున్నాము. ఈ జిల్లాలో పెద్ద ప్రాజెక్టులు రాలేవు. కనుక చిన్న నీటివనరులు, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో లోకల్ లేబర్‌తో నిర్మించుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి ఈ జిల్లాల్లో వెంటనే ఈ పనులు చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఇచ్చిన సలహాలు తీసుకుని తప్పకుండా వెంటనే వాటిని మీట్ కావడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 2.08 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 19th of November, 2002.)